# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

**సోమవారం, జనవరి 20, 2014**

**13 వ శా. స. XII – III సమావేశం, వాల్యూం -- VII నంబరు -- 3**

**శక సంవత్సరం – 1935, పుష్యం – 30**

## MONDAY, THE 20th JANUARY, 2014

**13 L.A. XII - III SESSION, VOL— VII No. - 3**

**30 - Paush, 1935 - S.E.**

#


శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి<br>శ్రీమతి ఆర్. వనితా రాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా.( శ్రీమతి) వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవ రావు<br>శ్రీ కె. వెంటేశ్వర రావు<br>శ్రీ డి. జగన్ మోహన్ రావు<br>శ్రీ బి. ప్రభాకర రావు<br>శ్రీమతి కె. భారతి<br>శ్రీమతి డి. విజయ కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(12వ సమావేశపు మూడవ సమావేశము : పదహారవ రోజు)**

**సోమవారము, జనవరి 20, 2014**

**సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభాసమక్షంలో ఉంచబడిన పత్రాలు
3. ప్రకటన
శాసనసభ ప్రాంగణంలో బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గురించి
4. భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ

-------

NI/KU

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## సోమవారం, జనవరి 20, 2014

* * *

(ఉదయం 9.00 గంటలకు సభ సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(వైఎస్ఆర్‌సిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి We demand voting for Telangana, విభజన బిల్లుపై వెంటనే ఓటింగ్ నిర్వహించాలి అనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: వాయిదా తీర్మానాలు

సమైక్యాంధ్ర, తెలంగాణా ఉద్యమాల నేపద్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై చర్చను కోరుతూ శ్రీమతి లలిత కుమారిగారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

విభజన బిల్లుపై సభ్యుల అభిప్రాయం కోరూతూ వెంటనే ఓటింగ్ నిర్వహించాలని కోరుతూ శ్రీమతి వై.ఎస్. విజయమ్మగారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైంది.
చర్చలో మీరు కూడా పాల్గొనండి. దయచేసి కూర్చోండి.

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్ఆర్‌సిపి సభ్యులు విభజనకు వ్యతిరేకంగా ఓటింగ్ పెట్టాలి, జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అని నినాదాలు చేయసాగారు.)

యు కెనాట్ డు దిస్ ఎవ్రీ డే. ప్రతి రోజూ ఈ విధంగా సభను అడ్డుకోలేరు. సభ రూల్సు గురించి, ప్రొసిజర్స్ గురించి తెలుసుకోండి. ఇదేమి పద్ధతి? మీ పార్టీ తరపున మీ సభ్యులు కూడా మాట్లాడండి. అందరికీ అవకాశం ఇవ్వండి. సభను ఈ విధంగా అడ్డుకోకండి. దయచేసి కూర్చోండి. You cannot stall the House like this. Please go back to your seats.

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్ఆర్‌సిపి సభ్యులు విభజనకు వ్యతిరేకంగా ఓటింగ్ పెట్టాలి, జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అని నినాదాలు చేయసాగారు. YSRC Party Members also raised the slogans saying "We want voting, we want voting")

మీరు సహకరిస్తే మీ సభ్యులకు కూడా మరొకసారి అవకాశం వస్తుంది. దయచేసి కూర్చోండి. మీఇష్టం వచ్చినట్లు అనౌన్స్‌మెంట్ జరగాలంటే జరగదు కదా. సభ రూల్సు గురించి తెలుసుకోండి. బిఎసిలో తీసుకున్న నిర్ణయాలను సభ గౌరవిస్తుంది.

I am urging the Leader of the YSRC Party to please call back your Members. ప్రతి సందర్భంలో ఈ విధంగా సభను అడ్డుకోకూడదు. Please go back to your seats.

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్ఆర్‌సిపి సభ్యులు ఓటింగ్‌పై స్పష్టత రావాలి అనినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మీరు చర్చలో పాల్గొన్న తరువాత స్పష్టత వస్తుంది.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌: వాళ్లు మాట్లాడారు. మిగతా సభ్యులు మాట్లాడకుండా సభను ఈ విధంగా అడ్డుకుంటే ఎలా?

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్ఆర్‌సిపి సభ్యులు టిడిపి సభ్యుల వైపు చూస్తూ సమైక్య ఆంధ్ర కావాలా వద్దా, సమైక్య ఆంధ్ర ౙౙ* అని అనసాగారు.)

(మీరే ౙౙ అని టిడిపి సభ్యులు బదులిచ్చారు.)

మిస్టర్ స్పీకర్‌: ఈ విధంగా ప్రతి రోజు ఇటువంటి అనుమానాలు రావలసిన అవసరం లేదు. సభ నియామాల గురించి తెలుసుకోండి.

ఉ.9.10 CRK/KU

మీ పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడారు. మిగతా పార్టీల సభ్యులు కూడా మాట్లాడాలి కదా!

(INTERRUPTIONS)

(ఈ సందర్భంగా పోడియం వద్దనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు “We want voting” అంటూ నినాదాలు చేశారు)

MR. SPEAKER: Please go back to your seats.

(అంతరాయం)

దయచేసి కూర్చోండి.

(Continued interruptions)

The House is adjourned for half-an-hour.

(The House then adjourned at 9.11 AM)

---

* Expunged as ordered by the Chair

ఉ.9.40 BVK/KRR

(THE HOUSE RE-ASSEMBLED AT 9-44AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)

## సభాసమక్షంలో ఉంచబడిన పత్రాలు

MR. SPEAKER : All the papers are deemed to have been laid on the Table of the House.

A copy of the 37th Annual Report of the Andhra Pradesh Forest Development Corporation Limited for the year 2011-12, as required under Section 619-A of the Companies Act, 1956. (CDs were circulated on 18-1-2014).

## ప్రకటన

## శాసనసభ ప్రాంగణంలో బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గురించి

MR.SPEAKER: ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఈ.ఎస్.ఎల్.నరసింహన్ గారు ఈరోజు సాయంత్రం 4.30 గంటలకు శాసనసభ ఆవరణలో బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ చేస్తారు. శాసనసభ్యులందరూ కూడా ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాను. I request you all the members to please cooperate. Show some restraint, so that every member will have an opportunity to speak. సభ్యులందరికీ మనం మాట్లాడడానికి అవకాశం కల్పించడానికి ప్రయత్నం చేస్తాం. దయచేసి అందరూ సహకరించండి. కేశవ్ గారూ, మాట్లాడండి.

## భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ)ః అధ్యక్షా, ధన్యవాదాలు. ఉరవకొండ నియోజకవర్గ శాసనసభ్యుడిగా, అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధిగా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన బిల్లు 2013ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈ బిల్లు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు, భవిష్యత్తు తరాలకు తీరని కష్టనష్టాలను కలుగుచేస్తుందని విశ్వసిస్తూ ఈ బిల్లు తిరస్కరిస్తున్నాను. ఈ బిల్లు ద్వారా ప్రభావితమయ్యే ప్రజలందరి ఆశయాలను, ఆకాంక్షలను, కష్టనష్టాలను పరిగణనలోకి తీసుకోకుండా దేశంలో రాష్ట్రాల విభజన ప్రక్రియలో మనం పాటించే సంప్రదాయాలకు విరుద్ధంగా రాజ్యాంగస్ఫూర్తికి వ్యతిరేకంగా, అన్నింటికంటె ముఖ్యంగా మెజారిటీ ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా ఈ బిల్లు ఉన్నందున వ్యతిరేకిస్తున్నాను. ఈ బిల్లు తయారుచేయబడిన విధానం, ఈ బిల్లుపై శాసనసభ అభిప్రాయానికి సభలో ప్రవేశపెట్టడం వరకు రాజ్యాంగ విధానాలను, సంప్రదాయాలను పాటించనందున దేశ సమగ్రతకు నష్టం వాటిల్లుతుందని విశ్వసిస్తున్నందున ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

సభ ముందు ఇలాంటి బిల్లు మీద ఒక రోజు మాట్లాడవలసి వస్తుందని నేను ఊహించలేదు. 18 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఇలాంటి ఆలోచన కూడా కలగనపుడు ఈ బిల్లు పైన ఈ పరిస్థితుల్లో మాట్లాడాల్సి రావడం బాధాకరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సంబంధించి ప్రవేశపెట్టబడిన ఈ బిల్లు మౌలికమైన ప్రశ్నలను ఇవాళ మన ముందుంచుతోంది. అసలు విభజనకు ఏది ప్రాతిపదిక? వెనకబాటుతనమే ప్రాతిపదికా? దేశంలో మాకన్నా వెనుకబడిన ప్రాంతాలు ఏమైనా ఉన్నాయా? ఒప్పందాల ఉల్లంఘనే విభజన ప్రాతిపదికా? ఏనాడో ఉల్లంఘించబడిన శ్రీబాగ్ ఒప్పందానికన్నా, మాకు జరిగిన అన్యాయం కన్నా ఏ ప్రాంతానికైనా ఈ దేశంలో కానీ, ఈ రాష్ట్రంలో కానీ అన్యాయం జరిగిందా? ఆత్మగౌరవ నినాదమే ఈ రాష్ట్ర విభజనకు ప్రాతిపదికా? ఈ హైదరాబాద్ రాష్ట్ర పరిరక్షణకోసం మమ్మల్ని బ్రిటీష్‌వారికి అమ్మివేయబడిన రోజుకన్నా అవమానకరమైనది మరొకటి ఉందని నేను అనుకోవడంలేదు. ఏ రకంగా చూసినా ఈ విభజనకు ఏవీ ప్రాతిపదికలు కావని అర్థమవుతుంది.

వెనుకబాటుతనం పేరుతో తెలంగాణ ప్రాంతంలో జరిగిన అసత్య ప్రచారాల మీద నిర్మించబడిన ఈ ఉద్యమానికి సంబంధించిన నిజాలను తెలపకపోవడం మూలాన ప్రజలకు వాస్తవాలు చెప్పడంలో సీమాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు, మేధావుల మౌనం కూడా ఈ విషమ పరిస్థితికి కారణమైందని నేను నమ్ముతున్నాను.తీవ్రవాదుల దాడులకన్నా మేధావుల మౌనమే మరింత ప్రమాదకరమని చరిత్రకారులు చెప్పినట్లుగా ఇవాళ ఈ తెలంగాణ ఉద్యమ ప్రచారంలో జరిగిన అసత్యాలను ఖండించడంలో మౌనం పాటించడం ఈ పరిస్థితికి దారి తీసిందని నేను నమ్ముతున్నాను. అయితే వెనకబాటుతనంలో అత్యంత వెనకబడిన మేము, ఒప్పందాల ఉల్లంఘనలో మొదటిరోజు నుంచి మౌనంగా ఉండిపోయిన రాయలసీమకు ఏమి జరిగిందో ఒకసారి చెప్పాల్సిన అవసరముంది.

ఈ రాష్ట్రం ఏర్పడక ముందు తమిళనాడులో అంతర్భాగంగా ఉన్న తెలుగు ప్రాంతాలను విడదీయాలని 1952లో అనుకొని ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పరచి తెలుగు మాట్లాడేవారు ఒకవైపు రావాలనుకున్నప్పుడు రాయలసీమ ప్రాంతవాసులు అందుకు వ్యతిరేకించారు. మాకు ఇటువైపు అయినా, అటువైపు అయినా ఒకటే, కాబట్టి మేం మద్రాసులోనే కొనసాగుతామని అన్నప్పుడు కోస్తాంధ్రకు సంబంధించిన పెద్దలు, రాజకీయ ప్రముఖులు అందరూ కలసి రాయలసీమవాసులను ఒప్పించే ప్రయత్నం చేశారు. ఆరోజున ఎన్నో వాగ్దానాలు చేశారు. నీరిస్తామన్నారు, నిధులిస్తామన్నారు, అభివృద్ధి చేస్తామన్నారు కానీ అరవై సంవత్సరాల తరవాత కూడా అవి ఏవీ మాకు కనిపించలేదు. అయినా ఎందుకు భరించి ఉన్నామంటే ఎన్ని అవమానాలు ఎదురైనా, ఎన్నో కష్టాలను కడుపులో పెట్టుకొని ముందుకు ఎందుకు సాగామంటే ఈ రాష్ట్రంలో తెలుగువారి సమైక్యత కోసం, సమైక్య రాష్ట్రంలోనే మా అభివృద్ధి ఉంటుందని, తెలుగుజాతి అభివృద్ధి ఉంటుందనే ఒకే ఒక్క

నమ్మకంతో ఇవాళ రాయలసీమ ప్రాంతం ఈ సువిశాల రాష్ట్రంలో కొనసాగుతున్నది. నేను ఒకటే అడుగుతున్నాను.

వేర్పాటువాదులను, తెలంగాణ వెనుకబాటుతనం గురించి ప్రశ్నిస్తున్నవారిని నేను అడుగుతున్నాను. మీరు ఎంత మంది మా ప్రాంతానికి వచ్చారు? ఎపుడైనా మా ప్రాంతాన్ని చూశారా అని అడుగుతున్నాను. మా ప్రాంతం అంతా ఒక పంటపై ఆధారపడిన ప్రాంతం. రెండు పూటలు పొట్ట నింపుకొనేందుకు ఏంతో పోరాటం సాగించే బతుకులు మా జీవితాలు. అనంతపురం జిల్లాను తీసుకొంటే 80 వేల ఎకరాల మినహా మిగిలిన ఇరవై లక్షల ఎకరాలకు పైగా వర్షాధారం మీద ఆధారపడిన బతుకులు మావి. ఏ ఒక్క వర్షం ఎగబెట్టినా మాకు మిగిలేది పస్తులు, బ్యాంకు అప్పులే.

ఉ.9.50 CRK/KRR

ఒకసారి పల్లెలకు వచ్చి చూడండి. పల్లెల్లో ప్రజలుండరు, పొలాల్లో పచ్చదనం ఉండదు. నాగరిక సమాజంలో బతుకుతున్నామా అనే అనుమానం కలిగించే విధంగా అనంతపురం తయారయ్యింది. పెరిగిన పరిజ్ఞానం, సాంకేతిక విజ్ఞానం మా దరికి చేరాయా, మాకేమైనా ఫలాలను అందించగలిగాయా ఈ రాష్ట్రంలో అన్న ప్రశ్నకు సమాధానం ఈ సభ ఇవ్వాళ చెప్పాలి. 60 సంవత్సరాల సమైక్య పాలనలో కొంత పురోగతి సాధించాం అధ్యక్షా. కాని, మాకు రావలసిన వాటా రాలేదు, దాంట్లో మా నాయకుల వైఫల్యం ఉందా, మా ప్రాంత వాదనలు వినిపించడంలో లోపం ఉందా లేక ఈ రాష్ట్రంలో మనకు ఎక్కడ నష్టం జరిగింది అని తెలుసుకునేలోగా ఈ పరిస్థితి వచ్చింది. ఒక్కసారి మా జిల్లా పరిస్థితి చూస్తే, పంట ఉన్నటువంటి నాలుగు రోజులు మినహా పల్లెల్లో ప్రజలుండరు. ఎస్.సి, ఎస్.టి కాలనీలలోకి తొంగిచూస్తే, 70 సంవత్సరాల వృద్ధులు, 10 సంవత్సరాల చిన్నపిల్లలు మాత్రమే ఉంటారు. హైదరాబాద్, ముంబై , బెంగుళూరు, తిరుపతి పట్టణాలకు వలస వెళ్లి పొట్ట నింపుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రకమైన వలసలు కుటుంబ సంబంధాల పైన, మానవ సంబంధాలపైన ఏ రకమైన ప్రభావం చూపుతాయో ఆలోచించాలి. వారం రోజులు కుటుంబాన్ని వదిలేసి ఉంటే, హోమ్‌సిక్ పేరుతో పిల్లలకు సెలవులు ఇస్తున్నారు. తల్లిదండ్రులు కూలి కోసం వెళ్తే, మళ్లీ ఆరు నెలలకు గానీ తిరిగిరాని పరిస్థితులలో ఆ ముసలివారితో ఆ పిల్లలు గడిపే పరిస్థితి అనంతపురం జిల్లాలో, రాయలసీమ ప్రాంతంలో ఇంకా కొనసాగుతుందంటే ఆ కుటుంబం మీద, పిల్లల భవిష్యత్తు పైన ఏ రకమైన ప్రభావం చూపుతుందో ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతుంది.

అధ్యక్షా, ముంబై, పూణె, ఢిల్లీలలో పోలీసు దాడులు జరిగినప్పుడు మా జిల్లాకు చెందిన ఆడబిడ్డలు అక్కడ లభించారు, వారికి విముక్తి కలిగించారు అన్నప్పుడు ఆ జిల్లా ప్రతినిధులుగా మేము పడే క్షోభను మీరు అర్థం చేసుకోగలరా అని అడుగుతున్నాను. ఆశతో, మోసపోయి,

దగాపడి లేక బ్రతకడానికి దారి లేక ఈ నరక కూపంలోకి వెళ్లినటువంటి పరిస్థితులు కల్పించడానికి కారణం ఎవరని అడుగుతున్నాను. ఇవన్నీ కూడా దరిద్రానికి, పేదరికానికి వికృత రూపాలు. కావాలని ఎవరూ తమ కుటుంబాలను వదిలి వలస వెళ్లరు, ఈ రకమైన ప్రవృత్తిలోకి వచ్చే అవకాశం లేదు. ఇతర మార్గాలు లేని పరిస్థితి ఉంది. మా సమస్యలు భిన్నమైనటువంటివి, మా కష్టాలు ఎనలేనటువంటివి. కొద్ది భూములకు మాత్రమే నీళ్లు వస్తాయి అని మాకున్న అగ్రిమెంట్. అక్కడా ఒప్పందాలే. ఆ భూముల్లో సగం భూమికి మళ్లీ నీళ్లు రావు. అనంతపురం జిల్లాకు రావలసిన 32 టియంసిల నీటిలో కేవలం 18-20 టియంసిల నీటిని మాత్రమే కర్నాటక నుండి తెచ్చుకోగలుగుతున్నాము. మాకు వచ్చిన వాటానే తక్కువ, అందులో మళ్లీ సగానికి సగం పడిపోయింది. త్రాగునీరు కూడా గగనమయ్యింది కాబట్టి ఈ 18 టియంసిలలో మరో 6 టియంసిలను త్రాగునీటికి కేటాయించుకున్నాం. జిల్లాను బ్రతికించడం కోసం ఆ విధంగా చేశాం. 8 టిఎంసిలకు పెంచినట్లుగా చెబుతున్నారు. ఇక మాకు మిగిలింది 10 టియంసిలు. 32 టియంసిల నీళ్లు రావలసి ఉండగా 10 టియంసిల నీటితో మా జీవనాన్ని గడపవలసిన పరిస్థితి ఉంది. గత సంవత్సరం 8 టియంసిల నీటిని తాగునీటికి సరఫరా చేసినా 740 గ్రామాలకు త్రాగునీటిని ట్యాంకర్లతో సరఫరా చేయవలసి వచ్చింది. వాస్తవానికి ఈ జిల్లాకు చుక్కనీరు రాదు, ఉన్నటువంటి నీరంతా అయిపోయి మరో అయిదేళ్లలో త్రాగునీటికి కటకటలాడే పరిస్థితి వస్తుంది. వెనుకబాటుతనం, పేదరికం ఈ విభజనకు మూలమైతే ఆ డిమాండ్ మొట్టమొదట అనంతపురం జిల్లా నుండి లేదా రాయలసీమ ప్రాంతం నుండి రావాలి. మేము అది విశ్వసించడం లేదు. ఈ సమైక్య రాష్ట్రంలోనే మా శ్రేయస్సుందని బలమైన నమ్మకంతో ఇంత కాలం మనుగడ సాగించాం. మరింత కాలం ఇలాగే ముందుకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నాము.

అధ్యక్షా, 1953 లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు మొదటి ఎస్ఆర్సి రికమండేషన్ ఏం చెప్పింది? అనంతపురం జిల్లాతోబాటు హాస్పేట్ తాలుకాని కూడా కలపమని చెప్పింది. హాస్పేట్ తాలుకా ఉంటే మాకు జీవనాడిగా ఉన్నటువంటి తుంగభద్ర డ్యామ్ ఉంటుంది. దక్షిణ భారతదేశంలో ఏ నదికైనా నీటి వాటా తగ్గుతుందేమో కాని, తుంగభద్ర నదికి సంబంధించి మాత్రం నీటి వాటా తగ్గిన సందర్భాలు బహు తక్కువ. అట్లాంటిది కేవలం కొందరి నాయకుల స్వార్థం వల్ల, ఆ రోజు ఫస్ట్ ఎస్ఆర్సి రికమండ్ చేసినప్పటికీ, తమకు రాజకీయ ప్రత్యర్థులున్నారని, రాజకీయంగా పోటీ వస్తారని ఆ ప్రాంతాన్ని అటు వదులుకోవడం మూలంగా లక్షలాది కుటుంబాలు తరతరాలుగా ఈ దురవస్థను అనుభవిస్తున్నారు. చరిత్రలో మళ్లీ అలాంటి పరిస్థితులు చూస్తున్నాము. ఒక వ్యక్తి స్వార్థం వల్ల చేసిన ప్రచారానికి, కొన్ని లక్షల కుటుంబాలు భవిష్యత్తులో నష్టపోయే పరిస్థితి కల్పించబడుతుందని మా మిత్రులకు ఈ వేదిక ద్వారా దానిని అనుభవిస్తున్న వారిగా మేము చెబుతున్నాము. ఒక వ్యక్తి స్వార్థపుటాలోచనలకు మనం తలొగ్గితే, ఈ భావోద్వేగాలలో కొట్టుకుపోతే ఖచ్చితంగా మన భవిష్యత్ తరాల వారికి నష్టం చేసినవారమవుతామని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలోనే మా జిల్లా అతి పెద్ద జిల్లా.  పంటలకు, పరిశ్రమలు స్థాపించడానికి, ప్రతి ఒక్కరికీ  మంచి వాతావరం ఉంది.  కూతవేటు  దూరంలోనే రెండు రాజధానులుండాల్సిన పరిస్థితి అసలు.  అటు 180 కిమి దూరంలో బెంగుళూరు, ఇటు 100 కిమి దూరంలో కర్నూలు రాజధానిగా ఉండుంటే మా అనంతపురం జిల్లా  ఏ విధంగా ఉండేదో ఒక్కసారి ఆలోచించండి.  మరో  50 కిమి దూరంలో తుంగభద్ర డ్యామ్ ఉంటే మా జిల్లా ఏ విధంగా ఉండేదో ఒక్కసారి ఆలోచించండి.  కేవలం స్వార్థపూరిత నిర్ణయాల వల్ల, విభజనలో జరిగినటువంటి అక్రమాల వల్ల  ఈ విభజన నష్టాలు ఎంత తీవ్రంగా ఉంటాయి  అన్నదానికి, భారతదేశంలో అత్యంత పేదరికంగా నిలిచిపోయిన జిల్లాగా మా జిల్లా ఉందని మనవి చేస్తున్నాను. విభజనవల్ల  రేపు  ఆ విధంగానే మరల  ఈ ప్రాంతానికి అన్యాయం   జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.  మాకున్న కష్టాలను, రేపటి తరాలకు భవిష్యత్తులో మా జిల్లా బిడ్డలకు ఉండకూడదనే ఒకే కాంక్ష మమ్మల్ని నడిపిస్తుంది.  మాకు జరిగినటువంటి నష్టాలను పూడ్చుకునే  సమయం వచ్చింది, మా తరం మేల్కొంది, మా హక్కుల కోసం పోరాటం చేద్దామనే ఆలోచనలు మొదలవుతున్న  తరుణంలో విభజన బిల్లును మా ముందుకు తీసుకొచ్చారు.  సమైక్య రాష్ట్రంలో లబ్ధి పొందిన వారు, సమైక్య రాష్ట్రంలో ఫలితాలను అనుభవించిన వారు మేము మా దారిని చూసుకుంటామంటే, ఇవ్వాళ  అక్కడి ప్రజలకు ఏ సమాధానం చెబుతారని అడుగుతున్నాను.  ఈ బిల్లును చూస్తే, మా సమాదులకు మమ్మల్నే రాళ్లు మోసుకోమన్నట్టుంది,  మా చితిని మమ్మల్నే పేర్చుకోమన్నట్టుంది. ఏ రకంగా  ఈ బిల్లును సమర్థించమంటారు? మా సమాధుల మీద భవంతులు నిర్మించాలనుకుంటున్నటువంటి ఈ బిల్లును ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించడానికి మేము సిద్ధంగా లేము.  సభకు ఈ బిల్లు వచ్చిన తరుణంలో  మా ఆవేదనను కేంద్రప్రభుత్వానికి ఈ సభ ద్వారా కనువిప్పు కలిగేలా  చెప్పాలని ప్రయత్నం చేస్తున్నాము.  ఒకొక్క నిర్ణయంతో ఈ ప్రాంత తలరాత ఎట్లా మారతాయనడానికి ఇవ్వాళ సజీవ సాక్ష్యంగా  నిలిచిన అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు ప్రాంతాలకు  ఒకసారి కేంద్రప్రభుత్వ పాలకులను రమ్మనమని కోరుతున్నాను.  డబ్బై రోజుల పాటు,  వంద రోజులపాటు పాటు ఈ రాష్ట్రంలో ఉద్యమాలు జరిగాయి.  విభజన నిర్ణయానికి వ్యతిరేకంగా,  ఈ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలని ఏపి ఎన్‌జీఓలు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్మికులు ప్రతి ఒక్కరూ  రోడ్డెక్కితే  కనీసం  పలకరించాల్సిన ఆలోచన కేంద్రానికి  రాదా అధ్యక్షా?  తండ్రి లాగ చూడాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వానికి,  కేంద్రంలో ఉన్న పాలకులకు లేదా అధ్యక్షా?  ఈ రకమైన పరిస్థితుల్లో రోడ్డెక్కి నినదిస్తుంటే, వారిని  బుజ్జగించడం,  అనునయించడం,  వారి ఆవేదను తెలుసుకునే  ప్రయత్నం, వాళ్లకు   పరిష్కారాన్ని సూచించే ప్రయత్నం చేయలేకపోయిన కేంద్రప్రభుత్వాన్ని  ఏమని ప్రశ్నించాలి? అనంతపురం  జిల్లాలో తాము కడుపు మాడ్చుకొని, తమ బిడ్డలకోసం భవిష్యత్తు కోసం  కష్టపడుతున్న  తల్లిదండ్రులు పడుతున్న ఆవేదనను ఏ e-mail అర్థం చేసుకోగదని నేను కేంద్రప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈమెయిల్‌లో  పంపే కాలంలో ఉన్నామా మేము అధ్యక్షా? పొట్ట చేతపట్టుకొని  ఎక్కడికో  వెళ్లే పరిస్థితులు మాకుంటే, e-mail లో పంపండి అంటున్న కేంద్ర వైఖరిని ఏ విధంగా అర్థం చేసుకోవాలి?  యూనివర్శిటీలో చదువుకున్న

విద్యార్థులు,  ఈ దేశం మా గోడు విననప్పుడు ఈ దేశంలో మేమెందుకు కొనసాగాలి అన్నప్పుడు మా దగ్గర సమాధానం లేదు అధ్యక్షా.

ఉ.10.00 ASV/KMN

దీనికి వాళ్లు సమాధానం చెప్పి తీరాలి. మిమ్మల్ని పదే పదే కోరుతున్నాను. మీకొచ్చిన ఆదేశాల ప్రకారం, మా స్పీచ్‌లో ముఖ్యమైన అంశాల్ని కేంద్రం పంపమన్నప్పుడు ఖచ్చితంగా ఈ సమస్యను పంపమని అడుగుతున్నాను. ఈ దేశం మా గోడు విననప్పుడు, ఈ దేశంలో మేము ఎందుకు కొనసాగాలన్న యువతకు కేంద్రమే సమాధానం చెప్పాలి. భారత రాష్ట్రపతి గారిని సమాధానం చెప్పాలని నిలదీస్తున్నాను. మరి ఇన్ని కష్టాలున్నా, ఈ సమైక్య రాష్ట్రంలో ఎందుకు కొనసాగుతున్నామో తెలుసా! తెలుగుజాతి వెలుగులకు మేము అడ్డంకి కాకూడదని, తెలుగు జాతి ప్రాభవానికి మేము అవరోధం కాకూడదని. ఈ సమైక్య రాష్ట్రంలోనే ప్రగతిని ఏదో ఒక రోజు సాధించుకోగలమనే నమ్మకంతోటే ఇవాళ ఈ సమైక్య రాష్ట్రంలో కొనసాగుతున్నాము. ఎన్ని కష్టాలున్నా, ఎన్ని కన్నీళ్లున్నా, ఎన్ని బాధలున్నా వాటన్నింటినీ దిగమింగి తొమ్మిది కోట్ల మంది ఆంధ్రులు మా వెనకాలున్నారు, మాకు అవసరాల్లో అండగా నిలబడతారన్న ఒక నమ్మకం, ఆత్మవిశ్వాసంతో ముందుకు పోతున్న తరుణమిది.

అధ్యక్షా, ఈ  సందర్భంగా మా అనంతపురం రైతుల కష్టాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ఒకవైపు ప్రకృతి శాపంతో, మరో వైపు పాలకుల కోపంతో నలిగిపోతున్న మమ్మల్ని ఇవాళ ఏ ప్రభుత్వాలు ఎంత కష్టపెట్టినా, ఏ ప్రకృతి ఎంత కష్టపెట్టినా మా మనో సంకల్పాన్ని గానీ, మా ధృఢ విశ్వాసాన్ని గానీ ఇంతవరకు దెబ్బ తీయలేకపోయాయి. మళ్లీ, మళ్లీ పోరాటాలు కొనసాగిస్తూ, అటు పాలకుల మీద, ఇటు ప్రకృతి మీద అలుపెరగని పోరాటం చేస్తున్నటువంటి అనంతపురం జిల్లా రైతాంగం యొక్క కష్టాలను మరొక్కసారి గుర్తు చేయవలసినటువంటి పరిస్థితులున్నాయి. ఈ సమైక్య రాష్ట్రంలో ఆ జిల్లా రైతులకు ఏం చేశారు? ఆ జిల్లా విద్యార్థులకు ఏం చేశారు? ఇట్లా ప్రశ్నించుకుంటూ వెళితే ఏ ప్రశ్నకూ మనకు సమాధానం రాదు.

అలాగే, తెలంగాణాలోని కరీంనగర్, ఆదిలాబాద్‌లోనో లేక ఏ ఒక్క ప్రాంతంలోనో వెనుకబాటుతనం లేదు. ఈ వెనుకబాటుతనం అన్నటువంటిది శ్రీకాకుళంలో ఉంది. అనంతపురంలో ఉంది. చిత్తూరులో ఉంది. ప్రతీ ప్రాంతంలో ఉన్నటువంటి వెనుకబాటుతనాన్నే మనం ప్రశ్నిస్తూ, విభజనే మార్గమనేటటువంటి ఆలోచనతో ముందుకు వెళితే మాత్రం రేపు వాటికి సమాధానాలు దొరకవని మా మిత్రులకు చెబుతున్నాను.

ఈ సందర్భంగా ఒక్కసారి మాకు జరిగినటువంటి అన్యాయాన్ని గమనిస్తే – శ్రీభాగ్ ఒడంబడిక అధ్యక్షా.. 'ఒప్పందాల ఉల్లంఘన జరిగింది.. జరిగింది... అదే మాకు విభజన

కోరుకోవడానికి ప్రధానమైన కారణం' అని చెబుతున్నారు. శ్రీభాగ్ ఒడంబడిక ఎప్పుడు వచ్చింది? 1930 ల్లోనే ఈ ఒప్పందాలు వచ్చాయి. 1950 ల్లోనో, 1956ల్లోనో కాదు. మాకు ఆ రోజు ఏం చెప్పారు? 500 టిఎంసిల నీటిని మాకు కేటాయిస్తామని చెప్పారు. మాతో సమానంగా మీరు అభివృద్ధి చెందిన తరువాతనే మాకు నిధుల కేటాయింపులు చేసుకుంటాము అని అన్నారు. రాజధానో, హైకోర్టో మీకు ఏది కావాలంటే అది ఇస్తామన్నారు. విశ్వ విద్యాలయాన్ని ఇస్తామని చెప్పి, ఒక్క విశ్వ విద్యాలయాన్ని ఇచ్చారు. రాజధానిని ఇచ్చినట్టే ఇచ్చి అది మూణ్ణాళ్ల ముచ్చటే అయిపోయింది. ఒక రాజధానిని త్యాగం చేయగలిగిన త్యాగం ఎవరికైనా ఉందంటే అది కేవలం రాయలసీమకే ఉంది. ఒకవైపు విభజనలో తుంగభద్ర నదిని పోగొట్టుకున్నాము. మరోవైపు ఈ సమైక్య రాష్ట్రం కోసం రాజధానిని పోగొట్టుకున్నాము. ఈ రాష్ట్రంలో త్యాగాల గురించి ముందుగా చెప్పాలంటే రాయలసీమ గురించే ప్రస్తావించాల్సిన అవసరముంది. కష్టాలలో కొనసాగుతూ, నష్టాలను భరిస్తూ ఇంకా ఈ సమైక్య రాష్ట్రం కోసం నిలబడ్డ మమ్మల్ని చూసి మీరు స్ఫూర్తి తెచ్చుకోండి. మమ్మల్ని చూసి మీ ఆలోచన పంథాను మార్చుకోండి అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మా ప్రాంతంలో ఉద్యోగ పారిశ్రామిక పెట్టుబడులు పెడతామన్నారు. వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. వాటి సాధనకై ఇవాళ్టికీ కూడా పోరాటం జరుగుతున్న పరిస్థితిలో ఉన్నాము. తరువాత కమిటీల మీద కమిటీలు వేశారు. ఈ రాష్ట్రంలోకి వచ్చిన తరువాత కూడా కోస్లా కమిటీ వేశారు. సిద్ధేశ్వరం ప్రాజెక్టును నిర్మించమన్నారు గానీ, శ్రీశైలం ప్రాజెక్టును కాదు. ఏమైంది అధ్యక్షా? సిద్ధేశ్వరం ప్రాజెక్టు వస్తే, ఇవాళ రాయలసీమ మొత్తం సస్యశ్యామలం అయ్యేటటువంటిది. కానీ, అది శ్రీశైలంగానూ, నాగార్జునసాగర్‌గానూ మారిపోయింది.

అలాగే, రాయలసీమను కరువు నుండి విముక్తి చేయడానికి అంతకుముందు తుంబిగనూరు వద్ద కర్నూలులో ఒక ప్రాజెక్టును నిర్మించాలన్నారు. అది అతీ గతీ లేకుండా పోయింది. నిజంగా ఒక్కసారి చూస్తే, ఆ రోజున రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను నిర్మించాలన్న ఆలోచన బ్రిటీష్ పాలకులకు రావడానికి కారణం రాయలసీమ కరువులు. ఇవాళ గోదావరి డెల్టాలో ప్రాజెక్టులు కట్టినా, శ్రీశైలం, నాగర్జునసాగర్‌లలో ప్రాజెక్టులు కట్టినా, లేక కె.సి.కెనాల్ ప్రాజెక్టు ఉన్నా కూడా వీటన్నింటికీ మూలకారణం రాయలసీమలో ప్రబలిన కరువులు. 1834లో గానీ, 1876 లో గానీ వచ్చిన ధాతు కరువు, డొక్కల కరువు, గంజి కరువు, నందన కరువు... వీటన్నింటినీ చరిత్రలోకి పోయి గుర్తు చేయాల్సిన అవసరముంది. 10 లక్షల మంది ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రజలు కరువులో ఆకలి కేకలతో చనిపోయారంటే, చరిత్రలో ఇంతకుమించిన ఘోరం ఇంకొకటి ఉందా అని అడుగుతున్నాను. అట్లాంటి కరువులను అధిగమించి కొద్దికాలం రెండుపూటలా తినగలిగిన పరిస్థితికి వచ్చినందుకు మేం సంతోషపడాలో, లేక మూడు పూటలా భోంచేసి అభివృద్ధి ఫలాలు అందిస్తున్నటువంటి రాష్ట్రంలో, మేం విడిపోవాలని మా తమ్ముళ్లు కోరుతున్న పరిస్థితికి మేం బాధపడాలో అర్థం కాని పరిస్థితి ఉంది.

మెకంజీ ప్లాన్ దగ్గర నుండి ఇవాళ్టి వరకు ఎన్ని కమిటీలు వేశారు? గుల్హాతి కమీషన్ వేశారు. ఇట్లా చెప్పుకుంటూ పోతే రాయలసీమ అభివృద్ధి కోసమంటూ కమిటీల మీద కమిటీలు వేసుకుంటూ కాలయాపన చేసిన పరిస్థితులే ఉన్నాయి. శ్రీశైలం ప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా చేపట్టమంటే, కేవలం దాన్నొక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్గానూ, ఎలక్ట్రిసిటీ జనరేట్ చేసే రిజర్వాయర్గానూ మార్చివేసి, రాయలసీమ తలరాతలకు సమాధి కట్టేశారు ఆ రోజున ఉన్నటువంటి పెద్దలు.

అధ్యక్షా, శ్రీకృష్ణ కమిటీ ఈ రాష్ట్రం మొత్తం మీద తిరిగిన తరువాత అత్యధిక వెనుకబడిన ప్రాంతమేదైనా ఆంధ్రప్రదేశ్లో ఉందంటే అది రాయలసీమ ప్రాంతమేనని చెప్పింది. Neglected అని అంది. వెనుకబాటు తనమొక్కటే కాదు. రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కూడా ఉందని ఆ కమిటీ తేల్చింది. అదే తెలంగాణా విషయానికి వస్తే, ఏ రకమైన నెగ్లిజన్స్ లేదని స్పష్టంగా చెప్పిన ఈ కమిటీ, రాయలసీమకు మరీ ముఖ్యంగా అనంతపురం లాంటి ప్రాంతాలపట్ల రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ఉందీ అన్న సత్యాన్ని స్పష్టం చేసింది.

అధ్యక్షా, నందమూరి తారకరామారావు గారి ఆలోచనలే ఇవాళ రాయలసీమలో మార్పుకు శ్రీకారం చుట్టాయి. అంతవరకు మిగులు జలాల మీద ఏ ప్రభుత్వాలకూ ఆలోచనలు రానటువంటి పరిస్థితుల్లో, తెలుగు గంగ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం ఓ సాహసోపేతమైన నిర్ణయం. మొట్టమొదటిసారిగా ఒక రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిధులు అందుబాటులో లేకుండా, కేంద్రం నిధులు అందిస్తుందేమో అన్న ఆలోచన కూడా లేకుండా తెలుగు గంగ పథకానికి శ్రీకారం చుట్టి, రాయలసీమ తలరాతల్ని మార్చాలన్న ఆ మహానుభావుడిని (ఎన్.టి.రామారావు గారిని) ఈ రోజు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది. ఆ తరువాత చరిత్రలో ఆయన రూపకల్పన చేసినటువంటి హంద్రీనీవా ప్రాజెక్టును అడుగు ముందుకు వేయించింది చంద్రబాబు నాయుడు గారనే విషయాన్ని గుర్తు చేయాల్సిన సందర్భమిది. కానీ, ఇట్లాంటి ప్రాజెక్టుల మనుగడ రేపు ఏమౌతుందన్న ప్రశ్న మన ముందు నిలబడింది.

ఇవాళ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుతో ఈ ప్రాజెక్టులు వేటికీ కూడా నీళ్లు రావనే ప్రశ్న ఒకవైపు. మరోవైపు ఈ రాష్ట్ర విభజన సందర్భంగా వచ్చినటువంటి బిల్లు. ఇప్పుడున్న శ్రీశైలం ప్రాజెక్టు చుట్టూ, ఒకవైపు తెలుగు గంగ, మరోవైపు గాలేరు నగరి–హంద్రీనీవా, ఇటు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ఈ ప్రాజెక్టుల్లో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా నీళ్లు వచ్చే పరిస్థితి లేకుండా పోతోంది. ఇవాళ పక్కనే ఉన్నటువంటి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తీసుకుంటే, ఏ రకంగా ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు దానికి నిర్మాణం చేశారో ఒక్కసారి చెప్పాల్సిన పరిస్థితులున్నాయి. కృష్ణా డెల్టాలో మోడ్రనైజేషన్ చేస్తున్నామని, అక్కడ మాకు నీటి లభ్యత మిగులుతుందని, ఆ మిగులు జలాలతో వెనుకబడినటువంటి మహబూబ్నగర్ జిల్లాకు నీటి కేటాయింపులు చూపిస్తూ, ఆ ప్రాజెక్టుకు శాంక్షన్స్ తీసుకువచ్చారు. ఆ రకంగా 20, 22 టిఎంసిల నీటిని ఇవాళ తెలంగాణా

ప్రాంతానికి మళ్లించారు. ఈ రాష్ట్ర విభజన జరిగితే, ఆ నీటిపై ఎవరికి హక్కు ఉంటుందని నేను ప్రశ్నిస్తున్నాను. ఇటువంటి మౌలికమైన ప్రశ్నలు వేటికీ, ఇవాళ కేంద్రం సమాధానం చెప్పే పరిస్థితిలో లేదు. అన్నదమ్ముల మధ్య తగాదాలు సృష్టించడానికే కేంద్రం ఆలోచించిందే తప్ప మరొకటి కాదు. అధ్యక్షా, రాష్ట్ర విభజన, ఆ రోజు జరిగినా, ఈ రోజు జరిగినా అది రాజకీయ కారణాలతోనే జరిగిందనేటటువంటిది మనకు స్పష్టమౌతోంది.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి (మైదుకూరు)ః తెలుగు గంగ గురించి..

శ్రీ పి. కేశవ్ః ఖచ్చితంగా చెబుతున్నాను. ఇవాళ తెలుగు గంగ ప్రాజెక్టు అంటేనే పోతిరెడ్డిపాడు అని. ఇవాళ నీరు అనేది జీవనాధారం. విష ప్రచారాలకు లోనైన వాళ్లు ఇవాళ ప్రతి ఒక్కదాన్ని కూడా సందేహించేటటువంటి పరిస్థితుల్లో ఉన్నారు. నేను మిత్రులను ఒక్కటే అడుగుతున్నాను. భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటుకై మేం చర్యలు తీసుకున్నందుకు ఇవాళ సంతోషపడుతున్నాం, గర్వపడుతున్నాం. ఆ నీటి చుక్క విలువేందో అనంతపురం జిల్లా వాసులకు తెలుసు.

ఉ.10.10 MAR/KSV

మహబూబ్‌నగర్ జిల్లాకు రెండు లక్షల ఎకరాలకో నాలుగు లక్షల ఎకరాలకో ప్రతిపాదించినా మాకు లక్ష ఎకరాలకు సాగునీరు వచ్చినా మేము సంతోషపడతాము. అది జీవితాలలో ఎంతటి మార్పును తీసుకొస్తుందో మాకు తెలుసు. కల్వకుర్తి నెట్టెంపాడు ఇవన్నీ సమైక్య రాష్ట్రంలో అభివృద్ధి చేసుకున్న ఫలాలు కావా అని ప్రశ్నిస్తున్నాను. వాటితో సమానంగా మాకేమైనా ప్రాజెక్టులు వచ్చాయా అని అడుగుతున్నాను. ఈ ప్రాజెక్టుల భవిష్యత్తు ఏమౌతుందో విభజనను కోరుతున్న వాళ్లందరూ చెప్పాల్సిన అవసరం ఉంది.

ఒక వైపు తుంగభద్ర నదిని పోగొట్టుకున్నాం మరో వైపు రాజధానిని పోగొట్టుకున్నాం, రావాల్సినటుంది నీటి వాటాలను నీటి ప్రాజెక్టులను రాబట్టుకోలేకపోయాము. ఆరోజున 160 టిఎంసిల కేటాయింపులు రావాల్సి ఉండగా, అప్పుడున్న పెద్దలు సరైన రికార్డులను చూపించకపోవడం వలన రాయలసీమ మొత్తానికి కేవలం 130 టిఎంసిల కేటాయింపులే జరిగే పరిస్థితి ఉంది. ఆ సమస్యలనే ఒకవైపు సరిదిద్దుకోలేని పరిస్థితుల్లో ఉండగా, మరో వైపు రాష్ట్ర విభజన సందర్భంలో తుంగభద్ర డ్యామ్‌లో జరిగిన అన్యాయం, అది ఊహకు అందదు అధ్యక్ష. మాకు వచ్చిన వాటాలు, రాయలసీమకు వచ్చిన వాటా 20 శాతం నీళ్లు 80 శాతం కరెంటు. కర్నాటకు 80 శాతం నీళ్లు 20 శాతం కరెంటు. 80 శాతం నీళ్లంటే సగం సగం రావాల్సిన నీటిని వదులుకున్న పరిస్థితి ఉంది. వదులుకున్నారా లేక తీసివేయబడ్డారా అంటే మన ముందు చెప్పడానికి చరిత్రలో ఎవ్వరూ మిగిలిలేరు. కాబట్టి ఈ విభజన యొక్క నష్టాలను అనుభవించిన వాళ్లగా చెబుతున్నాము, ఇది మార్గం కాదు అని చెబుతున్నాము.

కేవలం విభజన బిల్లు మీద, బిల్లులో జరిగిన లోటుపాట్ల మీద మాట్లాడాలనుకున్నాను. మొన్న ఒక దిన పత్రికలో తెలంగాణా పాత్రికేయుడు ఒక పెద్ద ఆర్టికల్‌ని రాసాడు. చరిత్ర స్పృశించని చర్చలెందుకు అని. ఖచ్చితంగా చరిత్రను స్పృశించాల్సిన అవసరం ఉందని మాకు అనిపించింది. ఇప్పటికే శైలజానాథ్‌గారు ఇతర సభ్యులు మాట్లాడినప్పటికీ, సంక్షిప్తంగా కొన్ని విషయాలను చెప్పాల్సిన అవసరం ఉంది. తెలుగువాళ్లుగా మనం కలిసిలేము – అసలు చరిత్రలో మన భాష వేరు యాస వేరు మీకు మాకు సంబంధం లేదు. మా బతుకమ్మ వేరు మీ పండుగలు వేరు అని చెప్పేటువంటి ఒక విష ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. నిజంగా బాధేస్తుంది. చరిత్ర పుతలను ఒక్కసారి చదువుకోమని చెబుతున్నాను.

వేల సంవత్సరాలు అధ్యక్షా, వందల సంవత్సరాలు కాదు. మొట్టమొదట ఆంధ్రుల ప్రస్తావన అనేది ఐతరేయ పురాణంలో వచ్చింది. ఆ తర్వాత మూడు వేల సంవత్సరాల చరిత్రను మనం చూసుకుంటే శాలివాహనులు, కాకతీయులు, ఇక్ష్వాకులు, విజయనగర రాజులు చివరికి బహమని సుల్తానుల వరకు కూడా మనం కలిసే ఉన్నాము. చరిత్రలో వేల సంవత్సరాలు కలిసుంటే పదులు సంవత్సరాలు మాత్రమే విడిపోయి ఉన్నాము. అది కూడా కొద్దిమందిమి కొద్ది కాలం మాత్రమే విడిపోయి ఉన్నామని మిత్రులకు చెప్పాలనుకొన్నాను. ఒకటి కాదు వందల మ్యాప్‌లను మిత్రులకు ఇవ్వదల్చుకున్నాను. ఈ వేదిక ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి, మరీ ముఖ్యంగా తెలుగాణాలో ఉన్న మా సోదరులకు విజ్ఞప్తి చేయదల్చుకున్నాను. ఈ విష ప్రచారంలోని నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయమంటున్నాను. ఎప్పుడు కలిసున్నాం ఎప్పుడు విడిపోయి ఉన్నామనే విషయంలో మనం రాసిన చరిత్రలైతే వక్రీకరణ అంటారు. విదేశస్తులు కూడా రాసారు. ఇవాళ చరిత్రకారులు ఎవరైనా గానీ ప్రాతిపధికన మొగస్తనీస్‌ని తీసుకుంటారు. ఆయన ఆంధ్రుల ప్రస్తావన గురించి ఆంధ్రుల ప్రాబల్యం గురించి రాశాడు. 30 కోటలు ఉండేవని లక్ష మంది కాల్బలం ఉండేదని, వెయ్యి ఏనుగులు ఉండేవని ఒక్కొక్క కోట గురించి ఆయన వర్ణించాడు. హైదరాబాదు ప్రక్కనున్న కొండాపూర్ కోట గురించి మరీ ప్రాముఖ్యంగా వివరించాడు. తెలంగాణాలో ఉన్న కోటల గురించి, ఆంధ్రాలో ఉన్న కోటల గురించి, వరంగల్ ప్రాంతంలో ఉన్న కోటల గురించి రాశాడు. ఇవన్నీ కూడా ఒకే కాలంలో కలిసి ఉన్నాయి.

శాతవాహనుల రాజ్యం ఇక్కడ నుంచి పాకిస్తాన్ దాటి ఆఫ్ఘనిస్తాన్ వరకు ఉన్నదని చరిత్ర చెబుతోంది దానిని కాదనగలమా అధ్యక్షా? పివి నరసింహారావు గారు ప్రధాన మంత్రి అయినప్పుడు ఢిల్లీ ప్రాంతంలో ప్రచురితమైన హిందు దిన పత్రికలో ఒక ఆర్టికల్ రాశారు " మళ్లీ రెండవసారి తెలుగువాడు రాజ్యాన్ని ఏలాడు" అని. మొదటిసారి ఎవరు ఏలారు అని చరిత్రలోకి వెళితే శాతవాహనులు ఈ భారతదేశం మొత్తాన్ని పరిపాలించారు. దాని తర్వాత మరలా పివి నరసింహారావు గారికి పరిపాలించే అవకాశం వచ్చిందనేది తెలుగు జాతి గర్వించదగిన విషయమని ఆ రోజున హిందు దిన పత్రికలో రాశారు.

మనం చెప్పుకుంటున్న శాతవాహనుల పేరే ఆంధ్రా శాతవాహనులు. మనం చెప్పుకుంటున్న జనవరి ఫస్ట్ అనేది మన కేలెండర్ కాదు. శాలివాహన శకం అనేది మన కేలెండర్. అది ఒక్క ఆంధ్ర రాష్ట్రానికి మాత్రమే కాదు, యావత్ భారదేశానికి మరియు ప్రక్కనున్న బర్మా, ఇండోనేషియా, శ్రీలంక చుట్టు ప్రక్కలనున్న దేశాలన్నింటికీ కూడా శాలివాహన శకం. అది ఎక్కడ నుండి ప్రారంభమైయ్యిందంటే, గౌతమి పుత్ర శాతకర్ణి శకుల మీద విజయం సాధించిన రోజు నుండి ప్రారంభమైనది.

తెలుగు వారు కలిసి ఉండటానికి ఒకటి కాదు వందల వేల చరిత్రలు ఉన్నాయి. ఈ విధంగా చెప్పుకుంటుపోతే అదే ఒక గంట సమయం పడుతుంది. కాబట్టి ఇన్ని సంవత్సరాలు మనం కలిసి ఉన్నాం మరి ఎప్పుడు విడిపోయాం? చిట్టచివరకు కులీకుతుబ్‌షా గోల్కొండ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నప్పుడు కూడా కలిసే ఉన్నాం? ఆయన రాజ్యం ఎక్కడ వరకు విస్తరించి ఉందంటే, ఇటు మైసూరు రాష్ట్రం ఒక సరిహద్దుగా ఉంటే మరాట్‌వాడ మరొక సరిహద్దుగా ఉంది. అనంతపురం నుంచి చిత్రదుర్గ కోట వరకు శ్రీకాకుళం దాటి బరంపురం, బస్తర్ వరకు కూడా విస్తరించి ఉన్న రాజ్యం. ఎప్పుడు కలిసి లేమని నేను మిత్రులను ప్రశ్నిస్తున్నాను.

1766వ సంవత్సరంలో నిజాంకు ఉన్న ఆర్థిక ఇబ్బందుల వల్ల, సైనిక అవసరాల నేపథ్యంలో మొట్టమొదట సారి బ్రిటీష్ వారితో లీజు ఒప్పందం కుదుర్చుకున్నాడు. సర్కారు జిల్లాలను లక్షల రూపాయల లీజుకు ఆ రోజున బ్రిటీష్ వారికి కట్టబెట్టాడు. అయినా యజమాని నిజామే ఆ సొమ్ము వచ్చింది హైదరాబాద్ ఖజానాకే అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ రోజున నిజాంకి ఇంతటి సంపద ఎక్కడ నుంచి వచ్చింది? సారవంతమైన భూములు లేవని ఈరోజు మనందరం చెప్పుకుంటున్నాం. తెలంగాణా ప్రాంతంలో గానీ ప్రక్కనున్న కర్నాటక, హైదరాబాద్ ప్రాంతాల్లోగానీ ఉన్న భూముల పరిస్థితి ఏమిటి అన్నది మనకు స్పష్టంగా తెలుసు. మరి నిజాంకు ఇతటి ఆదాయం ఎక్కడ నుండి వచ్చింది? ప్రపంచంలో అత్యంత ధనవంతుడు ఎట్లా కాగలిగాడు? గంగానది తీరంలో గానీ, కావేరి నదీ తీరంలో ఉన్న రాజులకు గానీ, అసలు యుద్ధాలు చేయని మైసూరు రాజులకు గానీ లేని సంపద నిజాంకు ఎక్కడ నుండి వచ్చింది? ఆరోజు కోస్తాలో ఉన్న మచిలీపట్నం ఓడరేవుల ద్వారా జరిగిన అభివృద్ధి దాని మీద వచ్చిన సుంకాల ద్వారా వచ్చిన ఆదాయం కాదా అని అడుగుతున్నాను. హైదరాబాద్ నిర్మాణంలో మా పాత్ర లేదని ఎట్లా చెప్పగలరని ప్రశ్నిస్తున్నాను.

వీటన్నింటికీ మించి 16 నుంచి 18వ శతాబ్దం వరకు ప్రపంచంలో వజ్రాలు దొరికే ఏకైక ప్రాంతం ఆంధ్రప్రదేశ్. అందుకనే దీనిని రత్నగర్భ అన్నారు. ప్రపంచంలో ఏ ప్రాంతంలో కూడా, ఈరోజున ఆఫ్రికాలో దొరుకుతున్నాయి, బ్రెజిల్‌లో దొరుకుతున్నాయి మరొక ప్రాంతంలో దొరుకుతున్నాయి. కోహినూరు వజ్రం మొదలుకొని ప్రపంచంలో చరిత్ర కలిగిన రాజుల కిరీటాల్లో, రాణుల కిరీటాల్లో, కోశాగారాల్లో మ్యూజియాల్లో ఉన్న ప్రముఖమైన వజ్రాలన్నీ కూడా ఈ రాష్ట్రంలోని

గుంటూరు ప్రక్కన ఉన్న కొల్లూరు గనుల్లో నుండి సేకరించినవి. చరిత్రలో 60 వేల మంది గనుల్లో పని చేశారని ట్రావనీర్ అనే ఒక విదేశస్తుడు రాస్తూ వాటికి సంబంధించిన మ్యాప్‌లను కూడా వేశాడు. లేకపోతే రాయలసీమలోని రాళ్లకొండ దగ్గరో వజ్రకర్రూర్ దగ్గరో లభించినవో అయి ఉంటాయి. ఈ వజ్రాలు నిజాంని ధనవంతుడ్ని చేశాయి తప్ప ఆయన పరిపాలనలో సంపద సృష్టించబడలేదన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. నిజాం పరిపాలనలో ప్రజల జీవితాలు ఎట్లా ఉన్నాయనేది ఒక్కసారి మనం గుర్తు చేసుకుంటే, నిజాం నిరంకుశ పాలన గానీ లేక అటు రాయల సీమ నుంచి ఇటు కోస్తా నుంచి లేక గండికోట నుంచి, వరంగల్ కోట నుంచి గుంటూరు నుంచి ఏ ఏ సంవత్సరాల్లో ఎంతెంత మొత్తాలను కప్పం రూపంలో శిస్తుల రూపంలో నిజాంకు వచ్చింది అనేది ఈరోజుకు కూడా రికార్డులు భద్రంగా ఉన్నాయి.

హైదరాబాద్ నిర్మాణంలో మా పాత్ర లేదని ఏ విధంగా చెప్పగలరని నేను ప్రశ్నిస్తున్నాను. చరిత్ర తెలిసినంత కాలం కలిసే ఉన్నాము. కానీ మా రాష్ట్రం మాకివ్వండి. నేను ఒక్కటే ప్రశ్నస్తున్నాను, చరిత్రలో వందల సంవత్సరాల్లో గానీ వేల సంవత్సరాల్లో గానీ తెలంగాణా అన్నది ఒక రాష్ట్రంగా గానీ ఒక రాజ్యంగా గానీ ఎప్పుడైనా ఉందా అని ప్రశ్నిస్తున్నాను. వేల సంవత్సరాల్లో హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణా అనేది ఒక అంతర్భాగం. ఆ అంతర్భాగంలోనే కోస్తా ఉంది ఆ అంతర్భాగంలోనే రాయలసీమ ఉంది, ఆ అంతర్భాగంలోనే మరాట్‌వాడాకు వెళ్లిన జిల్లాలు ఉన్నాయి. ఆ అంతర్భాగంలోనే కర్నాటకకు వెళ్లిన జిల్లాలు కూడా ఉన్నాయి. ఇది మీ రాష్ట్రం ఎట్లా అవుతుంది? ఇది మన రాష్ట్రం అవుతుందని మిత్రులకు తెలియజేస్తున్నాను. తెలంగాణా అన్నది ఒక రాష్ట్రంగా గానీ ఒక రాజ్యంగా గానీ ఎప్పుడూ స్వతంత్ర్య పరిపాలనలో లేదన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. తెలుగు వాళ్లు కలిసి లేరు మా రాష్ట్రం సపరేట్‌గా ఉందనేది ఎంత చరిత్ర వక్రీకరణ అధ్యక్షా? పదే పదే ఈ విషయాన్ని గుర్తు చేయాలి. మేధావుల మౌనం ఎంతటి దుర్మార్గపు పరిస్థితికి దారితీస్తుందనేది గమనించాలి.

(అంతరాయం)

నిజంగా బాధేస్తుంది అధ్యక్షా . చరిత్ర సత్యాలను గురించి ఇవన్నీ చెప్పాలంటే, ఒక్కొక్క అంశం గురించి ఒక గంట పడుతుంది. కానీ అంత సమయాన్ని మీరు ఇవ్వరని నాకు తెలుసు. కాబట్టి స్పృశించాల్సిన అంశాల మీదనే ప్రముఖంగా మాట్లాడుతున్నాను.

ఉ.10.20 KV/BVR

ఇక లంకలో పుట్టిన వాళ్లందరూ రాక్షసులే, ఆంధ్రలో పుట్టిన వాళ్లందరూ ద్రోహులే అనే మాటలు అంటుంటే వినడానికి ఎంతో బాధాకరంగా ఉంటుంది. ముఖ్యమంత్రి గారి గురించి చేసిన కామెంట్లు కూడా బాధ కలిగిస్తున్నాయి. ఆంధ్రుల గురించి మాట్లాడే ముందు ఒకసారి ఆంధ్రుల చరిత్ర తెలుసుకోమని చెబుతున్నాను.

శ్రీ టి. హరీశ్‌రావుః (మైకు లేకుండా)ః అధ్యక్షా, కేశవ్ గారు మానవ బాంబుల గురించి మాట్లాడారు)

శ్రీ పయ్యావుల కేశవ్ః మానవ బాంబుల గురించి ఆత్మాహుతి దాడుల గురించి స్మృశించకుండా ముందుకెళ్లను. ఆంధ్రులు వలసవాదులంటున్నారు. అసలు ఎవరు వలస వచ్చారు? ఈ ప్రాంతం ఆంధ్రులది. ఇది నేను చెప్పింది కాదు, చరిత్ర చెప్పినది. వందల సంవత్సరాల నుంచి సాక్ష్యాలున్నాయి. ఈ ప్రాంత మనుగడ కోసం, అభివృద్ధి కోసం ఈ రాష్ట్రంలో కలిసుండి ఇది మాది అనుకున్నాం. చరిత్రలోనూ హైదరాబాదుపై మాకు హక్కు ఉన్నది. హైదరాబాదు నిర్మాణంలో, హైదరాబాదు పురోగతిలో చరిత్ర కాలం నుండి చంద్రబాబునాయుడు వరకు కూడా తెలుగువారి ప్రభావం కచ్చితంగా ఉన్నదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

నిజాం గొప్పవాడు, నిజాం గొప్పవాడు అని పదే పదే గుర్తు చేస్తుంటారు. నిజాం ఒకప్పుడు పాతర తీశాడనే విషయం ఎవరికైనా తెలుసా? బామర్ లారీ కంపెనీ నుంచి అప్పులు తీసుకున్నాడనే విషయం వీళ్లకేమైనా తెలుసా? సాలార్‌జంగ్ ప్రధానమంత్రిగా వచ్చిన తరువాత ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దాడన్న సంగతి వీరికి తెలుసా? 1940 టైం మేగజైన్‌లో నిజాం అత్యధిక ధనవంతుడని రాశారు. నిజాం ధనవంతుడైతే మనకెందుకండీ? హరప్పా మొహంజుదారోలో నాగరికత గురించి శ్రీ శ్రీ గారు చెప్పిన అంశాలను గుర్తు చేసుకోవలసిన అవసరమున్నది. నైల్ నది నాగరికతలో సామాన్యుడి జీవనమెట్టిది? తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవ్వరు? సామ్రాజ్యపు దండయాత్రలో సామాన్యుల సాహసమెట్టిది? ప్రభువెక్కిన పల్లకి కాదోయ్ అది మోసిన బోయీలెవ్వరు అన్నది ఒకసారి గుర్తు చేసుకోవాలి.

నిజాం ఎంతటి గొప్పవాడైతే మనకెందుకు? ఆ రోజున నిజాం పాలనలో సామాన్యుడి జీవనమెట్టిది? హైదరాబాదు నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవ్వరు? తెలంగాణ సాయుధ పోరాటంలో ఆంధ్రుల పాత్ర ఏమిటనేది తెలుసుకోవాలి. ఆ రోజున కేవలం 197 మంది చేతిలో తెలంగాణ ప్రాంతంలోని లక్షలాది ఎకరాల భూమి వారి చేతుల్లో ఉన్నదనే విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. 197 మంది చేతుల్లో లక్షల ఎకరాల భూమి ఉంటే ఒక ఎకరా, ఒక ఎకరాకంటే తక్కువ భూమి ఉన్నవారు 8,000 మంది ఉన్నారు. ఇటువంటి చరిత్రకు సంబంధించిన ఆధారాలన్నింటినీ మిత్రులు అడిగితే పంపిస్తాను.

ఈ భూమి మొత్తం దేశ్‌ముఖ్‌లు, పెత్తందార్లు, భూస్వాములు, గడీ దొరలు, పటేల్, పట్వారీల వంటి వారి ఆధీనంలో ఉండేది. ఈ ప్రాంతంలో భూముల సంగతి ఎట్లా ఉండేదన్నది ఒకసారి సురవరం ప్రతాపరెడ్డి గారి మాటల్లోనే విందాం. మరఠ్వాడా భూములు సారవంతమైనవి. తెలంగాణ రైతులు మరఠ్వాడా రైతులకన్నా బీదవారు. ఇక్కడి రైతులు విశేషంగా అప్పులపాలై ఉన్నారు. నిజాం రాష్ట్ర ఆంధ్రుల స్థితి హేయంగా ఉన్నది. విద్య లేదు, వ్యాపకం లేదు, గ్రామ జనుల స్థితి శోచనీయం. సౌకర్యాలు చాలా తక్కువ. విచారించు వారు గానీ సానుభూతి చూపువారు గానీ

లేరు. గస్తీ నిశాన్ 53 అనునది వాక్ స్వాతంత్ర్యాన్ని నిరోధిస్తుంది. హైదరాబాదు ఆంధ్రుల స్థానమే. హైదరాబాదు నగరంలో ఆంధ్రులు 2 లక్షల మంది ఉన్నప్పటికీ 30 వేల మంది ఉన్న మహారాష్ట్రీయులు, వకీలులు, ఉద్యోగులు, ఇతర వృత్తుల వారు ఆంధ్ర ప్రాంతానికి చెందిన 30 వేల మంది వకీలులున్నా పేరు ప్రతిష్టలు కలవారు కాదు. 1934లో ప్రభుత్వాంధ్ర పత్రికలో సురవరం ప్రతాపరెడ్డి గారు సొంతంగా రాసిన ఆర్టికల్ ఇది. ఆ రోజున భూముల పరిస్థితి, నిజాం పాలన పరిస్థితి కళ్లకు కనిపించే విధంగా మనకు వివరించారు.

ఫ్యూడలిజం అంటే చరిత్రలో మారుతున్న పరిస్థితులు ప్రతి దగ్గరా ఉన్నాయి. రాయలసీమలో ఉండింది ఒకప్పుడు కోస్తాలో, తెలంగాణలో. కాలక్రమేణా మార్పులు చెందినా కూడా ప్రస్తుతం మనం ఆధునిక కాలంలో ఉన్నా కూడా ఇవాళ తెలంగాణలో ఫ్యూడలిజం ఉన్నది. ఇతర ప్రాంతాలలో కొద్దిపాటి శ్రమ దోపిడీకి ఫ్యూడలిజం ప్రతీకగా నిలిస్తే ఇక్కడ మాన ప్రాణాలను కూడా దాటి ఫ్యూడలిజం విస్తరించిందనే విషయాన్ని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను.

తెలంగాణ ప్రాంతంలో ఆంధ్రుల పరిస్థితి. ఎవరు వలసవాదులు, ఆంధ్రులు ఎక్కడినుంచి వచ్చారని ఒకసారి గుర్తు చేయాల్సిన అవసరమున్నది. హైదరాబాదు ఆంధ్రులదే అన్న సురవరం ప్రతాపరెడ్డి గారి మాటలు తీసుకున్నా ఆరోజున నిజాం పాలనలో తెలుగువాళ్లు అనుభవిస్తున్న అవమానాలకు వ్యతిరేకంగా ఇక్కడ తెలుగు పాఠశాలలు లేవు. అధికారికంగా పార్సీ, ఉర్దూ ఉన్న పరిస్థితులలో తెలుగు భాషను గౌరవించాలి, తెలుగు పఠనం ప్రారంభించాలనే ఉద్దేశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ తెలుగు కోసం ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలనే ఉద్యమం మొదలయింది. తెలంగాణలో మొదటి పఠనా కేంద్రంగా శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం ఏర్పడింది. హనుమకొండలో 1904లో రాజరాజ నరేంద్ర ఆంధ్ర భాషా నిలయం ఏర్పడింది. సికింద్రాబాద్‌లో ఆంధ్ర సంవర్ధిని, సిద్దిపేటలో ఉమా మహేశ్వర ఆంధ్ర బాషా నిలయం, కరీంనగర్‌లో వేమన ఆంధ్ర భాషా నిలయం మాదిరిగా ప్రతి జిల్లాలోని ప్రతి గ్రామానికి ఆంధ్ర భాషను విస్తరింపజేశారు. తెలుగు మీద ఆంధ్ర ప్రభావం ఎలా ఉందనేది ఆ రోజున ఒక గ్రంథాలయ ఉద్యమంగా ప్రారంభం కావడాన్ని బట్టి తెలుస్తోంది.

నిజాం పాలనలో అవమానాలు పెరుగుతూ పోయాయి. వి.వి.కాలేజీలో జరిగిన గ్రాడ్యుయేషన్ సెర్మనీలో తెలుగు భాషలో మాట్లాడినందుకు జరిగినటువంటి అవమానాలను భరించలేక ఆ రోజున హైదరాబాదులో ఉన్న పెద్దలందరూ కలిసి నిర్ణయం తీసుకుని ఆంధ్ర మహా సభను స్థాపించారు. ఈ ఆంధ్ర మహా సభ ద్వారానే తెలంగాణలో అనేక పోరాటాలు జరిగాయన్న సంగతి గుర్తు చేస్తున్నాను. ఇక్కడ ఉర్దూనో, హిందీనో మాట్లాడాల్సిన పరిస్థితులలో తెలంగి, బేడంగి అనే అవమానాలను ఎదుర్కొనలేక ఆంధ్ర మహాసభను ప్రారంభిస్తే ఆ రోజున తెలంగాణ కవులు అడుగడుగునా ఆంధ్రులను అప్పటినుంచి పొగుడుతూ రాస్తే ఇప్పుడు వీరు రాక్షసులంటారు, దుర్మార్గులంటారు, దోపిడీదారులంటారు.

తెలంగాణ ప్రాంతానికి చెందిన కాళోజీ నారాయణరావు గారు ఏం చెప్పారు? అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంటు చకిలించు ఆంధ్రుడా చావవెందుకు అన్నారు. తెలుగు వాడివి తెలుగు నేర్చుకో. నువ్వు ఆంధ్రుడివి. నువ్వు తెలుగు నేర్చుకోకపోవడం కన్నా చనిపోవడం మేలని అన్నారు. ఆంధ్ర వీరులు బాలచంద్రులై లేవాలి. తెలుగు వాళ్లందరూ రుద్రమాంబలై కదలాలని తెలంగాణ బిడ్డ సుద్దాల హనుమంతు గారు అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి గారు ఈ ప్రాంత ఉద్యమాలను ముందుండి నడిపిన మహనీయుడు. ఆయన రాసిన చరిత్ర పేరే ఆంధ్రుల సాంఘిక చరిత్ర. ఒకసారి మిత్రులను చదువుకోమని చెబుతున్నాను. ఎవరు కలిసున్నారు, ఎవరు కలిసి లేరు అనేది తెలుస్తుంది.

తెలుగు తల్లిని దయ్యమంటున్నారు. తెలుగుతల్లి చరిత్రలోనే లేదంటున్నారు. ఆంధ్రులను రాక్షసులు అన్నారు. రాజేందర్ గారు మాట్లాడుతూ రాయలసీమ గురించి రాయలసీమ కష్టాల గురించి మాట్లాడుంటే బాగుండేది. ఇవాళ నేను వారిని ఎత్తిచూపడం లేదు, కేవలం చరిత్రను గుర్తు చేసే ప్రయత్నం చేస్తున్నాను. తెలుగుతల్లి విగ్రహాన్ని మొట్టమొదట మహబూబ్‌నగర్ జిల్లాలో స్థానికులు చందాలేసుకొని అప్పటి కలెక్టర్, తమిళనాడు రాష్ట్రానికి చెందిన దళిత వ్యక్తిచేత ప్రారంభం చేయించారు. తెలుగుతల్లి అని మొట్టమొదట మాట్లాడిన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి గారు. వారేమన్నారంటే ఆంధ్ర కుమారి సమాయుక్త పరిపూత సోనలకు సాటియగు మా తెలుగు భాషామతల్లి అంటే తెలుగు భాష గురించి వారు ఎంత మంచిగా చెప్పుకున్నారో అర్థమవుతున్నది. వీళ్లందరూ తెలంగాణ కోసం ప్రాణాలను, ఆస్తులను త్యాగం చేసినవారు. తెలంగాణ పేరుతో తమ ఆస్తులను పెంచుకున్న వ్యక్తులు మాత్రం కాదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

తెలుగు జాతి మనది, నిండుగ వెలుగు జాతి మనది, పాలపొంగు మన తెలుగు గడ్డను పగులగొట్టవద్దు అన్నటువంటి సి.నారాయణరెడ్డి గారు, పాటను నటించి చూపించినటువంటి వారు నందమూరి తారకరామారావు గారు, కలకాలం మన ఐక్యత వర్ధిల్లాలి, తెలుగు జాతి గౌరవాన్ని మనం నిలబెట్టాలి అని దాశరథి గారు అన్నారు.

ఆంధ్ర మహాసభ ఉద్యమంలో వీళ్లందరూ పాత్రదారులే. తెలంగాణ విముక్తి పోరాటంలో ఆంధ్ర మహాసభది కీలకపాత్ర. ప్రజాస్వామ్యయుత నిరసనలతో ప్రారంభమైన పోరాటం. సాయుధ రూపం సంతరించుకున్న పోరాటంలో దశ, దిశ చూపింది ఆంధ్ర మహాసభనే. మొత్తం తెలంగాణ ఉద్యమం భూమి కోసం, భుక్తి కోసం నాటి సమాజంలో నెలకొన్న భూస్వామ్య వర్గాల దోపిడీ పీడలకోసమే తప్ప సీమాంధ్రుల మీద కాదు అన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

ఉ.10.30 MMS/BVR

ప్రజాస్వామ్యహిత నిరసనలతో ప్రారంభమైన పోరాటం. సాయుధ రూపు సంతరించుకోవడంలో దశ, దిశ చూపింది ఆంధ్ర మహాసభే. మొత్తం తెలంగాణ ఉద్యమం భూమి కోసం, భుక్తి కోసం, నాటి సమాజంలో నెలకొన్న భూస్వామ్య వర్గాల దోపిడీ పీడల కోసమే తప్ప సీమాంధ్రుల మీద కాదు అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఎందుకు చరిత్రలోకి పోవాల్సి వస్తుందంటే చరిత్ర చెప్పాలనే ఆలోచన కాదు. పదే పదే ఇక్కడ బయట ఒకటే దోరణి వినబడుతోంది. మనది అరవై సంవత్సరాల పోరాటం, 1952వ సంవత్సరంలోనే మీకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభమైందనే మాటలు వినబడుతున్నాయి. ఇక్కడ ఒక విషయం గుర్తు చేయాల్సిన అవసరముంది. ఈ అరవై సంవత్సరాల పోరాటం ఆంధ్రుల మీద కాదు. ఈ గడ్డ మీద తెలంగాణ పేదల్ని పీడించుకుంటున్నటువంటి భూస్వామ్యుల మీద అని గుర్తు చేయడం కోసమే చరిత్ర గురించి నేను సభకు తెలియజెప్పాల్సివస్తోంది.

అధ్యక్షా, 1952వ సంవత్సరం నుంచే మేం ఆంధ్రులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామనే మాటలను శ్రీ ఈటెల రాజేందర్ గారు చెప్పారు. 1952వ సంవత్సరంలో ఆంధ్రులకు వ్యతిరేకంగా పోరాటం ఎప్పుడు జరిగింది? ఈ అవిభక్త హైదరాబాద్ రాష్ట్రంలో ఆంధ్రులకు వ్యతిరేకంగా ఎట్లా పోరాటాలు జరుగుతాయని నేను ప్రశ్నిస్తున్నాను. ఆరోజున చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు జరిగాయి. 1952వ సంవత్సరంలో జరిగిన 'ఇడ్లీ సాంబార్ గోబ్యాక్' అనే పోరాటం ఆరోజున అడ్మినిస్ట్రేషన్‌లో పెరిగిపోయిన తమిళుల, మళయాళీల ప్రభావాన్ని నిరసిస్తూ జరిగింది. శ్రీ సురవరం ప్రతాపరెడ్డి గారు మాట్లాడుతూ రెండు లక్షల మంది ఆంధ్రులున్నా, ముప్పై మందికి కూడా సరైనటువంటి వకీళ్లు లేరని అంటే, ఆరోజున నిజాం ఎంప్లాయ్‌మెంట్‌లో మొత్తం ఒక వర్గానికే ప్రాతినిధ్యం ఉంటే 1948వ సంవత్సరం తరువాత, భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాత మొదట మనకు మిలటరీ ప్రభుత్వముంది.

అధ్యక్షా, వెల్లోడి ముఖ్యమంత్రిగా నిజాం రాజు ఉండిన ఆరోజుల్లో ప్రభుత్వం నడిచినటువంటి విషయాన్ని చరిత్ర కాదనలేదు. వెల్లోడి కేరళీయుడు. ఆరోజు మిలటరీ అడ్వయిజర్లందరు కూడా ఇంగ్లీష్ భాషను తెలిసినటువంటి వారిని తీసుకురావాలనే ఉద్దేశంతో తమిళనాడు (మద్రాస్) రాష్ట్రం నుంచి ఇక్కడకు తీసుకురావడం జరిగింది. 1961వ సంవత్సరపు జనాభా లెక్కలను బట్టి చూస్తే నలభై వేల మంది ఉన్నారనే సమాచారం తెలుస్తోంది. తమిళులకు వ్యతిరేకంగా వచ్చినటువంటి ఉద్యమాన్ని ఆంధ్రులకు వ్యతిరేకంగా వచ్చింది, ఆరు మంది చనిపోయారనే విధంగా వక్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా నేను మిత్రులను ఒకటే అడుగుతున్నాను. ఆరోజున గానీ, ఈ రోజున గానీ తెలంగాణ ప్రతి ఉద్యమం వెనుక ఒక కుట్ర ఉంది. శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోడం ఇష్టలేనటువంటి శక్తులు ఈ ఉద్యమానికి ప్రోత్సాహమిచ్చాయి. విద్యార్థులు ప్రారంభించినటువంటి ఈ ఉద్యమంలో అల్లరి మూకలు చేరాయని, విచారణ నిమిత్తం హైకోర్టు జడ్జి చేత ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ

సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిని విచారించింది. ఆ ముఖ్యమంత్రిని డీస్టెబిలైజ్ చేయడం కోసం, ముఖ్యమంత్రి పాల్గొన్న ఒక కార్యక్రమం సందర్భంగా ఆయన కారుపైన దాడి చేయడం కూడా జరిగింది. ముఖ్యమంత్రి కుర్చీని డీస్టెబిలైజ్ చేయడం కోసమే ప్రతి ఉద్యమం వెనుక ఉన్న కుట్ర. అందుకు ఆంధ్రులను బలిపశువులను చేస్తారా? ఈ ప్రాంతంలో జరిగిన ఇడ్లీ సాంబార్ గోబ్యాక్ ఉద్యమం వెనుక దాగి ఉన్న నిజాలు నేను ప్రస్తావించిన అంశాలు.

అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో జరిగినటువంటి పోరాటాల గురించి నేను వివరిస్తాను. పదే పదే వీళ్లు ఒకటే గుర్తు చేస్తున్నారు. యాభై సంవత్సరాల పోరాటం జరిగిందని చెబుతున్నారు. కానీ ఎవరి మీద యాభై సంవత్సరాల పోరాటం, అరవై సంవత్సరాల పోరాటం జరిగింది? ఇక్కడ భూస్వాములు, పెత్తందార్లు, వత్తందార్లు చేసినటువంటి దుర్మార్గాలు, దౌర్జన్యాలు, పటేల్ పట్వారీ వ్యవస్థ, నిజాం రజాకారీ వ్యవస్థను అడ్డం పెట్టుకుని పోరాటాలు జరిగాయి. శ్రమ దోపిడికి పరిమితం కాకుండా, కాపురాలను కూల్చే దశగా కూడా నేను రికార్డ్డ్ సాక్ష్యాలతో సహా సభలో మాట్లాడదలచుకున్నాను. వయస్సుకొచ్చినటువంటి ఆడపిల్ల స్వేచ్ఛగా తిరగలేనటువంటి రోజులున్నాయి. గడీ తలుపు తట్టాల్సినటువంటి సాంప్రదాయాలున్న సంఘటనలు చరిత్రలో రికార్డ్ అయి ఉన్నాయి. పోలీస్ కేసులు నమోదైనాయి. సభ్య సమాజంలో చెప్పుకోవడానికి సిగ్గు పడేటటువంటి పరిస్థితి ఆనాడు ఉండేది. వాటి మీద ప్రజలు తిరగబడ్డారు. ఎప్పుడైతే ఆంధ్ర మహా సభ ఏర్పడిందో, ఆంధ్ర మహాసభ నేతృత్వంలో ఇక్కడున్నటువంటి గడీ దొరలకు గానీ, భూస్వామ్యులకు గానీ వ్యతిరేకంగా పోరాటం మొదలైంది. గ్రామ గ్రామల్లో పోరాటం జరిగింది. దొడ్డి కొమరయ్య గారు ఎవరి కోసం పోరాటం చేశారు? ఈ తెలంగాణ అమర వీరుడు ఎవరి మీద పోరాటం చేశాడు? ఆయన పోరాటం చేసింది దేశ్‌ముఖ్ మీద కాదా అని నేను అడుగుతున్నాను. ఆయన్ను అక్రమంగా తుపాకీ తూటాలకు బలి చేస్తే, చివరిగా ఆయన చెప్పిన మాటలు రికార్డ్ కాబడినవి. చరిత్ర రికార్డుల్లో ఆయన చెప్పిన మాటలు ఏమిటంటే "జై ఆంధ్ర మహాసభ" అంటూ ఆయన మరణించడం వాస్తవం. అట్లాంటి ఆంధ్రులను పట్టుకుని ఇవాళ పదే పదే ద్రోహులంటారా?

అధ్యక్షా, చాకలి ఐలమ్మ అనే మహిళ ఎవరి మీద పోరాటం చేసింది? పేదరికంలో ఉంటూ, ఒక సంవత్సరం పంటలు పండకపోతే శిస్తు చెల్లించుకోలేనంటే ఇంటిలో ఉన్న ధాన్యం ఎత్తుకుపోయి తన గడీలో వేసుకుంటే దౌర్జన్యంగా ఆరోజు ఆంధ్ర మహాసభ నేతృత్వంలో భీంరెడ్డి నర్సింహారెడ్డి గారి సారథ్యంలో పోయి తిరుగుబాటు చేసి వెనక్కు తెచ్చుకుంది ఈ తెలంగాణ దొరలకు వ్యతిరేకంగా కాదా అని నేను అడుగుతున్నాను. చాకలి ఐలమ్మ కూతురి మీద అత్యాచారం జరిగితే ఆమె తిరుగుబాటు చేసింది ఎవరి మీద? ఈ గడీ దొరల మీదనో, భూస్వాములమీదనో కాదా అని నేను అడుగుతున్నాను. ఒక భుజం మీద తుపాకి పెట్టుకుని మరో భుజం మీద మూటలు పెట్టుకుని మోసిన విషయం కూడా నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. నాకు ఇవాళ చరిత్రను తవ్వాలనే ఆలోచన లేదు. ఈ పోరాటాలన్నీ కూడా కొత్త జనరేషన్ పిల్లలకు అర్థం కాకుండా, ఇవేమో

ఆంధ్రులకు వ్యతిరేకంగా అరవై సంవత్సరాల నుంచి జరుగుతున్నాయేమోననే భ్రమను కల్పించే ప్రయత్నం పదే పదే చేశారు. అది చరిత్రను వక్రీకరించడమే అవుతుంది తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, ఆనాడు ఆంధ్ర మహాసభ నేతృత్వంలో జరిగినటువంటి పోరాటం, తిరుగుబాటు పటిమ ఈనాడు సాయుధ పోరాటంగా ఏ విధంగా మారిదనే విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(ఆ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు సర్వశ్రీ ఈటెల రాజేందర్, టి.హరీష్ రావు తదితరులు వారి స్థానాల్లో నిల్చొని అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు)

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా............

MR.SPEAKER: Please sit down Rajender garu. Let the Member conclude his speech. I will give you an opportunity. Let him conclude. Yes..... Keshav garu...........

శ్రీ పయ్యావుల కేశవ్: అధ్యక్షా, గత పదే పదే చరిత్రను వక్రీకరిస్తున్నారు. మీరు మైక్ ఇచ్చినప్పుడే వాళ్లను మాట్లాడమనండి. రాజేందర్ గారు మొన్న సభలో ప్రసంగించేప్పుడు మేం మౌనంగా వారి ప్రసంగాన్ని విన్నాం. వాళ్లకు కూడా ఓపిక, సహనం ఉండాలి.

(ఆ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు సర్వశ్రీ ఈటెల రాజేందర్, టి.హరీష్ రావు తదితరులు వారి స్థానాల్లో నిల్చొని అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రసంగాన్ని అడ్డుకున్నారు)

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా.............

MR.SPEAKER: Please sit down Rajender garu. Please ask your Members to sit down. Yes, Keshav garu.......

శ్రీ పయ్యావుల కేశవ్: అధ్యక్షా, ఆరు, పది సంవత్సరాల నుంచి ఇంటా, బయట, సభ లోపల, బయట ఎన్ని విష ప్రచారాలు చేసినా మేం మౌనంగా ఉన్నాం. నిన్నటికి నిన్న సభలో మా గురించి మాట్లాడినా గానీ, మేం మౌనంగా విన్నాం.

అధ్యక్షా, షేక్ బందగీ తెలంగాణ కోసం పోరాటం చేసిన వీరుడు. ఎవరికోసం, ఎవరికి వ్యతిరేకంగా పోరాటం ఆ వీరుడు చేశాడు? ఇదే విష్ణుర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా కాదా అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అలాగే బైరాన్‌పల్లి సంఘటనలను ఒకసారి గుర్తు చేసుకోవాలి. మరో జలియన్ వాలాబాగ్. గ్రామాన్ని అర్ధరాత్రి నిద్రలేపి 118 మంది పైన విచక్షణారహితంగా కాల్పులు జరిపిన సంఘటన. ఎవరికి వ్యతిరేకంగా జరిగిన కాల్పులు అవి? దుర్మార్గులకు వ్యతిరేకంగా, పటేల్

పట్వారీ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకుని, తమ నిరంకుశ పాలనకు ఎదురుతిరిగినటువంటి సామాన్యులపైన బలప్రయోగం చేశారు. ఆంధ్రులకు వ్యతిరేకంగా కాదు, తెలంగాణ పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాటం చేశారు.

శ్రీ టి.హరీష్ రావు (మైకులేకుండా): అధ్యక్షా, కారంచేడు, చుండూరు సంఘటనల గురించి కూడా చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా..........

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. కేశవ్‌గారి ప్రసంగం పూర్తయినాక మీకు అవకాశం ఇస్తాను. దయచేసి సహకరించండి. Please conclude Keshav garu.......

శ్రీ పయ్యావుల కేశవ్: అధ్యక్షా, గుండ్రాంపల్లి సంఘటనను తల్చుకుంటే బాధేస్తుంది. చరిత్రలో మిగిలిపోయింది. హైవే మీద ప్రయాణం చేస్తుంటే గుండ్రాంపల్లి సంఘటన గుర్తుకు వస్తోంది.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్, శ్రీ టి.హరీష్ రావు తదితరులు వారి స్థానాల్లో నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, వాళ్లకు ఓపిక ఉంటే అన్ని విషయాలు చెబుతాను. వాళ్లు ఎందుకు ఆవేశపడుతున్నారు సార్? గుండ్రాంపల్లి సంఘటనను గుర్తు చేయాలనుకున్నాను.

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా...........

మిస్టర్ స్పీకర్: కేశవ్ గారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను రాజేందర్ గారు, దయచేసి కూర్చోండి.

శ్రీ పయ్యావుల కేశవ్: Sir, I am not yielding. చరిత్రలోని నిజాలు మాట్లాడితే వాళ్లకు ఎందుకింత ఉలికిపాటు? ఎందుకింత ఉక్రోశం?

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు సర్వశ్రీ గంపా గోవర్ధన్, ఇ.రవీందర్ రెడ్డి, జోగు రామన్న తదితరులు వారి స్థానాల్లో నిల్చొని ప్రసంగాన్ని అడ్డుకోసాగారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. మీ పార్టీ తరఫున ఈటెల రాజేందర్ గారికి మాట్లాడే అవకాశం ఇస్తాను. కేశవ్ గారు మాట్లాడండి.

శ్రీ పయ్యావుల కేశవ్: అధ్యక్షా, I am not yielding. కచ్చితంగా మీరు వాళ్లకు మాట్లాడే అవకాశం ఇస్తారు. వారు మాట్లాడేటప్పుడు వాదన వినిపించే అవకాశం ఉంటుంది. దయచేసి వారిని సహకరించమని కోరుతున్నాను.

అధ్యక్షా, గుండ్రాంపల్లి సంఘటన గురించి ప్రస్తావించాలి. హైవే ప్రక్కనే గుండ్రాంపల్లి ఉంటుంది. గ్రామంలోని బావిలో 200 మందిని కాల్చి చంపివేశారు. అందరూ తెలంగాణ బిడ్డలే. ఆంధ్రులపైన కాదు. అది తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర అని మీరు ఒప్పుకోండి. తెలంగాణలో పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాడితే ఎంతటి వారినైనా ఊరుకునే పరిస్థితి ఆనాడు కనబడేది. పదే పదే చరిత్రను వక్రీకరించి అరవై సంవత్సరాల నుంచి ఉద్యమం, పోరాటం జరుగుతుందనే విషయాన్ని చెప్పడం ఏ మాత్రం సమంజసంగా లేదు.

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్: దయచేసి సహకరించండి. కేశవ్ గారి ప్రసంగం పుర్తవగానే మీ పార్టీకి మాట్లాడే అవకాశం ఇస్తాను. Let the Member conclude...... దయచేసి కూర్చోండి. కేశవ్ గారు మీరు మాట్లాడండి.

(తెరాస పార్టీ సభ్యులచే అభ్యంతరం)

మ.10.40 RSS/KKR

మీరు దయచేసి కూర్చోండి మీకు మాట్లాడే అవకాశం ఇస్తాను. Let the Member conclude.

శ్రీ పయ్యావుల కేశవ్ : ప్రపంచ చరిత్రలోనే ఓ ప్రత్యేక పేజి తెలంగాణా సాయుధ పోరాటానికి కేటాయించ బడింది అధ్యక్షా. దేశాల విముక్తి కోసం సాగిన పోరాటంలో ఏ మాత్రం తక్కువ కాకుండా ఆనాటి భూస్వాములు, పెత్తందార్లు, రజాకార్లు, నిజాంకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన పోరాటం కాగా, ఈ రోజు సాగుతున్న పోరాటం ఓట్లు కోసం, సీట్లు, నోట్లు కోసం మాత్రమే సాగుతున్న పోరాటం.

( ఆ సందర్భంలో సభలో కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు )

ఆ నాటి పోరాటం నైజాంను గడ గడ లాడించింది. ఈ నాటి పోరాటం, కేంద్రప్రభుత్వాన్ని తిట్టుకునే ఒక సినిమాగా సాగుతున్నందున బాధగా ఉంది అధ్యక్షా.

(అంతరాయం )

MR.SPEAKER: I request the Members to please show some restraint. Let the Member continue.

శ్రీ పయ్యావుల కేశవ్ : ఇంత సాయుధ పోరాటం జరిపిన ఆ తెలంగాణ అమర వీరులకు ఓ స్థూపం కట్టించుదామనే ఆలోచన వీళ్లెవరికన్నా ఉందా అధ్యక్షా? 7000 మంది ప్రాణ త్యాగాలు చేసిన తెలంగాణ సాయుధ పోరాటానికి గుర్తుగా ఈ హైదరాబాదు గడ్డ మీద ఒక స్మారక స్థూపమన్నా నిర్మించకపోవడం బాధాకరం అధ్యక్షా. తెలంగాణా అమర వీరులకు తమ స్వంత ఖర్చుతో స్మారకస్థూపం నిర్మాణం చేసే ఆలోచన ప్రభుత్వం చేయాలని నేను కోరుతున్నాను. ఈ రోజు హైదరాబాదును గురించి ఒకరు విమోచన గాను, ఒకరు విముక్తి గాను, మరొకరు విద్రోహం అని అంటున్నారు. కచ్చితంగా అది విముక్తే అధ్యక్షా, హైదరాబాదు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడి సాధించుకున్న విముక్తి మాత్రమే కానీ, అది కచ్చితంగా విలీనము, విద్రోహము, విమోచనా కూడా కాదు అధ్యక్షా. ప్రజలు సాధించుకున్న విముక్తి మాత్రమే కా,ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించాల్సిన ఆ సంఘటనను విద్రోహంగా మాట్లాడే పరిస్థితి ఉంది. హైదరాబాదు గురించి ఆంధ్రాప్రాంతం వారు ఇక్కడకు వచ్చి దాడులనో లేదా ద్రోహం చేశారనో అంటున్నారు, నిజంగా ఎవరు కలవాలనే ఆకాంక్షతో ఉన్నారు అధ్యక్షా? 1953వ సంవత్సరంలో పార్లమెంటులో ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు బిల్లుపై చర్చ జరుగుతున్న సందర్భంలో..

(టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులచే అంతరాయం )

నాగార్జున సాగర్, శ్రీశైలం, ముల్కీ అన్నీ వస్తాయి, ఏమి కంగారు పడకండి.

(INTERRUPTIONS)

పార్లమెంటులో 1953వ సంవత్సరంలో చర్చ జరుగుతున్న సందర్భంలో తెలంగాణా ప్రాంత పార్లమెంటు సభ్యులు ఏమి మాట్లాడారంటే, హైదరాబాద్ రాష్ట్ర విభజనతో హైదరాబాద్ నగరాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చేయాలని, దీని విషయమై ఇప్పటికే హైదరాబాదు, సికింద్రాబాద్ నగరపాలక సంస్థలు తీర్మానం చేసి ఉన్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక మునుపే విలీనం కావాలని కోరుకున్న వారెవరంటే, హైదరాబాదులోని తెలంగాణా ప్రాంత ప్రతినిధులు అయిన హరీష్ చంద్ర-నిజామాబాద్. ఎవరు కాదంటున్నా ఇవి చరిత్ర సాక్ష్యాలు అధ్యక్షా. మద్రాసు కోసం సీమాంధ్రుల తాపత్రయాన్ని తప్పుపట్టి హైదరాబాదు రాజధానిగా కావాలని ఎందుకు అడగట్లేదు, మూడు కోట్ల మందికి విశాలాంధ్ర రాజధానిగా ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది రాయలసీమ లోని ఆరు జిల్లాలు, తెలంగాణా లోని ఎనిమిది జిల్లాల సంస్కృతి సరిగ్గా సరిపోతుంది.

అదేవిధంగా మద్రాసు హైకోర్టు కావాలని కోరుకోవడం కన్నా హైదరాబాదులో హైకోర్టు ఏర్పాటు చేసుకుందామంటూ, Sir, pre conceived mind తో ఇంకా మద్రాసు రాష్ట్రం విడిపోలేదు, కొత్త రాష్ట్రం ఏర్పడనే లేదు, రండి మనందరం కలిసి ఉందామని పిలుపు నిచ్చినందుకు గర్వపడుతున్నాను సార్. వారి ఆకాంక్షలను తప్పుపట్టడంలేదు సార్, అంతటి ప్రబలమైన కోర్కె ఆరోజుల్లోనే ఉందని ఆనాటి ప్రతిఒక్కరి మాటల్లో వ్యక్తమవుతుందని చెప్పుకుంటూ గర్వపడుతున్నాను సార్. దాశరథి కృష్ణమాచార్యులు గారు ఆంధ్రరాష్ట్రం ఏర్పడబోతున్న ఈ సమయంలో హైదరాబాదు ప్రాంత ప్రజల ప్రతినిధిగా నేను హైదరాబాదు రాష్ట్ర విభజన జరగాలని

కోరుకుంటున్నాను అన్నారు. ఆనాడున్న తెలంగాణ ఎనిమిది జిల్లాలు కలిపేంతవరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు పూర్తి అయినట్లే కాదు..

(అంతరాయం )

ఆంధ్రులకు భగవంతుడు వివేకాన్ని ప్రసాదించాలని నేను కోరుకుంటున్నాను. దివాన్ రాఘవేంద్రరావు గారు హైదరాబాద్ రాష్ట్రంలోని 80లక్షల మంది తెలుగు మాట్లాడే ప్రజలకు హైదరాబాద్ బిల్లు ఎందుకు సమైక్యంగానే పెట్టకూడదు అన్నారు. ఒక్కరనే కాదు, ప్రతి ఒక్కరూ కూడా ఆరోజు ఉన్న గోగినేనిరంగా గారు, తెలంగాణాలో ఉన్న మాధవరెడ్డి వంటి వారు ఏమి మాట్లాడారంటే కొంతకాలం విడిగా ఉండి పిమ్మట ఆంధ్రాలో కావాలంటే చేరవచ్చని ఆనాటి ఎం.పి గోగినేని రంగా గారు చెప్పారు సార్. మద్రాసు రాష్ట్రం నుండి విడిపోక మునుపే, ఆంధ్రరాష్ట్రం ఏర్పడుతున్న సందర్భంలో తెలంగాణా ప్రాంతపు పార్లమెంటు సభ్యులు ఇదే నిమిషంలో ఆంధ్రాలో కలవాలనే ఆలోచనతో ఉండగా, సీమాంధ్ర ప్రతినిధులు తొందరపాటు ఎందుకు ఎస్.ఆర్.సీ చెప్పినట్లుగా చేద్దామన్న ఆలోచనతో..

(అంతరాయం )

బూర్గుల రామకృష్ణారావు గారు అసెంబ్లీలో చేసిన ప్రసంగం నుండి రెండు మాటలు చెబుతాను అధ్యక్షా, జాతీయ తలసరి ఆదాయం ఆంధ్రాలో రూ.525 ఉండగా, అవిభక్త హైదరాబాదులో రూ. 425 గా ఉంది. విభజన తరువాత మిగిలిన హైదరాబాదు ఆదాయం రూ. 265 గా ఉంది. అందువల్ల ఆంధ్రా తలసరి ఆదాయం కంటే తెలంగాణా తలసరి ఆదాయం మెరుగైనది అని చెప్పలేము, అక్కడ ఎకరా భూమి రూ.10,000ల వరకు ఉంటే తెలంగాణాలో ఎకరాభూమి ధర రూ.1000 నుండి రూ.1200ల వరకు ఉంటుంది, మనకు మంచి అవకాశాలు ఉంటాయి కాబట్టి ఆంధ్రాలో కలిసి పోవాలని చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే ప్రస్తుతం వస్తున్న ఆదాయంలో సగం వరకు పడిపోతుంది అలాగే నేడు ఉన్న ఉద్యోగులలో సగం మందిని తొలగించాల్సి ఉంటుంది. విశాలాంధ్ర ఏర్పడితే వనరులు అధికంగా ఉంటాయి, ప్రయోజనకరంగా ఉంటుంది అని చెప్పారు. హైదరాబాదు ప్రభుత్వం వివిధ వ్యక్తులకు, కంపెనీలకు కోట్ల రూపాయలకు పైగా తెలంగాణా వాటాకింద బాకీ ఉంది మన తెలంగాణా వాటాకు కోట్ల రూపాయలు వస్తున్నట్లు ప్రభుత్వ లెక్కల వల్ల తెలుస్తుంది, మన బకాయిలు ఎక్కువగాను మన నిల్వలు తక్కువగానూ ఉన్నాయన్నారు.

ఆనాటి హైదరాబాదు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తేది 25 నవంబర్ 1955 న మరొక ముఖ్యమైన మాట అన్నారు. మీ పార్టీ విశాలాంధ్రను ఎందుకు కోరుకుంటుందని అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలంగాణా ఏర్పడితే కమ్యూనిస్టులు ఆధిక్యత కలిగి ఉంటారు. వారు సుళువుగా మంత్రి వర్గం ఏర్పరచ గలరు. దేశ క్షేమం కోరి విశాలాంధ్ర ఏర్పడాలని నేను కోరుకుంటున్నాను.

అంటే ఆ రోజున కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయ అవకాశాలకోసమే రాష్ట్ర విభజనకు ప్రాతిప్రదిక పెట్టింది. ఈ రోజు కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజనకు శ్రీకారం చుట్టింది. తెలంగాణాలో ఉన్నటువంటి ఆనాటి శాసనసభ్యులు 103 మందిలో ఆరుట్ల రామచంద్రారెడ్డి, తొలి మహిళా సాయుధ పోరాట దారు అయిన ఆరుట్ల కమలాదేవి గారు కలిసి ఉండాలని కోరుకుంటూ ఆనాటి శాసన సభలో మాట్లాడారు.

తెలంగాణా ప్రజల మధ్య అల్లర్లు పుట్టించి, అరాచక పరిస్థితులు కల్పించి తెలంగాణాకు తాను ముఖ్య మంత్రిగానూ, అల్లుడుని హోం మంత్రిగా చేసేందుకు ఫ్యూడల్ వ్యవస్థను స్థాపించి దోపిడీ గూండాలుగా ఏర్పడేందుకే ఇట్లాంటి ప్రయత్నం చేస్తున్నారు. ఎంత అద్భుత మైన ఆకాంక్షతో ఆనాటి ప్రతినిధులు కలిసి ఉండాలి అని ఆశాభావం వ్యక్త పరచగా, ఈ నాడు ఇదేదో సీమాంధ్రులు బలవంతంగా ఇక్కడికి వచ్చినట్లు, దాడిచేసి annnexe చేస్తున్నట్లు ఈనాటి ఇక్కడి ప్రతినిధులు మాట్లాడటం ఏంటి సార్ ? వారు ఇప్పటికైనా చరిత్ర తెలుసుకోవాలి అధ్యక్షా.

పటేల్‌గిరిని బలపరచే వాళ్లు, ఊళ్లను దోచుకునే వాళ్లు మాత్రమే తెలంగాణా రాష్ట్రం కావాలని బలపరుస్తున్నారు. విశాలాంధ్ర ఏర్పడినప్పుడు పరిశ్రమలకు, పెట్టుబడులకు అవకాశం ఉంటుంది కాబట్టి తక్షణమే విశాలాంధ్ర ఏర్పడాలని కోరుకున్నారు. ఆంధ్రులు దోచుకుంటారని ఏదైతే సాకు చూపుతున్నారో అటువంటి వారు ఇక్కడ ఉన్నవారు కొన్ని వందల ఎకరాలు దోచుకుంటుంటే ఏం చేసున్నారు. వారు చేసే దోపిడీలు గురించి కానీ వారు చేయించుకునే వెట్టి చాకిరీ గురించి కానీ పల్లెత్తు మాటెందుకు మాట్లాడరు అని బి. కృష్ణయ్య గారు మాట్లాడారు.

( అంతరాయం )

చరిత్ర సాక్ష్యాలన్నీ భిన్నంగా ఉన్నందున ఎంత తక్కువ మాట్లాడాలనిపిస్తే అంత మంచిది. ఆంధ్ర పితామహుడుగా పిలవబడే మాడపాటి హనుమంతరావు గారు కూడా ఏమి చెప్పారు అంటే ఆంధ్ర పతాకం కిందనే ఈ తెలంగాణా సాయుధ పోరాటాలను ఆంధ్ర మహాసభగా నడుపుకుంటూ వచ్చామన్నారు. అటువంటి ఆంధ్రులం ఈ రోజు రాక్షసులం, దోపిడీదార్లము అయ్యిపోయామా అధ్యక్షా? నలుగురు పెద్దమనుషులు రాసుకున్న ఒప్పందాలు ఉల్లఘనలు జరిగాయి అంటే దానికి సామాన్య ప్రజలు బాధ్యులా అధ్యక్షా? అదే రోజున ఆంధ్రా శాసన సభలో ఏం జరిగిందంటే మూడు రోజులలో చర్చపూర్తి అయినప్పటికీ కోరం సభ్యులు కూడా లేని కారణంతో 1953లో పదే పదే శాసనసభ వాయిదా పడింది. తెలంగాణాలోని ప్రతి ఒక్కరూ తమ బలమైన ఆకాంక్ష సమెక్యాంధ్ర అని చెప్పారు కలిస్తే మంచిదే నంటూ శ్రీ నీలం సంజీవరెడ్డి గారి నేతృత్వంలో సమైక్యాంధ్రప్రదేశ్‌గా కల్సిపోయింది. ప్రధానంగా తెలంగాణా వేరు, ఆంధ్రులు వేరు అనడం తండ్రికీ, నాన్నకీ మధ్య ఉన్న తేడా లాంటిదే. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు మాట్లాడిన మాటలను ఈ రోజు వక్రీకరించారు.

ఉ.10.50 JNV/RSS

అంబేద్కర్ గారి మాటాలు వక్రీకరించారు, ఆయన "సూత్రప్రాయంగా భయంకరంగా ఉన్న అవిభక్త హైదరాబాదు రాష్ట్రాన్ని విడదీసి దాన్ని ఆంధ్ర రాష్ట్రానికి జత పరిచి, ఆంధ్రుల పురాతన రాజధానిగా ఉన్న వరంగల్‌ను రాజధానిగా చేయలన్నారు". ఆంధ్రాలో కలపాలన్నదే డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన గానీ వేరే కాదు. హైదరాబాదు మహానగరాన్ని పరిసర ప్రాంతాలతో పాటు ప్రత్యేక రాష్ట్రంగా చేసి దేశానికి రెండవ రాజధానిగా చేయాలన్నారు. ఎప్పుడూ తెలంగాణాను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అనలేదు, దాన్ని మీరు వేరే విధంగా విస్తృతంగా ప్రచారం చేశారు.

(ఈ దశలో ట్రెజరీ బెంచెస్ వైపునుంచి చిన్న రాష్ట్రాలను ఏర్పాటు చేయమన్నారుని చెప్పగా, ఏవో చిన్న రాష్ట్రాల గురించి మనకెందుకు ప్రస్తుతం తెలంగాణా గురించి మాట్లాడుకుందామని శ్రీ పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు.)

గాంధీగారు ఏమి చెప్పారు .. "భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు గురించి, స్పష్టంగా తెలంగాణా గురించి నెహ్రూగారికి లెటర్ రాశారు", ఇందిరా గాంధీ గారు "ప్రజల మనోభావాలకు మనం విలువ ఇవ్వాలి కానీ ఆ భావాల ఒరవడిలో మనం కొట్టుకుపోకూడదు, భావోద్వేగాల వెల్లువలో ప్రభుత్వాలు కొట్టుకుపోకూడదు, క్షణికావేశాలకు విలువనిచ్చి హేతుబద్ధ పునాదికి చేటు చేయకుండా మనం సదా ప్రయత్నం చేయాలని చెప్పారు". సార్, గాంధీ గారికి, నెహ్రూ గారికి, ఇందిరా గాంధీ గారికి వీళ్లందరికీ ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండాలని ఉంది, ఇండియన్ గాంధీలకేమో ఈ రాష్ట్రం విడిపోకూడదని ఉంటే ఇటాలియన్ గాంధీ గారికి ఈ రాష్ట్రం విడిపోవాలని ఉంది.

(ఈ దశలో ట్రెజరీ బెంచెస్ వైపునుంచి కొందరు సభ్యులు అభ్యంతరం తెలిపారు.)
వాస్తవాలు, వాస్తవాలు.... ఇది ప్రజలు కోరుకున్న విలీనం అధ్యక్ష్యా, నాయకులు కోరుకున్నది కాదు.
(ఈ దశలో ట్రెజరీ బెంచెస్ వైపునుంచి కొందరు సభ్యులు లేచి అభ్యంతరం తెలుపుతూ మీ లెటర్ల గురించి మాట్లాడండి అని కామెంట్ చేయగా లెటర్ల గురించి మాట్లాడతాను కంగారొద్దు అని తెలిపారు.)

MR. SPEAKER : Please sit down. I will give you an opportunity.

శ్రీ పయ్యావుల కేశవ్ : తెలంగాణా ప్రాంతంలోనూ, ఆంధ్రా ప్రాంతంలోనూ ఇది ప్రజలు కోరుకున్న విలీనం, తెలుగు జాతి కలిసుండాలి, తెలుగు జాతి కలిసుంటేనే తెలుగు జాతికి ప్రాభవం అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(ఈ దశలో కొందరు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

MR. SPEAKER: Please sit down. I will give you an opportunity. I am allowing the Hon'ble Minister for Legislative Affairs.

శ్రీ పయ్యావుల కేశవ్ : సార్, నేనేమి అసత్యాలు చెప్పలేదు.

(అంతరాయం)

MR.SPEAKER: Let him conclude. After he concludes, I will give you an opportunity. We cannot run the House like this. He is about to conclude and after he concludes, I will give you an opportunity.

శ్రీ పయ్యావుల కేశవ్ : అధ్యక్షా, పెద్ద మనషుల ఒప్పందంలో ఏమి జరిగింది?

(ఈ దశలో ట్రెజరీ బెంచెస్ వైపునుంచి సభ్యులు శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి తీవ్ర అభ్యంతరం తెలుపగా, విప్‌లు సహకరించాలని శ్రీ పయ్యావుల కేశవ్‌గారు కోరారు.)

MR. SPEAKER : Let him conclude, I will give you an opportunity.

శ్రీ పయ్యావుల కేశవ్ : ఎవరి మధ్య పెద్ద మనుషుల ఒప్పందం జరిగిందో ప్రజలకు **తెలియాల్సిన** అవసరం ఉంది సార్. సంతకాలు చేసిన వారు ఎవరు? ఇవాళ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ మధ్య జరిగిన ఒప్పందమే తప్ప ...

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి అంతరాయం)

MR.SPEAKER: Please sit down, this is not the way. After he concludes, I will give you an opportunity. Let us not interrupt the Member. He is about to conclude. కూర్చోండి, మీకు కూడా అవకాశం ఇస్తాను.

SRI P.KESHAV: I am not yielding Sir. వాళ్లకు కేటాయించిన సమయంలో నేను మాట్లాడలేదు.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి కాంగ్రెస్ సభ్యులను కూర్చోవలసిందిగా చెప్పమని స్పీకరు గారిని కోరారు.)

MR.SPEAKER: Let him conclude, I will give you an opportunity.

శ్రీ పయ్యావుల కేశవ్ : నేను ఎవరినీ కించపరిచే విధంగా మాట్లాడలేదు, నా బాధను నేను వెలిబుచ్చుతున్నాను. ఆమె ఇటాలియన్ అన్నది వాస్తవం. She is an Italian Gandhi. అందులో ఏమీ అనుమానం లేదు సార్.

(ఈ దశలో ట్రెజరీ బెంచెస్ వైపునుంచి కొంత మంది సభ్యులు పోడియం వద్దకు చేరి పదే పదే ఇటాలియన్ గాంధీ అనటంపై అభ్యంతరం తెలిపారు)

ఉన్న మాట అంటే అంత ఉలుకు ఎందుకు సార్ వాళ్లకు? ఈ దేశం పట్ల, ప్రజల పట్ల, ప్రాంతాల పట్ల, కులాల పట్ల, మతాల పట్ల ఏ మాత్రం ఆలోచన గానీ, అవగాహన గానీ లేనటువంటి వ్యక్తి సోనియాగాంధీ గారు సార్. అందుకనే ఆమెను పదే పదే ఇటాలియన్ గాంధీ అనే పరిస్థితులు వచ్చాయి.

(ఈ దశలో కొందరు మంత్రులు తమ స్థానాల వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇటాలియన్ గాంధీ అన్న పదాన్ని రికార్డుల నుంచి తొలగించాలని స్పీకరు గారిని కోరారు.)

ఇది వాస్తవం, వాస్తవాలు మాట్లాడితే... ఈ దేశంలో ప్రజలు పడే బాధలు తెలియవు గనుకనే ఆమె ఇటువంటి నిర్ణయం తీసుకుందని  స్పష్టం చేయదలుచుకున్నాను సార్.

MR.SPEAKER: Please go back to you seats. I will give mike to the Hon'ble Minister for Legislative Affairs.

డా. ఎస్. శైలజానాథ్ (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి)ః అధ్యక్ష్యా, గౌరవ సభ్యులు కేశవ్ గారు పార్టీ నాయకత్వం గురించి మాట్లాడేటప్పుడు ఒకసారి తమ గురించి కూడా ఆలోచించుకొని మాట్లాడాలి. అధ్యక్ష్యా ఈ రోజున ఈ రాష్ట్రానికి ఈ దుస్థితి ఏ విధంగా వచ్చిందనే విషయాన్ని పరిశీలిస్తే, నూటికి నూరు శాతం ఓట్ల రాజకీయంకోసం స్థిరమైన నిర్ణయాలు తీసుకోవడం అలవాటులేని తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు గారు తెలంగాణా తీర్మానం పెట్టండి, లేకపోతే మెడలు వంచి పెట్టిస్తానని ప్రగల్భాలు పలికిన కారణాన, బెదిరింపు ధోరణిలో ప్రవర్తించినవారు. సోనియాగాంధీ గారి గురించి వారికి మాట్లాడే అర్హత, అధికారం ఏముంది గానీ.. తెలుగువాళ్ల ఆత్మగౌరవం కోసం ఒక పార్టీ పెట్టి, రికార్డు స్థాయిలో అధికారంలోకి వచ్చి తెలుగు జాతికి ఖ్యాతి గడించిన నందమూరి తారకరామారావు గారిని మానసికంగా హత్య చేసి, అతని చావుకు కారణమై అతని కోరికైన విశాలాంధ్ర, తెలుగు వారి ఆత్మాభిమానాన్ని కుదువ పెట్టిన, హత్య చేసిన, ద్రోహం చేసిన  చంద్రబాబు నాయుడుగారి  గురించి కేశవ్ గారు మాట్లాడితే మంచిది గానీ..

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి అభ్యంతరం తెలిపారు)

ఈ రోజున ఎన్ని సార్లు అడిగినా, మొన్నటికి మొన్న వారి సభ్యుడు మాట్లాడుతూ మేము ఈ రాష్ట్ర విభజనకు కట్టుబడి ఉన్నామంటే, ఈ రోజు కేశవ్  గారు చెప్పాలి... రాత్రికి రాత్రేమన్నా చంద్రబాబునాయుడు గారు తన అభిప్రాయాన్ని మార్చుకొని మీకు చెప్పారా? ఈ అభిప్రాయం వారిదా, వీరిదా ఇప్పుడు చెప్పించమని నేను ఛాలెంజ్ చేస్తున్నాను. మీరు మా ముఖ్యమంత్రి గారి

గురించి మాట్లాడుతున్నారు. మీకు నిజంగా ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండాలనే చిత్తశుద్ధి ఉంటే మీ నాయకుణ్ణి సమైక్య తీర్మానం పెట్టమని చెప్పండి. మా పిసిసి అధ్యక్షుడి గారితోను, ముఖ్యమంత్రిగారితోను మేము ఇంతకు ముందే చెప్పించాం, మరొకసారి చెప్పించడానికి సిద్ధంగా ఉన్నాం. నిజంగా మీకు చిత్తశుద్ధి, దమ్ము , ధైర్యం ఉంటే తెలుగు వాళ్లకు చేసిన ద్రోహానికి....

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి తీవ్ర అభ్యంతరం తెలిపారు)
ఇందిరా గాంధీ గారి గురించి, సోనియా గాంధీ గారి గురించి గానీ మాట్లాడే నైతిక హక్కు వాళ్లకు లేదు. ముందు ఆ పార్టీ వ్యవస్థాప అధ్యక్షుడు, ఆంధ్రుల ఆరాధ్యదైవమైన శ్రీ నందమూరి తారక రామారావు గారిని మానసికంగా, రాజకీయంగా హత్య చేసి వెన్నుపోటు పొడిచి తెలుగు వాళ్లను మోసం చేసిన వాళ్ల నాయకుణ్ణి తిట్టమని, మందలించి బుద్ధి చెప్పమని చెప్పండి, ఈ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచడం అవసరమని చెప్పమనండి అధ్యక్ష్యా.

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి తీవ్ర అభ్యంతరం తెలిపారు)
(అంతరాయం)

ఉ.11.00 YMR/DVL

మిస్టర్ స్పీకర్ః రాజేందర్ గారూ మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః అధ్యక్షా, సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్‌గారు మొత్తం చెబుతున్న చరిత్ర అంతా తప్పుల తడక. కానీ మాటల గారడీ చేసి, బయటపడే ప్రయత్నం చేయకూడదు. వాస్తవాలు మాట్లాడుకోవాలి. ఈ సభ వాస్తవాల చర్చల కోసం ఉందే తప్ప, అవాస్త వాల చర్చల కోసం లేదు. తెలంగాణ ప్రజానీకం గాని, తెలంగాణ ఉద్యమకారులు గాని, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఒక గొప్ప చరిత్రగా, ప్రపంచమే గర్వించదగ్గ పోరాటంగా చూస్తున్నారు తప్ప, తెలంగాణ సాయుధ పోరాటానికి, దీనికి సంబంధం ఉన్నట్టుగా ఏమీ చెప్పలేదు. చాకలి ఐలమ్మ గురించి, దొడ్డి కొమరయ్య గురించి, బీంరెడ్డి నర్సింహారెడ్డి గురించి బాగా గొప్పగా చెప్పారు. ఆనాడు ఆ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని చెప్పారు గదా, వాళ్లు షెల్టర్ కోసం విజయవాడకు తల దాచుకోవడం కోసం పోతే ఆరోజు వాళ్లకి షెల్టర్ ఇవ్వకపోగా, చివరకు వ్యాపారం చేసుకున్న చరిత్ర మర్చిపోవద్దు కేశవ్ గారూ. తెలంగాణ ఉద్యమకారుల మీద కూడా వ్యాపారం చేసుకునే చరిత్ర.. తెలంగాణ కోసం త్యాగం చేసేటువంటి వీరుల పైన కూడా వ్యాపారం చేసుకునే చరిత్ర.

అధ్యక్షా, రెండవది – అమర వీరుల స్థూపాల గురించి చెప్పారు. అమర వీరుల స్థూపం నిర్మించుకున్నది ఈ శాసన సభ అజెండానే. గన్‌పార్క్‌లో శ్రీ యాదగిరి రావు గారు ఆ స్థూపాన్ని నిర్మించే క్రమంలో ఎంత గొప్ప ఆలోచన చేశారంటే, ఈ సమైక్య రాష్ట్రంలో ఈ అమర వీరుల

త్యాగాలకు కూడా పూవులు వేసే అవకాశం దక్కుతుందో, లేదో అని వారు ప్లాన్ వేసి, ఆ స్థూపం మీద ఒక పువ్వు రూపాన్ని పెట్టారు. సమైక్య రాష్ట్రంలో వాళ్లకి గౌరవం దొరకదని, పూవులు వేసే సంస్కారం మీకు ఉండదని గ్రహించి, ఎల్లవేళలా ఆ స్థూపానికి అదే ఒక పువ్వు మాదిరిగా ఉండే ఆస్కారం ఉంటుందని ఆనాడే ఊహించి, అమర వీరుల స్థూపాన్ని నిర్మించిన చరిత్ర మర్చిపోవద్దు. శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు మహనీయుడని చెబుతున్నారు. చాలా గొప్ప మహనీయుడు అధ్యక్షా. రాష్ట్ర సమైక్యత కోసం తన ముఖ్యమంత్రి పదవినే త్యాగం చేసిన అలాంటి వ్యక్తి చనిపోయిన సందర్భంలో ప్రభుత్వ లాంఛనాలకు కూడా నోచుకోలేదు. దాన్ని నిరాకరించిన దుర్మార్గ రాష్ట్రమనే విషయాన్ని మీరు మర్చిపోవద్దు. తెలంగాణ బిడ్డ అయిన శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు అనాడు రాష్ట్ర ఏర్పాటు కోసం త్యాగం చేస్తే..., ఒక అధిష్ఠానం, కాంగ్రెస్ ప్రభుత్వం-యు.పి.ఎ. సర్కార్ అరవై సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాన్ని గుర్తించి, తెలంగాణ బిల్లుని ఇక్కడ ప్రవేశ పెడితే, దానికి వ్యతిరేకంగా ఇవాళ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే...., ఆనాటి మా ముఖ్యమంత్రికి ఉన్న బ్రాడ్‌నెస్ ఈనాటి ఈ ముఖ్యమంత్రికి లేదనే విషయాన్ని మర్చిపోవద్దు. ఇది మీ రాజకీయం, మా రాజకీయం కాదిది.

అధ్యక్షా, ఒకాయన అంటాడు 'తెలంగాణా ప్రజానీకానికి తెలివి లేదు, మేమొచ్చిన తర్వాతనే చదువు నేర్పాం, మేమొచ్చిన తర్వాతనే సంస్కారం నేర్పాం' అని. కానీ గుర్తు పెట్టుకోండి, ఆనాడు నిరంకుశమైనటువంటి వ్యవస్థలో జరగొచ్చు, కానీ స్వతంత్ర్య భారత దేశంలో, ఈ రాష్ట్రంలో కారంచేడు ఎప్పుడు జరిగింది? ఈ రాష్ట్రంలో చుండూరు ఎప్పుడు జరిగింది? ఈ రాష్ట్రంలో పదిరికుప్పం సంఘటన ఎప్పుడు జరిగింది? ఈ రాష్ట్రంలో ఈ పరిపాలన కొనసాగుతున్నటువంటి శ్రీకాకుళంలో ఎప్పుడు జరిగిందనేది ఒకసారి తేల్చుకోమని చెబుతున్నాం. తెలంగాణ ప్రజానీకానిది దుర్మార్గాలకు, అన్యాయాలకు, అక్రమాలకు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసే చరిత్రే తప్ప, అణిచివేతకు గురయ్యే చరిత్ర కాదనే విషయాన్ని మర్చిపోవద్దు. అధ్యక్షా, కాయిన్‌కి రెండు వైపులా ఉంటుందని వాళ్లే చెప్పారు. అవును, కాయన్‌కి రెండు వైపులా ఉంటుంది. కానీ, నిజాం పరిపాలన అనగానే రజాకారుల పరిపాలన మాత్రమే కాదు. ఆ నిరంకుశత్వంలో కూడా నిజాం సర్కార్ నిజాం సాగర్ కట్టింది. ఆ నిజాం కాలం నాడే ఆల్విన్ ఫ్యాక్టరీ పెట్టారు, సైసిల్ కంపెనీ పెట్టారు, 1913వ సంవత్సరంలోనే వెలుగును నింపడానికి కరెంట్‌ను ఉత్పత్తి చేసే ఒక గొప్ప ప్లాంటును కట్టారు. దానిపైన ఎన్.టి.ఆర్. ఘాట్ కట్టారు. దాని పైన థియేటర్లు కట్టారు. అంతేకాదు 1910వ సంవత్సరంలో ఈ రాష్ట్రం గర్వించ దగ్గ ఆర్ట్స్ కాలేజ్‌ను ఆనాడే గుర్తించి ఒక గొప్ప కళాశాలను కట్టిన ఘనత నిజాంది. ఇవాళ నిజాం అనగానే... నిరంకుశత్వం ఉంటే ఉండొచ్చు, బానిసత్వం ఉంటే ఉండొచ్చు, అణిచివేత ఉంటే ఉండొచ్చు, కానీ ఆనాడు ప్రజలకు విద్యను అందించాలని, ఆనాడు పంట పొలాలకు నీరందించాలని, ఆనాడు ఉపాధి కల్పించాలని, నిజాం షుగర్ ఫ్యాక్టరీని, సైసిల్ కంపెనీని, ఆల్విన్ కంపెనీని పెట్టి లక్షలాది మంది పేదలకు నిజాం ఉపాధిని కల్పించిన చరిత్రను మర్చిపోవద్దని మనవి చేస్తున్నాను. ఒక్కసారి శ్రీ పయ్యావుల కేశవ్‌గారికి విన్నవించవలసిన అంశం. శ్రీ కాళోజీ నారాయణరావుగారు విశాలాంధ్ర కోసం వారు ప్రయత్నం చేసినా, రెండు సంవత్సరాల కాలంలోనే, 1958వ సంవత్సరంలో, శ్రీ కాళోజీ నారాయణరావుగారు మనసు మార్చుకుని, పరిపా

లన ఈ విధంగా ఉంటుందని ఆశించలేదు అని.... కాళోజీ నారాయణరావుగారు, పుచ్చలపల్లి సుంద రయ్యగారు, అదేవిధంగా ఆనాడు శ్రీకాకుళంలో ఉన్న నాయకులందరూ మాట్లాడారు. ఇవాళ మేము అదే కోరుతున్నాం. ఈనాటికి కూడా ఈ సమైక్య రాష్ట్రంలో ఇవన్నీ అందలేదు కాబట్టే, రెండో స్థాయి పౌరులుగా బతుకుతున్నాం కాబట్టే మా రాష్ట్రం మాకు కావాలని చెప్పి, తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో, తెలంగాణ రాష్ట్ర సమితి, తెలంగాణ యావత్ ప్రజానీకం తెలంగాణను కోరుతున్న విషయాన్ని మర్చిపోవద్దనేది శ్రీ పయ్యావులు కేశవ్‌ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః కేశవ్‌గారూ మాట్లాడండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీ పార్టీ సభ్యులకే ఇచ్చాను. Let him continue. After that you can speak. కూర్చోండి.

MR. SPEAKER: Yes, Minister for Legislative Affairs…..

డా.ఎస్.శైలజానాథ్ః సార్, ఈరోజున ఏ కారణం రీత్యా అయినా సరే నిజాం ప్రభువును కీర్తించడం అన్నది భారత రాజ్యానికి వ్యతిరేకంగా మాట్లాడటం, భారతీయులకు వ్యతిరేకంగా మాట్లాడటం. ఆ రోజున ఖాసిం రజ్వీ గారు 'భారత సేన ఇటువైపు కన్నెత్తి చూస్తే, కోటి మందికి పైగా హిందువుల, ఆంధ్రుల శవాలు కాలుతూనో, చంపబడో కనిపిస్తాయి ఇక్కడ.' అని చెప్పిన కార ణాన, అట్లాగే ఆ రోజున ప్రజలు పడుతున్న కడగండ్లు, వారి బానిసత్వం.. అధ్యక్షా, ఈ రోజు... ఇది దేశం సమస్య, రాష్ట్రానిది కూడా కాదు. దౌర్జన్యం ఉంటే ఉండొచ్చట, బానిసత్వం ఉంటే ఉండొచ్చట, దోపిడీ ఉంటే ఉండొచ్చట, ఇంకా ఏమైనా ఉండొచ్చట. కానీ, నిజాంగారు కట్టిన ప్యాలెస్, నిజాంగారి గెస్ట్‌హౌస్, ఒక కళాశాల... ఆ రోజున అది ఒక ప్రతేక రాజ్యం.. అటువంటి దుర్మార్గమైన చర్యలు ప్రజలు అనుభవించారు కాబట్టి, నిజాం సంస్థానంలోని ప్రజలు ఆహ్వానిస్తే, ప్రజల రక్షణార్థం, భారత ప్రభుత్వం నిజాం రాజును ఓడించి, స్వాధీనపరుచుకుని ఈ భారతదేశంలో కలిపిన వైనాన్ని గుర్తు చేసుకుంటే, నిజాం ప్రభువుని కీర్తించే ఏ చర్య అయినా సరే భారత రాజ్యానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు, ఆనాటి బాధలు పడ్డ, దౌర్జన్యానికి గురైన, చెరచబడ్డ ఆడవాళ్ల, మోసగించబడ్డ రైతుల ఆనాటి దౌర్జన్యానికి అనుకూలంగాను, చంపబడ్డ వాళ్లకి అనుకూలంగాను, నిజాంకు అనుకూలంగానూ మాట్లాడడముగా భావించవల్సి వస్తోంది. భారత దేశానికి వ్యతిరేకంగా భావించాల్సి వస్తుంది. ఇటువంటి వాటిని వెనుక్కు తీసుకోవాలి. ఒక రాజు కీర్తి కోసం, ఒక దుర్మా ర్గుడైన రాజు కీర్తి కోసం, పేద ప్రజల కడగండ్లని, అణచివేతని, దుర్మార్గాన్ని, వాళ్ల బలిదానాన్ని అప హాస్యం చేసే విధంగా మాట్లాడటం మంచిది కాదని తెలియజేస్తున్నాం.

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

ఉ.11.10 GRV/DVL

MR.SPEAKER: You please resume your seats. Rajender garu wants to clarify what he has said. Let him clarify first. Please sit down.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO MIM PARTY)

MR.SPEAKER: Please take your seats. Member wants to clarify. Please resume your seats. After that, I will give it to Mr.Akbaruddin Owaisi.

(INTERRUPTIONS)

He (Etala Rajender garu) wants to withdraw. Leave it at that.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, నేను చెప్పిన రెండు మాటల్లో, ఒకటి – 'ఆనాడు నిరకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి యోధులు, షెల్టర్ కోసమని విజయవాడకు వెళితే, వ్యాపారం చేసుకుంది మీరు' అని ఒక మాట మాట్లాడాను. రెండో మాట – 'తెలంగాణా ఉద్యమమంటే చాకలి ఐలమ్మకి, దొడ్డి కొమరయ్యకి వారసత్వంగా కొనసాగే ఉద్యమం' అని మా భావన, ఈ మాటను వందల సభల్లో చెప్పాం. మేము నిరకుశత్వాన్ని ఏనాడూ సపోర్టు చేయలేదు. తెలంగాణా ప్రజలు, ఉద్యమ కారులు దాన్ని తప్పకుండా వ్యతిరేకిస్తారు. కానీ, ఆ నిరంకుశత్వంలో కూడా కాలేజీలు పెట్టుకున్న, నిజాం సాగర్ కట్టుకున్న చరిత్ర కనబడుతుంది. ఈ సమైక్య రాష్ట్రంలో ఆ మానవీయ కోణం కూడా మీ పాలకులకు లేకపోయిందే అనేది మా భావన. వాళ్ళకున్న సభ్యత, సంస్కారం, మానవీయ కోణం మీకు లేకపోయిందే అన్న భావనే తప్ప, నిజాం పాలనను పొగిడేటువంటి వాళ్ళం కాదు....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఎస్.... ఎస్... మేము ఆనాడు దానికి వ్యతిరేకంగా పోరాటం చేశాం. ఇవాళ జరుగుతున్న దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేశాం. మీ పరిపాలనలో 1956 తరువాత తెలంగాణా ప్రజలకు ఏం ఒరిగింది? ఏం జరిగింది? అనే విషయమై మాట్లాడమని శ్రీ కేశవ్ గారిని అడుగుతున్నాను. కళ్ళ ముందు కనబడుతున్న సత్యాల గురించి మేము రెండు గంటల సేపు మాట్లాడాం. మీకు ధైర్యం ఉంటే, అవి నిజమా? కాదా? అని చెప్పడానికి ప్రయత్నం చేయండి. ఆ విధంగా మమల్ని కన్విన్స్ చేసే ప్రయత్నం చేయండి. సభను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేయకండి.

శ్రీ మోత్కుపల్లి నరసింహులు: సార్, కారణాలు ఏమైనా, తెలంగాణా కావాలని చారిత్రాత్మకంగా అనేక మంది ఉద్యమకారులు పోరాటం చేశారు, అనేక మంది ఈ ప్రాంతంలో మరణించారు. అది మనకు కనబడుతున్నటువంటి నగ్న సత్యం. కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది.

(అంతరాయం)

బిల్లు అంసెంబ్లీకి వచ్చింది. ఈ బిల్లును వెంటనే పంపించి తెలంగాణా తెచ్చుకోవలసిన అవసరం ఉంది. ఆ విషయం ప్రక్కన బెట్టి..... వరంగల్ జిల్లాలో బతుకమ్మ ఆడుతుంటే, బట్టలు విప్పేసి బతుకమ్మ ఆడించిన నిజాం గురించి, ఆయనంత గొప్ప పని చేసిన వాడు ఇంకోడు లేడు అని మాట్లాడడం అంటే, ఈ నాలుగు కోట్ల ప్రజల్ని అవమాన పరచడమేనని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. నిజాం గురించి గొప్పగా చెప్పడం టి.ఆర్.ఎస్.పార్టీకి ఒక అలవాటు అయ్యింది. ఇది మంచి పద్ధతి కాదు. సార్, రాజులు వాళ్ళ సుఖ, భాగ్యాల కోసం చేసుకున్నదే తప్ప, పేద ప్రజల కోసం చేసినట్లుగా కనబడడం లేదు. నిజాంకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి వేల మంది తుపాకీ గుండ్లకు మరణించారు. తినడానికి తిండి లేక 'అన్నమో రామచంద్రా' అని బ్రతికిన ఈ ప్రాంతాన్ని ఏ విధంగా నిజాం అణచివేశారో చెప్పకుండా, 'నిజాం గొప్ప' అని చెప్పేందుకు అలవాటు పడితే మాత్రం టి.ఆర్.ఎస్.పార్టీ వాళ్ళకు మంచిది కాదు. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇదే విధంగా పరిస్థితి ఉంటే, 'నిజాం ఏ విధంగా మంచివాడు' అనే విషయమ్మై ఒక చర్చ పెడదాం, చర్చలో మాట్లాడుకుందాం అని ఈ సభలో తెలియజేస్తున్నాను.

**ఉ.11.20** GYG/KU/MM

SRI AKBARUDDIN OWAISI: Sir, I have a strong objection on the words used by Hon'ble Legislative Affairs Minister, and also by other Political leaders. It was a very strong statement made by Mr.Sailajanath saying that anybody who takes the name of Nizam would not be tolerated. I would request the Hon'ble Speaker, to please give a Ruling on this. I would like to know that whatever is happening today in the State of Andhra Pradesh about the bifurcation of the State, how is the Nizam responsible for it? The people who are talking and uttering the words against the Nizam do not have the courage and they are not bold enough to name the people who are responsible for the bifurcation of the State. Who is responsible for the bifurcation of the State? Is the Nizam responsible for the bifurcation? The people of Andhra and Rayalaseema trusted Sailajanath. I want to know from the Hon'ble Minister for Legislative Affairs as to whom did he trust? Be bold enough and courageous enough and gather some strength and utter the words against the people responsible for the bifurcation of the State, rather than criticizing the Nizam. I don't know, how much of information he has? From the TDP side, some Senior Leader was saying about Nizam.

Sir, in 1962 when India was having a war with China, it was the Late Nizam who gave 120 kgs. of gold to Indian Union Government (Indian Army) to fight against China. It was the Nizam who gave Nine crores Defence Bonds in 1962. So, you think that he was a traitor. He loved this country and for the sake of integrity of this country, he had given that. Let us not go into the old wounds. If those wounds are scratched, it will bleed? The blood will hurt Hindus, Muslims, Andhras and Telanganites. It will hurt all the people of Andhra Pradesh. Let us not go into that. Did you forget what Jawahar Lal Nehru had said?. Jawaharlal Nehru had said that if there is a real concept of India, which exists and which can be called as Miniature India that was the Hyderabad State of Nizam. Is it not the history? I have the details about how much amount of money was given for Mandirs. Nizam was the only ruler who has given money for the translation of Bhagawadgeeta. Nizam gave money for many temples. When I speak, I will give all the details. What is the report of Pandit Sunderlal Sir,? Pandit Sunderlal had said that one lakh fifty thousand innocent people were massacred. Mr. Keshav had said that how the well would filled with women bodies.? In Bolaram also which was very near to Hyderabad, on a single night 28 Muslims were burnt alive. It is just one instance which I

am giving. I humbly request once again and tell that please do not scratch the wounds. What Mr. Moulana Abul Kalam Azad had said? He said in his words that:

مولانا آزاد نے کہا تھا کہ پولیس ایکشن ایک ایسا ناسور ہے، ایک ایسا زخم ہے جس کو میں اپنے ساتھ اپنی قبر میں لے جا رہا ہوں۔

Please do not scratch the wounds of the past, it would bleed. The bleed will hurt everybody. We have lot of divisions. Hearts are divided, thoughts are divided and minds are divided. Do not scratch the wounds.

حسین ساگر میں تھرمل کا پلانٹ تھا صاحب یہاں پر، پاور generate ہوا، اور 1984 میں وہ کا پروارس کو این ٹی آر آنے کے بعد کس نے بیچا صاحب؟ یہ تلگودیشم کی گورنمنٹ نے اس کو lease out کیا تھا صاحب۔

Chandrababu Naidu saheb says that equal justice should be done to both the children. Why don't the Telugu Desam party say as to what equal justice do they want?

A senior member of the TDP has also spoken just now. It was in this House only, where the TDP Leader said that I apologize to the Muslims of the State and give my word that I will never go and shake my hands with BJP. I will never go to the BJP. Now, why are you shaking your hands with Modi? Can you clarify your stand on this?

When I am going to speak, I am going to speak each and everything. I want to say about Nizam. Yes Nizam was a good leader, an able ruler, who had ruled this State for prosperity. Let us not forget that the Assembly in which we are here, was also constructed by Late Nizam only. I would like to say that we are proud of Nizam. When I am going to talk, I will give all the details.

( శ్రీ ఎండల లక్ష్మీనారాయణ గారిచే అంతరాయం)

MR. SPEAKER: We need a healthy debate here. Let us not go into unnecessary accusations. Please sit down. I will give you an opportunity, you can speak at that time. దయచేసి అందరూ సహకరించండి. ఒక సభ్యుడు మాట్లాడేటప్పుడు మధ్యలో ఇంటర్వీన్ అయితే చర్చ సక్రమంగా కొనసాగకుండా సభా సమయం ఈ విధంగానే వృధా అవుతుంది. దయచేసి సహకరించండి. Please sit down.

( బిజెపి పక్ష నాయకులు శ్రీ ఎండల లక్ష్మీనారాయణ తమకు అవకాశమివ్వాలని కోరసాగారు)

(అంతరాయం)

ఈ విధంగా మధ్యలో అందరికీ అవకాశమిచ్చుకుంటూ పోతే సభా సమయం వృధా అవుతుంది. దయచేసి సహకరించండి... I know you want to speak. మీకు సమయం దొరికినప్పుడు మీరు మాట్లాడండి. Let him conclude.

శ్రీ పి.కేశవ్: స్పీకర్ సర్, ఈ చర్చ ఎక్కడి నుంచి ఎక్కడికో పోయింది. ఇవ్వాళ గత 50 సంవత్సరాలలో జరిగిన పోరాటం మీద మిత్రులు ఈటెల రాజేందర్ గారు మాట్లాడుతూ 1956 తరువాత జరిగిన విషయాల గురించి మాట్లాడమన్నారు. 1956 ముందు జరిగినవి చరిత్ర కాదా సార్? ఆ రోజున తెలుగు వారు చరిత్రలో కలిసి లేరు అన్నప్పుడు వాళ్లకు ఆ చరిత్ర గుర్తు రాలేదా అని అడుగుతున్నాను. రాజేందర్ గారు మాట్లాడినప్పుడు మేం మౌనంగా విన్నాం. వారు మాట్లాడిన వాటికి సమాధానం చేప్పేటప్పుడు ఈరకంగా పదే పదే అడ్డు తగిలే ప్రయత్నం చేయడం చర్చను తప్పుదోవ పట్టించడమే. తెలంగాణా ప్రాంతలో జరిగిన సాయుధ పోరాటమేదైతే వుందో అది కచ్చితంగా స్థానిక భూస్వాములకు, గడీ దొరలకు, పెత్తందార్లకు, వతందార్లకు, ఆరోజున్న పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమే. వారికి వారసులే ఇవ్వాళ టిఆర్ఎస్ పార్టీ. ఇవ్వాళ చాకలి ఐలమ్మ వారసులంటే భారత కమ్యూనిస్టు పార్టీ వారున్నారు.

దొడ్డి కొమురయ్య వారసులంటే భారత కమ్యూనిస్టు పార్టీలో వున్నారు. ఇవ్వాళ దొడ్డి కొమురయ్యలు గానీ, చాకలి ఐలమ్మలు గానీ ఆంధ్ర మహా సభ ఉద్యమకారులు, భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమకారులు మాత్రమే. ఇవ్వాళ వీళ్లు(టిఆర్ఎస్ పార్టీవాళ్లు) పెత్తందార్లకు వారసులు కాబట్టే పదే పదే అడ్డు తగిలే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణా సాయుధ పోరాటంలో జరిగిన వాటి గురించి అసెంబ్లీ ఎదురుగా వున్న అమరవీరుల స్థూపం గురించి మిత్రులు (టిఆర్ఎస్ పార్టీవాళ్లు)చెబుతున్నారు. ప్రజలను మభ్య పెట్టే వారి తీరుకు బాధపడాలో, జాలి పడాలో అర్థం కావడం లేదు. .

ఉ.11.30 NI/KU

అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమర వీరుల స్థూపం ఎవరిది సార్? 1969లో మరణించిన విద్యార్థుల స్మృతికి చిహ్నంగా నిర్మించినటువంటిది. ఆ స్థూపం తెలంగాణా వీరులది...........

(శ్రీ ఈటెల రాజేందర్ నుండి అంతరాయం)

రాజేందర్ గారూ... గడిగడికి ఎందుకు లేస్తారు సార్? నిమిషం పాటు కూర్చోలేరా? నిజాలు మాట్లాడితే అంత ఉలుకెందుకు సార్? ఇవాళ చరిత్రలో 7000 మంది ప్రాణ త్యాగం చేసి, సాయుధ పోరాటం నడిపి, భారతదేశ చరిత్రలోనే కాదు, ప్రపంచ చరిత్రలో ఒక పుట పెట్టుకున్న సాయుధ పోరాటానికి తెలంగాణా ఛాంపియన్స్ అని చెప్పుకునే వీళ్లు, ఈ గడ్డ మీద ఒక స్మృతి చిహ్నం కూడా నిర్మించాలనే ఆలోచన రాని వీళ్లు తెలంగాణా గురించి మాట్లాడుతారా? అడుగడుగునా ఆంధ్రుల సహకారంతో తెలంగాణా పోరాట ఉద్యమం నడిచింది. మా కమ్యూనిస్టు మిత్రులని అడగాలంటున్నాము. విజయవాడలో వ్యాపారం చేసుకోమన్నారని అంటున్నారు. ఎంత అవమానకరంగా, నిర్లజ్జగా, సభ సాక్షిగా అబద్ధాలు చెబుతున్నారు.

ఈ సందర్భంలో రావి నారాయణరావు గారు చెప్పిన మాటల్ని గుర్తు చేస్తున్నాను. ఆ రోజు షెల్టర్లు ఇవ్వలేదు. ఈ పెత్తందార్లు విజయవాడకు వెళితే వాళ్లు షెల్టర్లు ఇవ్వలేదు. పోరాటంలో ఉన్న వ్యక్తులను కడుపులో పెట్టి చూసుకున్నారనే వ్యాఖ్యలు ఆ రోజు రావినారాయణ రెడ్డి గారు చెప్పారు. ఆ సత్యాన్ని తెలుసుకుంటే మంచిది. చరిత్రను వక్రీకరించింది చాలదన్నట్టు, సభ సాక్షిగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. అది ప్రజలు కోరుకున్న విలీనం. తెలంగాణా పార్లమెంట్ సభ్యులు, తెలంగాణా శాసన సభ్యులు, ప్రజలు ఆంధ్ర మహా సభ నాయకత్వంలో హైదరాబాదు మేయరు తీర్మానం చేసి, సికింద్రాబాదు మేయరు తీర్మానం చేసి, గుంటూరు, కర్నూలుకు వెళ్లి మీటింగ్‌లు పెట్టి 'మీరు రండి. మనం కలిసుండాలి' అని అన్నారు.

(టిఆర్ఎస్ పార్టీ నుండి అంతరాయం)

ఎందుకయ్యా? ఈ రకంగా అయితే ఎలా మాట్లాడాలి? ప్యారలల్‌గా రన్నింగ్ కామెంటరీ అంటే కష్టం. ఈ రోజు ఈ విలీనానికి.. దయచేసి సహకరించమని మిత్రులను కోరుతున్నాను. ఎందుకంటే మీరు అడ్డుతగిలిన కొద్దీ ఇంకా ఆలస్యం అవుతుంది కాబట్టి.. అధ్యక్షా, ప్యారలల్‌గా కామెంటరీ ఆపాలి..

పెద్ద మనుషుల ఒప్పందం గురించి చెప్పారు. పెద్ద మనుషులు ఎవరు? కాంగ్రెస్ పార్టీలో చేసుకున్న ఒప్పందం. పెద్ద మనుషులు కిరణ్ కుమార్ రెడ్డి గారు, బొత్స సత్యనారాయణ గారు, తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉప ముఖ్యమంత్రి గారు, వాళ్లలో వాళ్లు ఒప్పందం చేసుకుంటే రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధం? వాళ్లు ప్రైవేటుగా చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించారు. అదేమిటో ఒకసారి చూద్దాము. పదే పదే పెద్ద మనుషుల ఒప్పందం ఉల్లంఘన అని అన్నారు. ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్రం వారు ఉంటే, తెలంగాణా వారు ఉప ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. అంటే పదవుల కోసం ఆరాటం, పదవుల కోసం పోరాటం అనేటటువంటిది మరొకసారి చెప్పుకున్నారు.

(తె.రా.స. పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

శ్రీ పి. కేశవ్: ఏమిటి సార్ ఇది?

MR.SPEAKER: You please address the Chair and conclude your speech. You have taken enough time. Please conclude..

శ్రీ పి. కేశవ్: అది కాదు సార్. ఇలా అయితే మాట్లాడలేము. వాళ్లు మాట్లాడినప్పుడు గంటన్నర, రెండు గంటల సేపు మేము మౌనంగా ఉన్నాము. 5 నిమిషాలు మౌనంగా ఉండలేకపోతే, రేప్పొద్దున సభలో అన్ని వైపుల నుండి ఇదే రకమైనటువంటి చర్చలు నడుస్తాయి. ఇవాళ ఉప ముఖ్యమంత్రి పదవి నీలం సంజీవ రెడ్డిగారు ఇవ్వనన్నారా?

(తె.రా.స. పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

అన్ని విషయాలకూ వస్తాం బ్రదర్.. ఇంకా చరిత్రలోనే ఉన్నాం. ఆ రోజున ఉప ముఖ్యమంత్రిగారు పదవిని తానే తృణీకరించుకున్నారని ఆత్మకథలో వ్రాసుకున్నారు. ఆ సత్యాన్ని ప్రక్కన పెట్టి నీలం సంజీవ రెడ్డిగారు ఆరవ వేలు అని అన్నారని అంటున్నారు. అది ఎక్కడ ఉందో చెప్పమని నేతలను అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు 6వ వేలు అని అన్నారు. తెలంగాణా ప్రాంత నాయకుడు ఆరవ వేలు లాంటి ఆ పదవి నాకు వద్దని ఆయన ఆత్మకథలో వ్రాసుకొని తృణీకరిస్తే దానికి బాధ్యులం మేమా సార్? సీమాంధ్రలో ఉన్నటువంటి సామాన్య ప్రజానీకమా? నాయకులు చేసిన తప్పుంటే నిలదీయండి, ఉరి తీయండి. మేం కూడా ఆంధ్ర, తెలంగాణా సాయుధ పోరాటంలో ఎలా అయితే చేశారో, అటువంటి పోరాటంలో మీకు మద్దతిచ్చినట్లుగానే రేపు కూడా మద్దతిస్తామని చెబుతున్నాను. అట్లాగే, ముల్కీ నిబంధనల గురించి మాట్లాడుతున్నారు. అవి ఎవరి కోసం వచ్చాయి సార్?...

శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడుః సార్, it should not go on record.

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబు నాయుడు గారూ.. మీరు మాట్లాడండి గానీ.. but, I am saying that, it has not gone on record.

శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడుః చాలా మంది సభ్యులు మాట్లాడారు. మా స్టాండ్ ఏమిటి? తెలంగాణాలో అభివృద్ధి గురించి మాట్లాడారు. నాకు అవకాశం వచ్చినప్పుడు చెబుతాను. దీనిపైన అవసరమైతే డిస్కస్ చేయండి. సవాలు విసురుతున్నాను. ఈ ప్రాంతానికి ఏం చేశాం, ఈ రాష్ట్రానికి ఏమి చేశామో అన్ని విషయాలు మాట్లాడుతాము. ఎన్.టి. రామారావుగారు గురించి కూడా మాట్లాడారు. అన్ని విషయాలు మాట్లాడుతాను. మీరేం చేశారు, వాళ్లేం చేశారో అన్ని విషయాలు కూడా మాట్లాడుతాను. నేను మధ్యలో ఇంటర్‌ఫియర్ కాదలచుకోలేదు. శైలజానాథ్‌గారు, ఒవైసీగారు, హరీష్‌రావు గారు మాట్లాడిన దానికి వీటన్నింటికీ సమాధానం చెప్పే శక్తి, సామర్థ్యం నాకుంది. నేను పని చేశాను. చరిత్ర ఉంది.. అన్నీ డిస్కస్ చేద్దాము. నాకు అవకాశం వచ్చినప్పుడు అన్నీ చెబుతాను.

శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, ఒక్క నిమిషం..

MR.SPEAKER: He has only said, that he will give his reply to what you have said. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ః ముల్కీ నిబంధనలు ఎవరు ఉల్లంఘించారు? అవి ఎప్పుడు ఎవరి కోసం వచ్చాయి? ఇవి ఆంధ్రుల కోసం వచ్చాయా? కాదు సర్. 18వ శతాబ్ధంలోనే నిజాం పెట్టిన ముల్కీ

నిబంధనలు అవి. ఆ రోజున మరాఠీలు, ఇతర ప్రాంతాల వాళ్లు వస్తున్నారని ఉద్యమాలు జరిగితే, 18 వ శతాబ్దంలోనే పెట్టిన ముల్కీ నిబంధనలకి ఏ రకంగా ఆంధ్రులు బాధ్యులౌతారు? చరిత్రలో ముల్కీ నిబంధనలకు ఆ తరువాత మార్పులు, చేర్పులు చేస్తూ వచ్చారు. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముల్కీ నిబంధనలు అమలు చేయాలని పెద్ద మనుషుల ఒప్పందం పెట్టుకున్నారు. ముఖ్యమంత్రులచే ముల్కీ నిబంధనల ఉల్లంఘన జరిగితే ఎవరి కోసం జరిగింది? ఆ పెద్ద మనుషుల ఒప్పందంలోని నిబంధన ప్రకారం కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే ముల్కీ నిబంధనలని అన్నారు. తెలంగాణా ప్రాంతంలో నేతల ఒత్తిడి మేరకు మరో ఐదు సంవత్సరాలు, పొడిగించాలన్న ఒత్తిడికి తలొగ్గి నిబంధనలు ఉల్లంఘిస్తే.. ఉల్లంఘించమని కోరింది కూడా తెలంగాణా వాళ్లే. వాళ్ల కోసమే నిబంధనలను ఉల్లంఘిస్తే, అది కూడా మా పాపమే. పదవి వద్దని వదులుకున్నది కూడా ఉల్లంఘనమే జరిగింది.

తెలంగాణా వాళ్లు వాళ్ల కోసం, పదవి వద్దని వదులుకున్నది వాళ్లే. ఆ నిబంధనలు వద్దని ఉల్లంఘిచడమన్నది వాళ్లే. ఇప్పుడు ఆ అభాండం మా మీద వేస్తున్నారు. ముల్కీ నిబంధనల గురించి ఎందుకు మాట్లాడరు? ముల్కీ నిబంధనల విషయంలో 1974లో వచ్చిన చరిత్రాత్మక హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పును ట్రూ స్పిరిట్‌తో అమలుచేస్తే, అది టెక్నికల్‌గా కరెక్ట్ అని వచ్చిన తరువాత ప్రభుత్వాలు మౌనంగా ఉన్నాయి. ఆ జడ్జిమెంట్ ప్రకారం ఇక్కడ పుట్టిన వారికి ఉద్యోగాల్లో అవకాశం ఉండదు. ఎవరైతే ఇక్కడకు వచ్చి సెటిల్ అయ్యారో, 15 సంవత్సరాలు కాపురం ఉన్నారో, వారికి మాత్రమే అవకాశాలని అన్నట్టు నిబంధనలున్నాయి. అది మాత్రమే సాధ్యమని హైకోర్టు చెబితే చివరకు అందరూ మౌనంగా వదిలేశారు. దానికి కూడా మాదే బాధ్యతా? ఏ తప్పు చేయలేదు, ఏ రకమైన ద్రోహం చేయలేదని నిరూపించుకోవలసిన బాధ్యత ఈ రోజు సీమాంధ్ర ప్రాంత ప్రజా ప్రతినిధిగా మా మీద ఉందని చెబుతున్నాను. మధ్యలో శైలజానాధ్ గారు మాట్లాడుతూ లేనిపోని అభాండాలు వేశారు. ఖచ్చితంగా ఎందుకంటే, ఆ నిమిషంలో సభ దృష్టి ప్రక్కకు పోకూడదనే ఉద్దేశంతో మాట్లాడాము. దానికి సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం ఉంది.

చంద్రబాబు గారి వైఖరి చెప్పించండి, మీరు కాదని వాళ్లు అన్నారు. ఇవాళ సోనియా గాంధీ గారు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆమె చేత వైఖరి చెప్పించండి, ఆమె ప్రతినిధులుగా ఉన్న మీరు కాదూ అని నేను శైలజానాధ్ గారికి చెబుతున్నాను. ఇవాళ ఇది ఖచ్చితంగా గవర్నమెంట్ మార్పిడి. అధ్యక్షా, 1995లో నేను శాసన సభ్యుడిని. మేమందరం మనస్ఫూర్తిగా ఆ రోజున్న పరిస్థితుల్లో తెలుగు దేశం పార్టీని కాపాడుకోవడానికి, ఈ రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ మీద పెట్టిన నమ్మకాన్ని నిలుపుకోవడానికి, ఈ రాష్ట్ర అవసరాల నిమిత్తం చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాము. ఆ రోజున శాసన సభ్యుడిగా నేను సైతం చంద్రబాబు నాయుడి గారి నాయకత్వాన్ని బలపరిచి, తెలుగుదేశం లెజిస్లేటివ్ పార్టీ అధ్యక్షుడుగా మేము ఎన్నుకున్నాము. అది ఒక నాయకత్వ మార్పిడి. 1999లో ప్రజల ఆమోదంతో తిరిగి ముఖ్యమంత్రి అయిన విషయాన్ని ఈ ఆరోపణలు చేస్తున్నటువంటి ఈ నేతలు గుర్తు చేసుకోవాలి.

ఉ.11.40 CRK/KRR

సోనియా గాంధీ గారి గురించి మాట్లాడితే గగ్గోలు పెట్టారు. పి.వి. నరసింహా రావు గారు ఆ రోజు సోనియా గాంధీ గారిని ఎందుకు దూరం పెట్టారు, ఇటాలియన్ అనే విదేశీయత కాదా అని అడుగుతున్నాను. అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : సార్, సోనియాగాంధీ గారు ప్రధాన మంత్రి పదవి వద్దు అన్న తరువాతే పి.వి. నరసింహారావు గారు ప్రధానమంత్రి అయ్యారు. భారతదేశంలో పౌరసత్వం ఉందని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. అందుకని ఒక ఎం.పిగా, యుపిఏ ఛైర్‌పర్సన్‌గా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా సోనియా గాంధీ ఉన్నారు. పదే పదే ఆ విధంగా మాట్లాడడం మంచిది కాదు. విభజన నిర్ణయానికి ఎవరు బాధ్యులో నేను మాట్లాడేటప్పుడు స్పష్టంగా తెలియజేస్తాను. దయచేసి సబ్జెక్ట్‌పై concentrate చేయమని సభ్యులకు చెబుతున్నాను.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, నేను వ్యక్తిగతంగా సోనియాగాంధీ గారిని కామెంట్ చేయడం లేదు. ఓవైసీ గారు ఇందాక చెప్పారు. నిర్ణయానికి బాధ్యులైన వారి ప్రస్తావన లేకుండా చర్చ సాగదు సార్. ఆ నేపథ్యంలో నేను ఆ ప్రస్తావన తీసుకొచ్చాను. రాజకీయపరమైన చర్చ చేయడానికి ఇది సమయం కాదు, సందర్భం కాదు. మేము ఆవేదనతో, బాధనతో ఉన్నాము. లక్షల మంది ప్రజానీకం రోడ్లెక్కి నినదించినా ఢిల్లీ పెద్దలు తిరిగి చూడలేదు. మా బాధ, ఆవేదన ఈ సభ ద్వారా వ్యక్తపరచవలసిన బాధ్యత మాకుంది. మధ్యలో అబాండాలు వేసినప్పుడు సరిదిద్దుకోవలసిన అవసరం మాకుంది. సోనియా గాంధీ గారి నాయకత్వాన్ని విమర్శించడమంటే, ఈ నిర్ణయానికి సంబంధించి మేము దానిని మార్చే ప్రయత్నం చేస్తున్నాం. ఓట్ల కోసం, సీట్ల కోసం, నోట్ల కోసం, సోనియగాంధీ గారి కొడుకు కోసం, విజయమ్మ గారి కొడుకు కోసం, కెసిఆర్ గారి కొడుకు కోసం నిర్ణయాలు జరగకూడదని మేము ప్రయత్నం చేస్తున్నాము. తెలంగాణాలో చంద్రబాబు గారు ఏమి చేశారని అంటున్నారు. ఎప్పుడో నిజాం కట్టిన ప్రాజెక్టులను, భూములను అమ్మే ప్రయత్నం చేశారని అన్నారు. లక్షల రూపాయలు నిరర్థకంగా పెట్టుకొని ఖర్చు చేస్తూ, ఉద్యోగులని జోనల్ విధానం వల్ల మార్పు చేసుకోలేకపోతున్నాం, ఒక వైపు ప్రాజెక్టులు కట్టాలనుకున్నా ఈ నిబంధనల వల్ల ఇబ్బంది వస్తున్న ఈ విధానంలో మార్పు చెయ్యాలి, డైనమిక్‌గా మూవ్ అవ్వాలి, ఆయా ప్రాంతాల ఉద్యోగ సంఘాలతో మాట్లాడి ఈ జోనల్ విధానాన్ని పూర్తిగా తొలగించాలని కెసిఆర్ గారు ఈ సభలో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అప్పుల భారం పెరిగిపోయింది, ఈ వడ్డీలు ఎలా చెల్లిస్తాం, పట్టణ ప్రాంతాలలో కొన్ని కోట్ల రూపాయల విలువైన భూములున్నాయి కాబట్టి ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతమైపోతున్నాయి, ప్రభుత్వం ఇటువంటి విలువైన భూములను ఆస్తులను అమ్మి అప్పులు తీర్చి అభివృద్ధి వైపు వెళ్లాలనే సలహా ఎవరిచ్చారు, కెసిఆర్ గారు ఇదే సభలో ఇచ్చారు.

అధ్యక్షా, కొన్ని ప్రాంతాలలో షుగర్ ఫ్యాక్టరీలను మనం నడిపే పరిస్థితుల్లో లేము. జీతాలు కూడా ఇవ్వలేనటువంటి పరిస్థితి ఉంది. ప్రైవేట్ అంటే టోటల్ ప్రైవేటైజేషన్ కాదు. మహారాష్ట్రకు వెళ్లినప్పుడు చూసాం. ఇది ప్రజల పరం చేయడమే. ఆ నినాదంతో అటువంటి భారాన్ని తొలగించుకొని, గుదిబండగా అనేక సంవత్సరాలుగా మిగిలినటువంటి వాటిని ప్రభుత్వం వదిలించుకోవడం మంచిదని ఈ ముడు సలహాలు ఇచ్చారు. కెసిఆర్ గారు చంద్రబాబు నాయుడికిచ్చారు. ఇవ్వాళ ఆ నిర్ణయం తీసుకుంటే బయటకెళ్లి తప్పుపట్టడం ఏ రకంగా సమర్థనీయం, సమంజసం అని అడుగుతున్నాను. ఎవరినో రెచ్చగొట్టడానికి మాట్లాడుతున్న మాటలు కాదు. చరిత్రను సరిదిద్దాలి. చరిత్ర సాక్ష్యాలను వెలికి తీయాల్సిన అవసరం ఉంది కాబట్టి మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, సమైక్య రాష్ట్రంలో తెలంగాణా అభివృద్ధి చెందిందా లేదా చూడాల్సిన అవసరం ఉంది. రాయలసీమ బాధలు, అనంతపురం కష్టాలతోనే నేను చర్చ ప్రారంభించాను. చుక్క నీటి కోసం విలవిలలాడిపోతున్నాం. మా సోదరులు, తెలంగాణా అభివృద్ధి చెందుతుందంటే సంతోషించాము. ఈ సమైక్య రాష్ట్రంలో ఈరోజు వాళ్లు అభివృద్ధి చెందారు, రేపు మా టర్న్ వస్తుందని మేము కూడా అభివృద్ధి చెందుతామనే నమ్మకంతో, విశ్వాసంతో ఉన్నాం. తెలంగాణాలోని ప్రాజెక్టులను ఒకసారి చూస్తే, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ రూపకల్పన దగ్గర నుండి గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల ద్వారా అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో దాదాపు పద్దెనిమిది లక్షల ఎకరాలకు నీటిని, ఈ సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. గోదావరి జలాల వినియోగానికి ప్రత్యేక అథారిటీని ఏర్పాటుచేసుకోవాలని, కరీంనగర్, నల్గొండ జిల్లాలకు నీటిని అందించాలని అనుకున్నారు. ఆసియాలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ దేవాదుల ప్రాజెక్ట్ సార్. ఈ ఆలోచన ఎవరికి వచ్చింది అధ్యక్షా? భారతదేశంలో ఇన్ని రాష్ట్రాలుంటే, ఏ రాష్ట్రంలో చేయనటువంటి సాహసం ఆరోజు చంద్రబాబు నాయుడు గారు చేశారు. మూడవ దశకు నీళ్లిచ్చే పనులు ప్రారంభమవుతున్నాయి. ఫస్ట్ ప్రాజెక్ట్, యస్, కష్టాలు, ఇబ్బందులుంటాయి, అయినా దృఢ సంకల్పంతో ఆ ప్రాజెక్టును ముందుకుతీసుకెళ్లడం జరిగింది. ఇది తెలంగాణా ప్రాంతానికి లబ్ధి చేయడం కాదా అని అడుగుతున్నాను. ఇక ఎల్లంపల్లి ప్రాజెక్టు సార్. ముఖ్యమంత్రి గారు ప్రారంభం చేశారో చేయబోతున్నారో కాని రెండు లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉంది. ప్రపోజ్డ్ ప్రాజెక్టులలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుంది.

ఇక పాలమూరు జిల్లా సార్. మా జిల్లా పక్కనే ఉన్నటువంటి జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా. జూరాల నుండి కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులు ఈ సమైక్య రాష్ట్రంలో నిర్మించుకున్నవి కావా సార్. వాటర్ అలకేషన్ లేదని మీరు చెబుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని చెబుతున్నాం. రాష్ట్రం సమైక్యంగా ఉంటేనే వాటర్ అలకేషన్ ఇబ్బందులుండవు, వాటిని అధిగమించొచ్చనే ఉద్దేశంతో చెబుతున్నాం. నల్గొండ జిల్లాకు సంబంధించి ఏఎంఆర్ ప్రాజెక్టుంది. ఆ రోజు లిఫ్ట్ ఇరిగేషన్ సాధ్యం కాదన్నారు. 2,70,000 ఎకరాలకు నీళ్లిచ్చే ప్రయత్నం జరుగుతోంది.

516 ఫ్లోరైడ్ గ్రామాలకు నీళ్లిచ్చే ప్రయత్నం చేయడం వాస్తవం కాదా అని అడుగుతున్నాము. హైదరాబాద్ నగర ప్రజల దాహార్తి తీర్చడానికి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నీళ్లు తీసుకురావడం జరుగుతుంది. ఆఖరికి సిద్ధిపేటకు కూడా నీళ్లిచ్చిన పరిస్థితి ఈ సమైక్య రాష్ట్రంలో ఛాలెంజ్‌గా తీసుకున్నటువంటి విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, శ్రీకృష్ణ కమిటీ కూడా చెప్పింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ తరువాత ప్రాంతాల వారీగా సాగునీటి రంగం ఏ రకంగా అభివృద్ధి చెందిందో స్పష్టంగా ఉంది. గత అయిదు దశాబ్దాల్లో సాగునీటి వసతికి సంబంధించి తెలంగాణాలో 113 శాతం ఉండగా, రాయలసీమలో 55 శాతం, కోస్తా ఆంధ్రాలో 35 శాతం ఉంది. తెలంగాణాలో అభివృద్ధి జరిగిందని ఒక వైపు ఘోషిస్తుంటే, ఇంకా లేదని ప్రయత్నిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యధిక శాతం భారీ నీటి శాఖామాత్యులందరూ కూడా తెలంగాణా ప్రాంతం నుండే ఉన్నారు. అటు తెలుగుదేశం, అటు కాంగ్రెస్ పార్టీలలో మేజర్ ఇరిగేషన్ పోర్ట్‌ఫోలియోలు వాళ్లే పెట్టుకొని ప్రాజెక్టులు డెవలప్ చేసుకొని మాకేమి జరగలేదని మాట్లాడడం భావ్యం కాదు. అభివృద్ధి జరిగింది, ఇంకా జరగాల్సింది ఎంతో ఉంది అంటే కూడా అవకాశాలుంటాయి. అభివృద్ధి చెందిన నీళ్లు విడిపోవాలని ఆలోచన చెయ్యడం, అనంతపురానికి నీళ్లు ఇవ్వకపోవడంపై ఏ సమాధానం చెబుతారని అడుగుతున్నాను.

బాబ్లీ ప్రాజెక్ట్ సార్. బాబ్లీ ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతున్న సందర్భంలో ఈ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుందని మొట్టమొదట తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోజు దయాకర్ రావు సైతం మొదలుకొని అందరం వెళ్లాం. నేను కూడా దెబ్బలు తిన్నాను అధ్యక్షా. మెట్టమొదట రోజున బార్డర్‌లో పోలీసులు కొట్టిన దెబ్బలు ఇప్పటికీ గుర్తున్నాయి. ఇది తెలంగాణా కోసం అని మేము ఏ రోజూ అనుకోలేదు. ఇది ఆంధ్ర రాష్ట్రం కోసం, మా సోదరుడి కోసం అని ప్రయత్నం చేశాం. మమ్మల్ని అరెస్ట్ చేసి, ఎక్కడో మారుమూల ప్రాంతంలో పెట్టారు. మేము బాధ పడలేదు, ఇంకా ఏ విధంగా పోరాడాలని దృఢ సంకల్పం పెట్టుకున్నాం. రాజేందర్ గారు మాట్లాడారు. తెలంగాణాలో నదులు పారుతున్నాయి, 90 శాతం ప్రాంతం ఇక్కడే ఉందని అన్నారు. ఎస్ఆర్ఎస్‌ని నిర్మించుకున్నాం. 90 శాతం వాటర్ మహారాష్ట్ర నుండి వస్తుంది. ఆ వాదన నిజమైతే ఒక్క చుక్క కూడా కిందకి నీళ్లు వదలరు. మన భూభాగంలో ఉన్నటువంటి మొట్టమొదటి ప్రాజెక్ట్. ఈ రకమైన వింత వాదనలు, వితండ వాదనలు ప్రజల ముందు తెచ్చి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. కాళ్లు అడ్డం పెడితే నీళ్లు ఎలా వస్తాయి?

ఉ.11.50 BVK/KRR

90 అడుగుల లోతులో వెళుతున్న గోదావరి నీటిని తల, కాళ్లు మొత్తం అడ్డుపెట్టినా ఒక్క చుక్క నీరు పైకి రాదు. 400 అడుగుల ఎత్తుకు నీరు ఎత్తిపోతల ద్వారా మాత్రమే సాధ్యం. అది

కేవలం సమైక్య రాష్ట్రంలోనే సాధ్యమవుతుందని చంద్రబాబు నాయుడు గారు దేవాదుల ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా చేపట్టి సాధ్యం చేసి భారతదేశానికి ఒక మార్గదర్శకత్వం చూపారు. ఆ ప్రాజెక్టును మార్గదర్శకంగా చూపించి చేవెళ్ల ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం చేపట్టే పరిస్థితి వచ్చింది. అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు తీసుకొన్న సాహసోపేతమైన నిర్ణయం.

ఈ సందర్భంగా ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. తెలంగాణలో పటేల్, పట్వారీ వ్యవవస్థను తొలగించి ఇక్కడి ప్రజలకు నిజమైన విముక్తి ఇచ్చినది అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు కాదా అని అడుగుతున్నాను. తెల్లఅన్నం ఏ కొద్ది మందికో పరిమితమైన రోజుల్లో రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టారు. అదొక సామాజిక విప్లవం. ఈ రోజు ఇచ్చినటువటి రూపాయికి కిలో బియ్యం ఒక ఆర్థిక వెసులుబాటు మాత్రమే. సామాజిక విప్లవం సృష్టించింది ఎన్.టి.రామారావు కాదా అని అడుగుతున్నాను. సమైక్యాంధ్రలో ఉత్తరాంధ్రలో, రాయలసీమ జిల్లాలలో కూడా మెట్ట ప్రాంతాలున్నాయి. కడపలో, కర్నూలులో కూడా అటువంటి ఇబ్బందులుంటే కేవలం తాము మాత్రమే ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు. ఇతరులకు ఇబ్బందులు లేనట్లు చెప్పే ప్రయత్నం చేయడం సరైనది కాదని, మరోసారి ఆలోచించమని మిత్రులను కోరుతున్నాను. ఈ సమైక్య రాష్ట్రంలోనే మనం అభివృద్ధి చేసుకుందాం, మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది. కనీసం ఇక్కడున్న మిత్రులకు తమ ఆలోచనలు భిన్నంగా ఉన్నా తెలంగాణ సోదరులు చెబుతున్నట్లు నిజస్వరూపాలను తెలుసుకుందాం.

1956 నుంచి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి గురించి చెప్పాల్సినది చాలా ఉంది కానీ పూర్తిగా చెప్పదలచుకోలేదు. గతంలోకన్నా ప్రస్తుతం తెలంగాణలో అభివృద్ధి చెందామా, లేదా అని మిత్రులు చెప్పాలి. తెలంగాణలో 1956లో ఉన్న పాఠశాలలు, ఉపాధ్యాయులు, ఆసుపత్రులు, వ్యవసాయరంగం గురించి చెప్పాలి. తెలంగాణ ప్రాంతం మొత్తంలో ఉన్నన్ని పాఠశాలలు, కృష్ణా జిల్లాలో, అనంతపురం జిల్లాలో ఉన్నాయి. ప్రస్తుతం తెలంగాణలో మాకన్నా వందల రెట్లు ఎక్కువగా ఉన్నాయి. అందుకు మేం బాధపడడం లేదు, సంతోషపడుతున్నాం. మిత్రులకు ఆ వివరాలు పంపిస్తాను. మీరు మరికొంత సమయం ఇస్తే పాఠశాలలకు సంబంధించిన అంశంపై మరలా మాట్లాడతాను.

1956లో అప్పటి శాసనసభలో విద్యుత్‌శాఖ మంత్రి జె.వి.నర్సింగరావు మాట్లాడుతూ ఒక ప్రకటన చేశారు. 22.07.1956 నాటికి తెలంగాణలో 11 గ్రామాలకు, 7 పట్టణాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించామని చెప్పారు. కేవలం 11 గ్రామాలకు కరెంటు ఉన్న పరిస్థితి నుంచి ఇవాళ నాటికి నూరు శాతం విద్యుత్ సౌకర్యం కల్పించుకున్నాం. అప్పుడు వెనుకబడిన అనంతపురం జిల్లాలో 11 తాలూకాలకు కరెంటు ఉన్న పరిస్థితి ఉంది. తూర్పు గోదావరి జిల్లాలో 15 తాలూకాలకు కరెంట్ సౌకర్యం ఉన్న పరిస్థితి. ఇవాళ తెలంగాణలో పరిస్థితి ఎలా ఉంది? ఎన్ని మెగావాట్లు ఉత్పత్తి పెంచుకున్నాం. ఇవన్నీ సమైక్య రాష్ట్రంలో చేసిన అభివృద్ధి కాదా అని ప్రశ్నిస్తున్నాను.

తెలంగాణలో పాఠశాలల విషయానికొస్తే 2006-07కు సంబంధించిన లెక్కలు నా దగ్గర ఉన్నాయి. బహుశా విద్యాశాఖ మంత్రి గారు తాజా సమాచారం ఇస్తారు. ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక ప్రాథమికోన్నత పాఠశాల, ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒక ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసుకున్నది సమైక్య రాష్ట్రంలో కాదా అని అడుగుతున్నాను.

610 జీవో గురించి ఎన్ని అభూత ప్రచారాలు చేశారు? ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఒక ప్రముఖ వ్యక్తి శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు 610 జీవో అమలు చాలా చిన్న అంశమని చెప్పిన వ్యక్తి బయటికి వెళ్లిన తరవాత విపరీత ప్రచారం చేశారు. శ్రీ కె.జానారెడ్డి, శ్రీ డి.శ్రీనివాస్ గారు ఇచ్చిన స్టేట్‌మెంట్లలో కేవలం వెయ్యి మందికి సంబంధించి మాత్రమే తేడాలున్నాయని చెప్పారు. శ్రీ డి.శ్రీనివాస్ గారు ప్రస్తుతం పెద్దల సభలో సభ్యులుగా ఉన్నారు. ఇవాళ వెయ్యి మంది కాకపోతే నాలుగువేల మందికి ఉద్యోగాలు సమైక్య రాష్ట్రంలో సరిచేసుకునే అవకాశం ఉంటే ఇవాళ రాష్ట్రం విడిపోతే లక్షల ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. ఈ విషయంలో శశిధర్ రెడ్డిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఉన్న ఉద్యోగాలు నిలబెట్టుకోవడం కష్టమని చెప్పారు. బయట తిరుగుతున్నప్పుడు ప్రచారాలకు, లోపల ఉన్నప్పుడు వాస్తవాలకు ఎంత తేడా ఉందో చెబుతున్నాను. 610 జీవో జారీ చేసినది ఎవరు? శ్రీ నందమూరి తారక రామారావు అప్పటి తారతమ్యాలను సరిదిద్దే ప్రయత్నంతో ఇచ్చారు. దానిని సరిదిద్దే ప్రయత్నంలో చంద్రబాబు నాయుడు గారు మా పార్టీ శాసనసభ్యులైన శ్రీ రేవూరి ప్రకాశ్‌రెడ్డి గారి నాయకత్వంలో కమిటీ ఏర్పాటుచేశారు. తెలంగాణలో, రాయలసీమలో తప్పు జరిగినా సమర్థించం. తప్పు జరిగినా సరిదిద్దే ప్రయత్నం చేయాలి. తప్పు తెలియక జరిగి ఉండవచ్చు. తెలిసి జరిగితే క్షమించరాని నేరమవుతుంది. సరిదిద్దాల్సిన బాధ్యత అందరి మీద ఉందని గుర్తు చేస్తున్నాను.

50 రూపాయలకే హార్స్‌పవర్ ఇవ్వడంతో తెలంగాణ చరిత్ర రూపురేఖలే మారడం వాస్తవం కాదా? తెలంగాణలో 12 లక్షల పంపుసెట్లు ఇచ్చినది తెలుగుదేశం ప్రభుత్వం కాదా?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు చప్పట్లు కొట్టారు)

చంద్రబాబు నాయుడు గారి హయాంలో నీటిపారుదల రంగానికి రూ.10,000 కోట్లు ఖర్చు చేస్తే అందులో రూ.5000 కోట్ల వ్యయంతో 18 లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పించినది తెలంగాణలో కాదా అని అడుగుతున్నాను. నీరు, నిధులు, నియామకాలలో అన్యాయం జరిగిందనే అభూత ప్రచారాలు చేసినది వాస్తవం కాదా? 610 జీవో వలన వారికి ఇబ్బంది లేదు, కొత్తగా వచ్చే ఉద్యోగాలలో వచ్చే నష్టం లేదు. ఒకవేళ నష్టం ఉంటే సరిచేయడానికి మేం సిద్ధం. హైదరాబాద్ సచివాలయంలో వారి కోటా యాభై శాతం లేవని చెబుతున్నారు. కచ్చితంగా ఇవాళ కోటాకు సరిపోయేట్లుగా ఉన్నారని శ్రీ డి.శ్రీనివాస్ గారు చేసిన ప్రకటనను వారికి పంపిస్తాను. 57 ఏళ్ల

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అత్యధిక లాభం పొందినది వాస్తవం. ఆ అభివృద్ధి గురించి మాకు ఎటువంటి బాధ గానీ, ద్వేషం గానీ లేదు. పోటీతత్వంతో మనమందరం ముందుకు వెళతామనే ఆలోచన ఉంది. ఇవన్నీ నగ్న సత్యాలు. తెలంగాణలో 1956కు పూర్వం ఎన్ని గ్రామాలలో పాఠశాలలున్నాయి, ఆసుపత్రులున్నాయి? తెలంగాణలో ప్రస్తుత పరిస్థితి ఏమిటి? వ్యవసాయానికి విద్యుత్ క్రాస్ సబ్సిడీ చూస్తే తెలంగాణ ప్రాంతంలో 1100 కోట్ల రూపాయలు ఇస్తే, రాయలసీమకు రూ.400 కోట్లు, కోస్తాకు రూ.400 కోట్లు వచ్చే పరిస్థితి ఉంది. బోర్‌వెల్స్ రాయలసీమలో, కోస్తాంధ్రలో కలిపి 11 లక్షలంటే తెలంగాణలో 15,67,000 పైగా ఉన్నాయి. ఏ రకంగా చూసినా కూడా అభివృద్ధి చెందాం. అయినా విడిపోవాలని అనుకుంటున్నామని వారి నోటి నుంచి ఎప్పుడూ మాట రాలేదు. అందుకని మీరు అభివృద్ధి చెందారనే విషయాన్ని గుర్తు చేయాల్సిన అవసరముంది. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఈ విధంగా అసత్యాలు మాట్లాడుతున్నారు తప్ప వాస్తవం కాదు.

శ్రీకృష్ణ కమిటీ కూడా చాలా స్పష్టంగా తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందని తేల్చి చెప్పింది. "We did not find any real evidence of any major neglect by the Government in the matter of over all development in the Telangana Region and it has developed much more than anticipated in all parameters than the other two regions.

The Rayalaseema region was the most neglected and under developed region in the State."

తెలంగాణ రాష్ట్రం కావాలని ఉద్యమం నిర్వహిస్తున్న నాయకులు హైదరాబాద్ గురించి మాట్లాడిన మాటల విషయంలో పూర్తిగా లోతుల్లోకి పోదలచ్చుకోలేదు. "హైదరాబాద్ మాది", "నాలుకలు తెగ్గోస్తా", "మీ ఆస్తులు లాక్కొంటాం", "భూములు కొనద్దండీ", "హైదరాబాద్ మాది", "ఊర్లకు వెళ్లినవారు తిరిగి రావద్దు" అని అన్నారు. ఇదా సార్ ప్రేమతో చూసుకోవడమంటే? హైదరాబాద్ ఎవరి సొత్తు అని నేతల ప్రసంగాలను గుర్తు చేస్తున్నాను. చరిత్ర కాలం నుంచి హైదరాబాద్ నిర్మాణం మొదలు, ఉద్యోగాల గురించి అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు గారు చేసిన అభివృద్ధిని ఎవరు కాదగలరు? హైదరాబాద్ ఉమ్మడి రాష్ట్రానికి రాజధానిగా ఉండడంవల్ల కేంద్ర ప్రభుత్వం ఇక్కడ 120 సంస్థలు స్థాపించింది. దాంట్లో ఉద్యోగాలు మాకు వద్దా? ఈ రాష్ట్ర విభజన జరిగితే అనంతపురంలో కూలి చేసుకొంటూ అప్పులు చేసుకొంటే ఒక నమ్మకంతో, విశ్వాసంతో బతికేది ఎందుకంటే నా కొడుకు చదువుతాడు, రేపు పొద్దున నన్ను చూస్తాడు అనుకొంటున్నారు. కానీ రాష్ట్రం విడిపోతే విద్యార్థులకు విద్యా, ఉద్యోగావకాశాలు ఎక్కడున్నాయి? ఈ రాష్ట్రంలో కేవలం హైదరాబాద్‌లోనే ఉన్నాయి. హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా ఉంది కాబట్టే ఇక్కడ పెట్టుబడులు పెట్టారు. హైదరాబాద్ ఈజ్ ఎ సిటీ ఆఫ్ హోప్‌గా భావిస్తున్నారు. వందల మందికి ఉద్యోగాలు ఉన్నా లక్షల మందిని హైదరాబాద్ నగరం సస్టైన్ చేస్తుంది. ఈ నగరంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాతనే ఐటి పరిశ్రమను అభివృద్ధి చేశారు.

మ.12.00 TMK/ASV

చంద్రబాబు నాయుడు గారు వచ్చాక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని క్రియేట్ చేసారు. ఎన్ని లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి సార్? ఈ ఉద్యోగాల్లో ఎవరికి వాటా ఇస్తారు సార్? వాటాలు మేము అడిగామా? విద్యార్థులకు అవకాశాలు కల్పించాలి తద్వారా పది కుటుంబాలు బాగుపడాలి అనే ఆలోచన చేయకుండా అభివృద్ధి జరిగిన తరువాత ఇవి మొత్తం మాకే అనే వాదన సరియైనది కాదనే విషయాన్ని మిత్రులకు చెప్పే ప్రయత్నం చేస్తున్నాను.

సార్, హైదరాబాద్ గురించి చెప్పుకుంటూ పోతే ఒక రోజు మొత్తం చర్చించవచ్చు. డిఫెన్స్ యూనిట్స్ ఇక్కడే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇక్కడే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలనీ ఇక్కడే హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లలో ఉన్నాయి. దీనిని మేము విభజన కోరుకోలేదు. విభజన కోరుకుంటున్నది తెలంగాణ మిత్రులైతే, విభజన కమ్మంటున్నది ఆంధ్ర మిత్రుల్ని.

(శ్రీ టి.హరీష్‌రావుచే అంతరాయం)

MR.SPEAKER: Keshav garu, please conclude.

శ్రీ పి.కేశవ్ః సార్, హరీష్ రావు గారికి 1972వ సంవత్సరంలో జై ఆంధ్రని ఎవరు కోరారని ఒక అనుమానం వచ్చింది. కోరుకున్నది జై ఆంధ్ర అయితే మరి ఎందుకు ఒప్పుకోలేదు? 50 సంవత్సరాల ఉద్యమం ఉంటే ఆరోజు వచ్చిన అవకాశాన్ని ఎందుకు ఉపయోగించుకోలేక పోయారని నేను ప్రశ్నిస్తున్నాను. ఈరోజు అభివృద్ధి చెందాము. అభివృద్ధి ఫలాలు, ఫలితాలు మాకే దక్కాలనే ఆలోచనతో........

MR.SPEAKER: Keshav garu, you have to conclude now.

SRI P.KESHAV: Sir, it is a major time. హైదరాబాద్‌తో పోటీ ఎక్కడ? ఆరోజున ఉన్న తెలంగాణలో ఉన్నటు వంటి మరాట్వాడా ప్రాంతం, కర్ణాటకలో ఉన్న కర్ణాటక–హైదరాబాద్ ప్రాంతం.... ఈరోజు వాటి పరిస్థితి ఎట్లా ఉంది? దేశంలోని అతి దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నాయి. మొన్నటికి మొన్న భారత పార్లమెంటు 371కి అదనపు ఆర్టికల్‌ను చేర్చి డెవలప్‌మెంట్ బోర్డును కర్ణాటక–హైదరాబాద్‌కు ఏర్పాటు చేసారు. అంటే నిజాం పాలనలో మన పొరుగు రాష్ట్రాలు, మనకన్నా అభివృద్ధిలో ఉన్నాయని చెప్పకున్న మరాట్వాడా ప్రాంతాలు ఇవేళ తెలంగాణ కన్నా వెనుకబడిన విషయం వాస్తవం కాదా అని మిత్రులను అడుగుతున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి చెందలేదని మీరు ఎట్లా చెప్పగలుగుతున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. Sir, Hyderabad is an important subject. లక్షల మంది విద్యార్థులు, యూనివర్సిటీల్లో ఉన్న వాళ్లు ప్రతీ తల్లీ, చెల్లీ రోడ్ల మీదకు ఎందుకెక్కారు? కేంద్ర నిఘా సంస్థల వాళ్లు వచ్చి ఇన్ని లక్షల మంది, వేల మంది మహిళలు రోడ్ల మీదకి ఎందుకొస్తున్నారని మమ్మల్ని అడిగితే బిడ్డల మీద తపన, ఆరాటం వాళ్లకే ఉంటుందని చెప్పాము. ఈ హైదరాబాద్ ఉండదు, లేకపోతే ఈ ప్రాంతంలో మాకు ఉద్యోగాలు రావన్న ఆలోచనతో విద్యార్థుల భవిష్యత్తు కోసం వాళ్లు భయకంపితులవుతున్నారనే విషయాన్ని గుర్తు

చేస్తున్నాను. ఇక్కడ దోచుకోవాలనే ఆలోచన ఎవరికీ లేదు సార్. ఇక్కడున్న అవకాశాలు మాకు సైతం ఉపయోగపడాలి, ఉమ్మడి వ్యవస్థ ద్వారా అభివృద్ధి చెందిన దాంట్లో మా పిల్లలు సైతం బాగుపడాలి అన్న ఒక ఆశ, ఆకాంక్షను గుర్తించమంటున్నాం. సార్, ఇక్కడ మాకు ఒక్క సెంటు భూమి లేదు, ఒక్క ఇల్లు కూడా లేదు. కానీ అనంతపురం జిల్లాలో పుట్టిన మా పిల్లలకు, చదువుకుంటున్న విద్యార్థులకు ఉద్యోగావకాశాలు లేకుండా చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి అవకాశం లేదనే విషయాన్ని చెబుతున్నాను. మా పోరాటం అందుకోసమే. ప్రత్యామ్నాయాలు చూపకుండా మా అవకాశాల్ని దెబ్బతీసే హక్కు ఈ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు లేదనే విషయాన్ని స్పష్టం చేయదలచుకున్నాను.

విడిపోయి కలిసి ఉందామంటున్నారు. బరంపురంతో విడిపోయాము కానీ కలిసి ఉంటున్నామా? ఇవన్నీ సాధ్యం కాని మాటలు వద్దు సార్. లబ్ధి పొందిన మీరు ఎన్ని మాటలైనా మాట్లాడవచ్చు. కడుపు మండిన మా బాధను అర్థం చేసుకోమంటున్నాము. ఇవాళ హైదరాబాద్ బిర్యానీ గురించి మేము మాట్లాడటం లేదు. మా బిర్యానీలు పేద బిర్యానీలో ఏమో నాకు తెలియదు. కానీ మా పోరాటమంతా మా రాగిముద్దను కూడా మీరు లాక్కోవద్దని.

(ఈ సందర్భంలో సీమాంధ్ర టిడిపి సభ్యులు బల్లలు చరచారు)

సార్, ఖచ్చితంగా ఇది మా రాగిముద్దను నిలుపుకోవడానికి జరుగుతున్న పోరాటం. అది కూడా మానోటికి దక్కదనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. సార్, 57 సంవత్సరాల పాలనలో నీళ్లల్లోనూ, నిధుల్లోనూ, నియామకాల్లోనూ నిర్ద్వందంగా తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందని రిటైర్డ్ సుప్రీంకోర్టు జస్టిస్ నేతృత్వంలో వేసిన శ్రీకృష్ణ కమిటీ తేల్చి చెప్పిన తరువాత ఇంకా అభూత కల్పనలతో, అసత్య ప్రచారంతో ముందుకు వెళ్లడం మంచిది కాదని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను. సార్, ఇవేళ....

(శ్రీ టి.హరీష్‌రావుచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వినండి. Let him complete.

శ్రీ పి.కేశవ్: సార్, పదే పదే హరీష్‌రావు గారు ఇంటరప్ట్ చేస్తున్నారు. నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. నేను గంభీరమైన ఉపన్యాసాలో, అవాస్తవాలో చెప్పడం లేదు. నా నుంచి అబద్ధాలు చెప్పించ లేరు, మా హరీష్‌రావు గారి నుంచి నిజాలు చెప్పించలేరు సార్. ఇది వాస్తవం.

(ఈ సందర్భంలో శ్రీ టి.హరీష్‌రావు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

Sir, I am not yielding.

MR.SPEAKER: I will give you. Please sit down.

శ్రీ పి.కేశవ్ః సార్, ఆర్టికల్ 3 గురించి పదే పదే ప్రస్తావన జరుగుతోంది.

MR.SPEAKER: Keshav garu, you have only 5 minutes time. You must conclude.

SRI P.KESHAV: Sir, I need at least half an hour time.

శ్రీ కె.మధుసూదన్ గుప్తా (మైకు లేకుండా)ః సార్ కేశవ్ గార్ని మాట్లాడనీయండి.

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి.

శ్రీ పి.కేశవ్ః సార్, ఆర్టికల్ 3 ఏమి చెబుతోంది? పదే పదే ప్రస్తావన చేస్తున్నారు. ఇవేళ ఆర్టికల్ 3 ప్రకారం నిర్ద్వంద్వంగా కేంద్రానికి అధికారం ఉందని ప్రచారం చేసుకుంటున్నప్పుడు భారత దేశంలో రాష్ట్రాల ఏర్పాటు గురించి సమీక్ష చేయవలసిన అవసరం ఉంది. అసలు ఆర్టికల్-3 లో ఏముంది అన్న వాస్తవాన్ని ప్రజలకు తెలియచెప్పాల్సిన బాధ్యత ఈ సభకుంది. రాష్ట్రం మొత్తం ఈ సభ వైపు చూస్తున్నప్పుడు ఇందులో నిజాలు చెప్పాల్సిన ఆవశ్యకత మాకుంది. సార్, భారతదేశం ఏర్పడినప్పుడు ఇంత వరకూ రాష్ట్రాల ఏర్పాటు ఏ విధంగా జరిగిందో చూద్దాం. మొదటి ఎస్ఆర్సీ (రాష్ట్రాల పునర్విభజన కమీషన్) రికమెండ్ చేసిన దాని ప్రకారం భారత దేశం మొత్తం మీద ఏర్పడిన మొదటి రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తమిళనాడు నుంచి ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రం మాత్రమే. 1913 నుంచి పోరాటం జరిగితే 1952 సంవత్సరానికి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి ఆత్మత్యాగం తరువాత కేంద్రం కళ్లు తెరచింది. అప్పుడు కూడా రాత్రికి రాత్రే నిర్ణయం తీసుకోలేదు. మొట్ట మొదట "దార్ కమీషన్" వేశారు. "దార్ కమీషన్" నిర్ణయంతో సంతృప్తి చెందని పరిస్థితుల్లో జెవిపి కమిటీ వేసారు. జెవిపి అంటే జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్యలతో కాంగ్రెస్ పార్టీ అంతర్గత కమిటీ వేసుకుంది. వాళ్లు నిర్ణయం తీసుకున్న తరువాత పార్టీషన్ కమిటీని తమిళనాడు ముఖ్యమంత్రి నేతృత్వంలో వేశారు. ఆ తరువాత జస్టిస్ వాంఛూ కమిటీ వేశారు. ఇంత సుదీర్ఘమైన ప్రక్రియ జరిగిన తరువాత, 30 సంవత్సరాల పోరాటం తరువాత, మూడు కమిటీల తరువాత ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. తరువాత భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడాలని నిర్ణయం తీసుకున్న తరువాత తెలంగాణ-ఆంధ్ర మెర్జ్ అవ్వాలని మొదటి ఎస్ఆర్సీ రికమెండ్ చేసిన తరువాత ఈ ఆంధ్ర శాసన సభలో తీర్మానం చేయబడింది. తెలంగాణ శాసన సభలో మెజారిటీ సభ్యులు తాము అనుకూలమని వ్యక్తపరచిన తరువాత మాత్రమే ఈ విలీనం జరిగింది. కేరళ, మైసూర్, బాంబే, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, అస్సాం, బీహార్, లక్షద్వీప్ రాష్ట్రాల విషయంలో ఫజల్ అలీ కమీషన్ వేసిన తరువాతనే నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

పంజాబ్, హర్యానా, చండీగడ్ పదే పదే ప్రస్తావించబడుతున్న రాష్ట్రం. దీనిమీద కూడా ఏదో రాత్రికి రాత్రి రాష్ట్రపతి పాలన పెట్టి పొద్దున్నే నిర్ణయాలు తీసుకోలేదు. ఆ రాష్ట్ర శాసన సభలో తీర్మానం ఆమోదం పొందదని తెలుసుకున్న తరువాత, ఆ పరిస్థితులు లేవన్న తరువాతనే రాష్ట్రపతి పాలన పెట్టి కేంద్ర పార్లమెంటు అధికారాలను స్వీకరించింది. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆ పార్లమెంటు స్పీకర్ గారి నేతృత్వంలోనే కమిటీ ఏర్పడింది.

మ.12.10 KMN/ASV

ఆరు నెలల నుంచి, ఎనిమిది నెలల పాటు వాళ్లు స్టడీ చేసిన తరువాత, వాళ్లు రికమెండ్ చేసిన తరువాత, మళ్లీ జె.సి.షా కమీషన్ వేయడం జరిగింది. ఆ తరువాతనే నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడ మాత్రం రాత్రికి రాత్రే నిర్ణయాలు జరిగాయి. ఈ రాష్ట్ర భవిష్యత్తు, లక్షలాది మంది భవిష్యత్తుని...

MR.SPEAKER: You cannot go on like this. Other Members also have to speak.

శ్రీ పి. కేశవ్: మా పార్టీకున్నటువంటి సమయాన్ని వినియోగించుకుంటున్నాము సార్. దయచేసి మీరు సమయమివ్వాలి.

MR.SPEAKER: Everybody would like to speak. I have given you more than one and half an hour.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ఉత్తరాంచల్, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్ మొన్నటికి మొన్న క్రొత్తగా ఏర్పడినటువంటి మూడు రాష్ట్రాలు. ఈ మూడు రాష్ట్రాల ఏర్పాటుకి ఆయా శాసన సభలు ఏకగ్రీవ తీర్మానం చేశాయి. మా రాష్ట్రాల విభజన కోరుకుంటున్నాము అని ఏకాభిప్రాయం వచ్చిన తరువాతనే విభజన నిర్ణయం జరిగింది. బీహార్ రాష్ట్రంలో మాత్రం మొదటిసారి ఆ తీర్మానంపై ఏకాభిప్రాయం రాలేదు. బిల్లుని తిప్పి పంపించడం జరిగింది. ఏ లల్లూ ప్రసాద్ యాదవ్ గారైతే – over my dead body బీహార్ విభజన జరగాలని అన్నారో, వారిని అటల్ బిహారీ వాజ్‌పాయ్ గారు కన్విన్స్ చేసిన తరువాత, తన నిర్ణయాన్ని మార్చుకున్న తరువాత, ఆ శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేసిన తరువాతనే అక్కడ రాష్ట్ర విభజన సాధ్యమైంది.

అధ్యక్షా, పదే పదే మిత్రులు చెబుతున్నారు. ఈ శాసన సభ బిల్లును తిరస్కరించినా మాకు బాధ లేదు, ఓడించినా మాకు బాధ లేదని చెబుతున్నారు. అంతున్నప్పుడు, మా బాధని చెప్పుకునేటువంటి ప్రయత్నాన్ని ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు(మైకులేకుండా): వాస్తవాలు చెప్పమనండి సార్..

శ్రీ పి. కేశవ్ః తీర్మానాలు పెట్టడానికి ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అడుగుతున్నాను. ఓటింగ్ జరపడానికి ఎందుకు మీరు వ్యతిరేకిస్తున్నారు, భయపడుతున్నారని ప్రశ్నిస్తున్నాను. ఒకవేళ రాజ్యాంగంలో అటువంటి అవకాశమే లేనప్పుడు, మీరేం చేసుకున్నా మేం విభజన చేయగలమనేటటువంటి కేంద్ర ప్రభుత్వానికి, మా పార్లమెంటుకు అటువంటి అధికారాలున్నాయని గనుక మీరు భావిస్తుంటే, మీరు ఓటింగ్ జరపడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నిస్తున్నాను. అధ్యక్షా, ఈ భారత ప్రభుత్వం అట్లా చేయజాలదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై వేసినటువంటి సర్కారియా కమీషన్ ఏం చెప్పింది? It is noteworthy that these legislations (creating new States) were passed either with the consent of the State Assembly or on the recommendations of a Commission or a Committee set up for this purpose." కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద వేసినటువంటి సర్కారియా కమీషన్ చెప్పినటువంటి మాటలు ఇవి.

అటు తరువాత, కేంద్ర రాష్ట్ర సంబంధాల మీద జస్టిస్ పూంఛ్‌గారిచే 2010 లో ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ ఏం చెప్పింది సార్? Justice Poonchi Committee in the year 2010 observed that – "in practice it is rarely possible for the Parliament to ignore the views of the States. The Central Government cannot concede to the demands of regional groups or communities for a separate state, unless such proposal is received from the State in which these groups are currently located." ఆ రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయం కోరకుండా, రాష్ట్ర విభజన విషయంలో కేంద్రం నిర్ణయం తీసుకోజాలదు అని పూంఛ్ కమీషన్ స్పష్టం చేసింది.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డిః (మైకు లేకుండా) అధ్యక్షా, వారు చెప్పే దాంట్లో రిలవెన్సీ ఉందా?

MR.SPEAKER: I will ask him to conclude. Keshav garu, you have to conclude. Please conclude.

శ్రీ పి. కేశవ్ః రిలవెంట్ ఇష్యూసే చెబుతున్నాను సార్. విదర్భ గురించి మాట్లాడుతూ, ఎల్.కె. అద్వానీ గారు, as a Union Home Minister, he made a Statement in the Parliament. విదర్భను మహారాష్ట్ర నుండి వేరు చేయమని మొదటి ఎస్సార్సీలో రికమెండ్ చేయడం జరిగింది. "During the year 1953-1954, a State Reorganization Commission was constituted and Indian States were reorganized on linguistic basis. Therefore, it will be in the fitness of things if another States Reorganization Commission is constituted today. There have been different demands from different States as well as different regions. The people of Vidharbha have raised a particular demand which was opposed by the people of rest of Maharastra. Therefore, we have taken the line that we cannot accept the demand for a particular region, only due weightage is given to it by passing a resolution to that effect in the State Legislative Assembly. It does not mean that we will concede to everything passed by the State

Legislative Assembly but with regard to the creation of State Assembly, a resolution signifies general consensus." ఇది అద్వానీ గారు చెప్పినటువంటిది సార్. తరువాత, ఫ్రాంచ్ కమీషన్ నివేదికల్లో ఈ మూడు రాష్ట్రాల్లో ఏం జరిగిందనేది చాలా స్పష్టంగా చెప్పిన సందర్భముంది. ఇక..

MR.SPEAKER: Keshav garu.. you need to conclude your speech. It is already 2 hours.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, భారత రాష్ట్రపతి గారు అడిగినటువంటి అభిప్రాయాలను వెలిబుచ్చే క్రమంలో Legislative Practices గురించి వారికి చెప్పాలని కాదు. ఇక్కడున్నటువంటి ప్రజానీకం ఇవన్నీ మిమ్మల్ని డిమాండ్ చేస్తోంది. ఈ భారత దేశంలో మేం కూడా అంతర్భాగమైనప్పుడు, భారతదేశంలో అన్ని రాష్ట్రాలకు విభజన విషయంలో ఏ రకమైన విధానాలు అవలంభించారో, అదే రకమైన విధానాలు ఇక్కడ కూడా అవలంభించాల్సిన ఆవశ్యకత ఉందని భారత రాష్ట్రపతిని డిమాండ్ చేస్తున్నాను.

(ఈ సందర్భంలో తె.దే.పా. సభ్యులు కొందరు బల్లలు చరిచారు)

దానికి సాక్ష్యాధారాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నాము. ఇది తప్పకుండా భారత రాష్ట్రపతికి కల్లవుట్ చేసి పంపించాల్సినటువంటి అంశం. మేం భారతీయులం కాదా? ఈ భారత దేశంలో మా వాణిని వినిపించేటటు వంటి హక్కు మాకు లేదా? లేక మేమేమైనా రెండవ తరగతి పౌరులమా? అని ప్రశ్నించదలుచుకున్నాము. ఎందుకు మాపై ఈ వివక్ష? భారతదేశంలో ఇన్ని రాష్ట్రాల ఏర్పాటుకు ఒక ఎస్ఆర్సి కమీషన్, ఒక కమిటీ ఏర్పాటైనప్పుడు, ఒక్క ఆంధ్ర రాష్ట్ర విభజన మాత్రం ఎందుకు ఏకపక్షంగా కేంద్రం నిర్ణయం ప్రకారం జరగాలి? కాబట్టి ఇది సాధ్యం కాదు. భారతదేశ విచ్ఛిన్నానికి ఇది నాంది అని స్పష్టం చేయదల్చుకున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: (మైకు లేకుండా) దేశ సమగ్రతనే ప్రశ్నిస్తే ఎట్లా సార్?...

శ్రీ పి. కేశవ్: ఎస్.. దీన్ని దేశ సమగ్రతకు నష్టం కలిగే చర్యగా నేను భావిస్తున్నాను. I have every right to express these words.

శ్రీ టి. హరీష్ రావు: (మైకు లేకుండా) ఏంటి సార్ ఇది. దేశ సమగ్రతనే ప్రశ్నిస్తున్నారు...

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, భారత దేశంలో ఇప్పటికే ఎస్ఆర్సి మీద ఆధారపడి తీసుకోవాల్సిన నిర్ణయాలున్నాయి. ఇప్పటికే విదర్భ గురించి రికమెండ్ చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోవడం లేదు. మాయావతి గారు ఉత్తర్ప్రదేశ్ను 4 రాష్ట్రాలుగా విభజన చేయమని పార్లమెంటుకు తీర్మానం పంపిస్తే, దాని మీద నిద్రపోతారు. ఈ రాష్ట్ర శాసన సభ ఎస్సీల వర్గీకరణ చేయమంటే దాని మీద నిద్రపోతారు. అలాంటిది, తీర్మానం లేకుండా చేయకూడనటువంటి పనికి కేంద్రం ఇవాళ తలపెడితే ఖచ్చితంగా మా హక్కుల కోసం మేం పోరాడతాం. పార్లమెంటు సుప్రీం కాదు. పార్లమెంటు క్రింద

రాష్ట్ర శాసన సభ పని చేయదు. భారత రాజ్యాంగం ప్రకారం సమాన హోదాలున్నాయనే విషయాన్ని సభ్యులకు గుర్తు చేస్తున్నాను. ఈ సందర్భంగా Himachal Pradesh Vs. Union of Inida అనే కేసులో భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును చదువుకోమంటున్నాను. భారత పార్లమెంటు ఏ రకంగా కూడా మనల్ని...

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డిః (మైకు లేకుండా) అధ్యక్షా, వారు చెప్పేదాంట్లో రిలవెన్సీ ఉందా?

MR.SPEAKER: When the Chair has allowed you sufficient time, you must also cooperate. There are Members who want to speak. You cannot take away all the time. Please regulate your time and conclude your speech.

శ్రీ పి. కేశవ్ః అధ్యక్షా, భారత పార్లమెంటుకు ఆ రకమైన అధికారాలు లేవనే వాదన మేం వినిపించాల్సిన అవసరముందని చెబుతున్నాను. సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి అనేక తీర్మానాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇక ఏ రకంగా ఈ బిల్లు ప్రవేశపెట్టబడిందనే తీరును గురించి చెప్పాలి. Tabled Item. ఇవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్రపతి గారు గానీ చదువుకోవాలి. ఇవాళ Hand Book on Cabinet Secretariat అనే పుస్తకంలో Cabinet note can be tabled only to meet a situation of extreme urgency, unforeseen and contingent అని ఉంది. అయినా కూడా రూల్-12 ఏం చెబుతోంది? Even in such situation, the process of examination and inter-ministerial consultations.. ఇలాంటి 12 నిబంధనల్ని ఉల్లంఘన చేసి తెలంగాణా బిల్లును టేబుల్ చేశారు. ఆ రోజున కేబినెట్ మీటింగ్‌లో తెలంగాణా బిల్లును ప్రవేశపెట్టినప్పుడు, కేబినెట్ మంత్రులు దీని మీద అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కేబినెట్‌లో టేబుల్డ్ ఐటంగా ప్రవేశపెట్టినప్పుడు, మేం కూడా చూడాలన్నాము. భారత రాజ్యాంగం ఏం చెబుతోంది సార్? కేబినెట్ ఎట్లాంటి నిర్ణయాన్ని తీసుకోవాలని చెబుతోంది? Total application of mind ఉండాలని చెబుతుంది. తీసుకున్న ప్రతి నిర్ణయానికి ఒక ప్రాతిపదిక ఉండాలని భారత రాజ్యాంగం చెప్పింది. అలాంటిది టేబుల్ ఐటంగా వస్తే, application of mind అనేది ఎక్కడుంది సార్? అందువల్ల అజెండాలో పెడితే దాన్ని చదువుకునే అవకాశముంటుంది.

అధ్యక్షా, 11 మినిస్ట్రీలకు సంబంధించిన ఒపీనియన్ తీసుకోకుండా, క్యాబినెట్ మంత్రులకు చదువుకునే అవకాశం కల్పించకుండా అరగంట ప్రవేశపెట్టి, కనీసం ఒక గంట గడువివ్వమని అడిగితే కూడా కుదరదు అన్నటువంటి పరిస్థితిలో.. పక్క రాష్ట్రాల్లో ఉన్న మంత్రులు చెబితే తలొగ్గితే... ఇవాళ గొంతులు కోయబడుతుంటే ఎట్లా మేం మౌనంగా ఉండాలని అడుగుతున్నాం సార్. ఖచ్చితంగా ఈ బిల్లు తయారు చేయబడినప్పటి నుండి, సభలో ప్రవేశపెట్టినంత వరకు రాజ్యాంగ ఉల్లంఘనలు అడుగడుగునా జరిగాయి. కాబట్టి, ఇది ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఆమోదయోగ్యం కాదనేటటువంటిది స్పష్టం చేయదల్చుకున్నాం. భారత రాష్ట్రపతి గారి దృష్టిని దీని మీదకు ఆకర్షించదలుచుకున్నాం. ఈ రకంగా అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం లేదనే విషయాన్ని స్పష్టం చేయదల్చుకున్నాం.

అధ్యక్షా, ఏం చేసినా కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ లా అండ్ జస్టిస్‌ని కూడా ఇన్వాల్వ్ చేయాలి. అలా చేయలేదు. ప్లానింగ్ కమీషన్‌ని ఇన్వాల్వ్ చేయాలి. అదీ చేయలేదు సార్. ఆ బిల్లుకు ఆబ్జెక్ట్సు ఉండాలి. అవి ఉండవు. ఆ బిల్లుకు సంబంధించిన ఆర్థిక పరిస్థితులు చెప్పాలి. అవీ ఉండవు. అప్లికేషన్ ఆఫ్ మైండ్ లేకుండా, రేషనల్ లేకుండా.. ఏ రకమైన రేషనల్ చెబుతారు సార్? ఇవాళ సెంటిమెంటు ఉన్నదనేది ఒక రేషనల్‌గా చెబుతారా? లేకపోతే సీడబ్ల్యూసీ మ్యానిఫెస్టోలో పెట్టిందనేది రేషనలా? వాటిని కారణాలుగా కేంద్రం చెప్పజాలదు సార్. భారత రాజ్యాంగం ప్రకారం ఒక సైంటిఫిక్ ప్రాతిపదికని వినిపించాల్సిన బాధ్యత ఈ కేంద్ర ప్రభుత్వానికి ఉంది కాబట్టి, సమాధానం చెప్పి తీరాలని ఈ రకంగా స్పష్టంగా చేస్తున్నాము. పదే పదే మిత్రులు చెబుతున్నారు. అంబేద్కర్ గారు చెప్పారనేటటువంటిది. ఏం చెప్పారు సార్ ఆయన?

మ.12.20 MAR/BVR

అంబేద్కర్ గారు ఏమి చెప్పారు సార్? ఆయన కన్సల్టేషన్ మీద స్పష్టంగా Any division has to start from the Legislative Assembly అని debate లో స్పష్టం చేశారు. మేము అది కోరలేదు. ఈ రాష్ట్ర విభజన గురించి కాన్స్టిట్యుయెన్సి డిబేట్స్‌లో చాలా స్పష్టంగా వారు చెప్పారు. I have the least doubt about the method of consultation which the President will adopt, which we have to ask either the Prime Minister or the Governor, to table a resolution, which may be discussed in the particular State Legislature, which may be affected, so that ultimately, the initiation will be by the local Legislative Assembly and not by the Parliament at all.

పార్లమెంటులో ఇనీషియేషన్ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదు. అన్ని అమెండ్‌మెంట్ల తర్వాతే నేను చెబుతున్నాను అందులో ఎటువంటి సందేహం అవసరం లేదు. ఇంత నిర్ద్వందంగా మన రాజ్యాంగం, రాజ్యాంగం తర్వాత వచ్చిన కమీషన్లు కమిటీలు చెబుతుంటే, సర్కారియా కమీషన్ గానీ జస్టీస్ పూంఛ్ కమీషన్ గానీ, ఏకపక్షంగా చేసుకుంటూ పోవడం సరైంది కాదు అన్న విషయాన్ని చెబుతున్నాయి. ఈ విధంగా చేసుకుంటూ పోతే భారత దేశంలో ఎన్ని డిమాండ్లు ఉన్నాయి? దాదాపు 22 రాష్ట్రాలకు సంబంధించిన డిమాండ్లు ఉన్నాయి. వీటన్నింటికీ సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తుంది.

MR.SPEAKER: That is enough. We must learn to be reasonable.

SRI P.KESHAV: I am concluding.

MR.SPEAKER: That is enough. The Chair has given you enough time as such please conclude.

శ్రీ పయ్యావుల కేశవ్ : అధ్యక్షా, భారత రాష్ట్రపతి గారు ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ వ్యూస్ అడిగారు. తెలుగుదేశం పార్టీ తరఫున ప్రధానమైన వ్యూస్ వినిపించే ప్రయత్నం చేశాము. నిన్న శైలజానాథ్ గారు మాట్లాడారు. వారికి రెండ్రోజులు మాట్లాడే అవకాశం వచ్చింది. వారికి ఆరు గంటలు మాట్లాడే అవకాశం వచ్చింది. అందులో సగమైనా మాకు ఆవకాశం ఇవ్వాల్సిన బాధ్యత తమరి మీద ఉంది. తప్పకుండా కంక్లూడ్ చేస్తాను సార్.

MR.SPEAKER: I have to regulate the proceedings. It is not fair on the part of the Members to go on speak like this. Please conclude as I have to accommodate other members.

SRI P.KESHAV: Agreed sir, only a few minutes. నేను కేవలం రిక్వెస్ట్ చేస్తున్నాను సార్. ఇక బిల్లులో ఉన్న లోపాల గురించి సుధీర్ఘంగా చెప్పాల్సిన అవసరం ఉంది. అయిదు నిమిషాల్లో కంక్లూడ్ చేస్తాను.

MR.SPEAKER: I have been appealing you several times to conclude.

శ్రీ పయ్యావుల కేశవ్ : కంక్లూడ్ చేస్తున్నాను సార్. ఇండిపెండెంట్‌గా బిహేవ్ చేయమని గవర్నర్ గారికి విశేషమైన అధికారాలను కల్పించారు. భారత రాజ్యాంగం అటువంటి అధికారాన్ని గవర్నర్‌కి ఇచ్చిందా అని ప్రశ్నిస్తున్నాను. మౌలిక స్వరూపానికి బిన్నంగా గవర్నర్ గారికి ఆ రకమైన సొంత నిర్ణయాలను చేసే అధికారాన్ని కట్టబెట్టే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారనేది ఈ శాసనసభ ద్వారా ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. గవర్నర్ కేవలం క్యాబినెట్ చెప్పినట్లు నడవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. హైదరాబాద్‌లో ఉన్న ప్రజలకు రక్షణను కల్పించడానికి గవర్నర్. ఏ రకంగా రక్షణ కల్పించదల్చుకున్నారు? ఈ రాష్ట్రంలో క్రొత్తగా ఉమ్మడి రాజధాని అనే అంశాన్ని తెర మీదకు తెచ్చారు. ఏ రకంగా ఉమ్మడి రాజధానిని పెడతారు? మన అసెంబ్లీని తీసుకెళ్లి బెంగుళూరులో నడుపుకుంటే అది సమర్థనీయం అవుతుందా? భారత ప్రభుత్వానికి ఉన్న సార్వభౌమాధికారం మనకు ఉంటుందా? మీరు ఇచ్చే ఆదేశాలు రేప్పొద్దున చెల్లుబాటు అవుతాయా? ఏ రకంగా దీనిని సమర్థించుకుంటారనేది మేము అడుగుతున్నాము.

ఇక జల వివాదాల గురించి ఆలోచిస్తే, ఎన్నో ప్రాజెక్టులను మనం కట్టుకున్నాం, ఇన్ని ప్రాజెక్టులను కట్టుకున్నప్పుడు ఒక్క దానికి కూడా నీటి కేటాయింపులు లేనప్పుడు ఏ రకంగా ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ మనం నడపాలనుకొంటున్నాం? ఇందాక మహబూబ్ నగర్ ప్రాంతానికి చెందిన మిత్రులు అన్నారు నీటి కేటాయింపులు లేవని. రాయలసీమలో ఉన్న మా ప్రాజెక్టులకు కూడా నీటి కేటాయింపులు లేవు. గోదావరిలో నీరు వేస్ట్‌గా పోతోంది. దానిని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ సాధ్యపడేది కేవలం ఉమ్మడి రాష్ట్రంలోనే అనే విషయాన్ని గుర్తు చేస్తూ, నీటి అవసరాల నేపథ్యంలో ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధి నేపథ్యంలో మనం కలిసి ఉండాల్సిన అవసరం ఉంది. విద్యుత్ అవసరాల నేపథ్యంలో కూడా మనం కలిసి ఉండాల్సిన అవసరం ఉంది. తెలుగు జాతి ప్రభావాన్ని కోల్పోతే ఢిల్లీ మెడలు వంచలేము. జాతీయ స్థాయిలో

నేషనల్ ఫ్రంట్ మరియు యునైటెడ్ ఫ్రంట్ అనే రెండు ప్రత్యామ్నాయాలను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేయగలిగాము కాబట్టి వాటాలను సాధించుకోగలుగుతున్నాం.

రేపు రెండు రాష్ట్రాలుగా విడిపోతే అస్థిత్వాన్ని కోల్పోతామనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. విద్య విషయంలో వైద్యం విషయంలో ఉపాధి విషయంలో జీవిత ప్రమాణాలను మెరుగుపరుచుకునే విషయంలో ఖచ్చితంగా మనం ఇబ్బందులు పడతామన్న విషయాన్ని గుర్తు చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారిని ఈ సభానాయకుడిగా ఈ రాష్ట్ర శాసన సభలో ఈ బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానాన్ని ప్రవేశ పెట్టాల్సిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను.

తెలంగాణా మిత్రులందరినీ నేను కోరేదేమంటే మనం విడిపోతే పడిపోతాం, చెడిపోతాం దయచేసి ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, విడిపోయి నష్టపోయిన వారిగా మేము చెబుతున్నాం. పునారాలోచించుకోమని తెలంగాణా మిత్రులను కోరుతున్నాను. ఇక్కడ ఉన్న నాయకులను కూడా తప్పుడు ప్రచారాలను చేయొద్దని కోరుతూ మా అభిప్రాయాలను రాతపూర్వకంగా అఫిడవిట్ రూపంలో తయారు చేసి తెలుగుదేశం పార్టీ సీమాంధ్ర ప్రాంతానికి చెందిన శాసన సభ్యులందరం కూడా మా అభిప్రాయాన్ని తమరి ద్వారా భారత రాష్ట్రపతికి పంపించే ప్రయత్నం చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండి.

శ్రీ పయ్యావుల కేశవ్ : ఈ రోజున మా అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ తమరికి సమర్పిస్తున్నాం. దయచేసి భారత రాష్ట్రపతి గారికి పంపించండి. తెలంగాణా మిత్రులకు ముఖ్యమంత్రి పదవే ఇబ్బంది అనుకుంటే సమైక్య రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవిని తెలంగాణా మిత్రులనే తీసుకోమని కోరుతున్నాం. బిల్లులో జరిగిన లోపాలను నష్టాలను ఈ శాసనసభకు రాతపూర్వకంగా ఇవ్వాలనుకున్నాం. మరో రెండు గంటలు మాట్లాడే పరిస్థితి లేదు కాబట్టి తమరికి రాతపూర్వకంగా అందిస్తాం. వాటిని భారత రాష్ట్రపతి గారికి పంపించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ సెలవుతీసుకొంటున్నాను. జై సమైక్యాంధ్రా..

(ఈ దశలో టిడిపి సీమాంధ్ర ప్రాంత సభ్యులు జై సమైక్యాంధ్రా జై జై సమైక్యాంధ్రా అంటూ నినాదాలను చేస్తూ అఫిడవిట్లను శాసనసభ సచివాలయం సెక్రటరీ గారికి అందజేశారు)

మ.12.30 KV/BVR

MR.SPEAKER: Please ask your Members to sit down.

(టి.డి.పి సభ్యులు "జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డిః (మైకు లేకుండా)ః అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

MR.SPEAKER: Please ask your Members to sit down. Let the House come to an order. Please go back to your seats. Yes, Gandra Venkata Ramana Reddy Garu.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి (ప్రభుత్వ ప్రధాన సచేతక్)ః అధ్యక్షా, మిత్రులు కేశవ్ గారు చాలా సుధీర్ఘంగా మాట్లాడారు. కానీ అఫిడవిట్‌లు సమర్పించడమనేది కొత్త సంప్రదాయాలకు అవకాశం ఇచ్చే విధంగా ఉన్నది. బి.ఏ.సి.లో నిర్ణయం తీసుకున్నప్పుడు అన్ని పార్టీలకు చెందిన సభ్యులు ఉన్నారు. వ్రాతపూర్వకంగా స్పీచ్ ఇవ్వడానికి మాత్రమే మీరు అవకాశమిచ్చారు. ఇది చట్టాలు తయారుచేసే శాసనసభ. అఫిడవిట్లు కేవలం కోర్టులలోనే సమర్పిస్తారు కానీ శాసనసభలో మాత్రం కాదు. అఫిడవిట్లు శాసనసభలో ఇవ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అభిప్రాయపడుతున్నాను. దయచేసి అఫిడవిట్లన్నింటినీ తిరిగి వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాను. అఫిడవిట్లు సమర్పించడం మంచి పద్ధతి కాదు. ఇది భారతదేశంలో ఈ రాష్ట్రం అవలంబించిన విధానం. అందరు కూడా చాలా జాగ్రత్తగా చూస్తారు కాబట్టి కొత్త సంప్రదాయాలకు అవకాశమివ్వకుండా ఉండాలని మీ ద్వారా కోరుతున్నాను. దయచేసి ఆ విషయమై మీరు రూలింగ్ ఇవ్వాలి.

MR.SPEAKER. I will examine on that. Leave it at that.

శ్రీ టి. హరీశ్‌రావుః (మైకు లేకుండా)ః అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్ః తరవాత మీ పార్టీ సభ్యులకు అవకాశమిచ్చినప్పుడు మాట్లాడండి.

శ్రీ టి. హరీశ్‌రావుః (మైకు లేకుండా)ః అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

MR.SPEAKER: Yes, Harish Rao Garu.

శ్రీ టి. హరీశ్‌రావుః అధ్యక్షా, కేశవ్ గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండాలనే ప్రయత్నం చేశారు. అదే కేశవ్ గారు చెబుతున్నట్లు రాయలసీమలోని కర్నూల్, అనంతపూర్ జిల్లాల నుంచి దాదాపు 1530 గ్రామాలు మేం తెలంగాణతోనే ఉంటామని లేఖలు రాశారు. కేశవ్ గారి నియోజకవర్గంలోని గ్రామాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖలు రాశారు. అంటే తెలంగాణతో మీకు కలిసుండే అవకాశముంటే మీరు మాట్లాడిందంతా తప్పు, తెలంగాణతో కలిసుండటానికి అవకాశం లేదంటే అసలు రాష్ట్ర విభజనే వద్దు, రాష్ట్రం సమైక్యంగానే ఉండాలనే రెండు నాలుకల ధోరణిని కేశవ్ గారు చెప్పడం చూస్తుంటే ఏది నిజం, ఏది అబద్ధమని నేను అడుగుతున్నాను. కేవశ్‌గారు మాట్లాడుతూ అన్నీ నిజాలే చెబుతానన్నారు.

రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ఎన్.టి.రామారావు గారు తెలంగాణ ప్రజల కోసమే ప్రవేశపెట్టారన్నారు. ఆ బియ్యాన్ని రూ.5.25 పైసలకు పెంచింది మీ నాయకుడు చంద్రబాబునాయుడు గారు కాదా అని అడుగుతున్నాను. అదే విధంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతుల కోసం కేవలం రూ.50కే హార్స్‌పవర్ కరెంటును ఇచ్చారని చెప్పారు. ఆ రూ.50ని పెంచి, పెంచిన చార్జీలను తగ్గించమంటే రైతులను గుర్రాలతో తొక్కించి కాల్చి చంపించింది కూడా మీ నాయకుడే కదా? అదే విధంగా 610 జి.ఓ.ను ఎన్.టి.రామారావు గారు తెచ్చారని అన్నారు. 610 జి.ఓను అమలు చేయకుండా గిర్‌గ్లానీ కమిషన్‌కు ఎక్స్‌టెన్షన్ మీద ఎక్స్‌టెన్షన్లిచ్చి ఆ 610 జి.ఓ అమలు కాకుండా చేసింది కూడా మీ నాయకుడే కదా? కేశవ్ గారు వాస్తవాలు చెబితే మాకు అభ్యంతరం లేదు. తెలంగాణ ఉద్యమం కేవలం ముఖ్యమంత్రి పదవి కోసం మాత్రం కాదు. నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష కోసం జరుగుతున్న పోరాటం. 1200 మంది ఉద్యమకారులు అమరులయ్యారనే విషయం కేశవ్‌గారు గుర్తుంచుకోవాలి. దయచేసి తెలంగాణ ఉద్యమాన్ని ఒక వ్యక్తి కోసమో, ఒక పదవి కోసమో ముడిపెట్టడం మానేయాలని మేం సహృదయంగా కేశవ్ గారిని కోరుతున్నాము. మీరు కర్నూల్ రాజధానిని త్యాగం చేశామన్నారు. మీ కర్నూల్‌ను రాజధానిగా చేసుకోండి. మీరూ అభివృద్ధి చెందండి. మీకేం కావాలో కోరుకోండి. ఒక తెలుగువాడిగా మేం మీ అభివృద్ధిని కాంక్షిస్తాం తప్ప నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అడ్డం రావద్దని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించాలని మీ ద్వారా కేశవ్ గారిని కోరుతున్నాను.

MR.SPEAKER: Yes, Yendala Lakshminarayana Garu.

శ్రీ యెండల లక్ష్మీనారాయణః అధ్యక్షా, ఇందాక కేశవ్ గారు మాట్లాడేటప్పుడు చరిత్రకు సంబంధించిన విషయాలు చర్చకు వచ్చాయి. ఆ విషయంలో శాసనసభా వ్యవహారాల మంత్రిగారు నిజాం పరిపాలన, వారి అరాచకాల గురించి ప్రస్తావన తెచ్చారు. దాని తరువాత గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ నిజాం గొప్ప వ్యక్తి, గర్వకారణం అని చెప్పారు. ఆరోజు నిజాం అరాచకానికి వ్యతిరేకంగా నర్సింహులు గారు అన్నట్లుగా తన రాజరికంలో ఉన్న ప్రజలచేత బతుకమ్మలు ఆడించినటువంటి చరిత్ర కలిగి ఉన్నది. ఒక తుపాకీ సామర్థ్యాన్ని పరిశీలించడం కోసం భైరానుపల్లి గ్రామంలో 86 మందిని లైన్‌లో నిలబెట్టి ఒక్క గుండుతో చంపిన చరిత్ర కలిగినవారు. జలియన్‌వాలాబాగ్ ఉదంతం లాంటిదే పరకాల సంఘటన. అనేక మందిని ఊచకోత కోసిన ఉదంతం. ఈ వాస్తవాలను రాసిన ఉర్దూ పత్రిక ఎడిటర్ షోయబుల్లాఖాన్ అనే వ్యక్తిని కాచిగూడ చౌరస్తాలో నరికి చంపిన చరిత్ర కలిగిన వ్యక్తి నిజాం వ్యక్తి.

ఈ అరాచక కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ గారు భారత సైన్యాలను పోలీసు చర్య చేపట్టి ఇక్కడికి పంపి ఈ ప్రజలకు విముక్తి కలిగించారు. ఈ పోరాటాన్ని స్వతంత్ర్య పోరాటంగా మనం పరిగణిస్తున్నాం, స్వాతంత్ర్య సమరంగా మనం భావిస్తున్నాం. ఈ ప్రభుత్వం వారికి పెన్షన్‌లను కూడా అందజేస్తున్నది. ఆ విధమైన అరాచక

పరిపాలన కొనసాగించిన వ్యక్తి పరిపాలనా కాలాన్ని మంచిది అని చెప్పడం కరెక్ట్ కాదని నేను అభిప్రాయపడుతున్నాను. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని కూడా కోరుతున్నాను.

MR.SPEAKER: Yes, Rangareddy Garu.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగుడ)ః అధ్యక్షా, గత చరిత్ర గురించి ఇంతకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు అనేక విధాలుగా మాట్లాడారు. నిజాం నవాబు పరిపాలనలో కొన్ని చారిత్రాత్మక కట్టడాలైన భవనాలు, రోడ్లు, బ్రిడ్జిలు కట్టించి ఉండొచ్చు. అంత మాత్రాన ఆయన గొప్పవాడని చెప్పడం సరైంది కాదు.

అలా అనుకుంటే బ్రిటిష్ కాలంలో కూడా బ్రిటీష్ వారు అనేక కట్టడాలు కట్టించారు. అంతమాత్రాన బ్రిటిష్ వారు గొప్పవారని చెప్పలేం కదా! బ్రిటిష్ వారిని తరిమికొట్టి సీమాంధ్ర ప్రాంతంలో ఉండే ప్రజలందరూ కలిసి ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నిజాం నవాబును గద్దె దించిన తరవాత తెలంగాణ ప్రజలందరూ కలిసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఆ తరువాత ఆంధ్ర, తెలంగాణ నాయకులందరం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా ఆనాడు సాగిన వీరోచితమైన పోరాటంలో నాలుగైదు వేల వంది ప్రాణాలు అర్పించారు. ఆ నాలుగైదు వేల మంది ప్రాణాలు అర్పించే సందర్భంగా అప్పుడు దానికి నాయకత్వం వహించిన నాయకులకు కులాలు గాని, మతాలు గాని ప్రాంతాలు గాని ఏమీ లేవు. దోపిడీకి గురయ్యేవారి తరఫున నిలబడి త్యాగాలు చేశారు, పోరాటాలు నడిపించారు తప్ప ఇంకొకటి కాదు.

మ. 12.40 MMS/RSS/MM

అలాగే తెలంగాణ ప్రాంతంలో ముస్లీమ్ ప్రజలు కూడా తుపాకులను ఆయుధాలుగా చేత పట్టుకుని నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా దొరలు, భూస్వామ్యులు, జాగీర్దాలకు, పెత్తందార్లకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాటం చేసిన చరిత్ర ఉంది. అయితే కమ్యూనిస్టులు కోరుకున్నదేమిటంటే, ఆనాడు దున్నే వాడికే భూమి ఉండాలనే నినాదం. అందరికీ చదువు, అందరికీ తిండి, అందరికీ ఇళ్లు, అందరికీ ఆరోగ్యం కావాలనే నినాదమే కమ్యూనిస్ట్ పార్టీ నినాదం. కానీ ఆనాటి పోరాటానికి ఈనాటి పోరాటానికి చాలా వ్యత్యాసం ఉంది. ఎలాంటి పోలిక లేదు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఈనాడు జరుగుతున్న పోరాటానికి ఏమి పోలిక లేదు. ఆనాడు జరిగిన పోరాటం వేరు. అప్పుడు చేసినటువంటి త్యాగాలు వేరు. ఆ లక్ష్యం ఇంకా నెరవేరలేదు. నిజాం నిరంకుశ పరిపాలన పోయిన తరువాత బ్రిటీష్ పరిపాలన పోయిన తరువాత ఇప్పుడు నయా భూస్వామ్యులు, నయా నవాబులు, నయా రాజులొచ్చారు. ఈ నయా భూస్వామ్యులు, నయా నవాబులు, నయా రాజుల నాయకత్వంలో పరిపాలన అస్థవ్యస్థంగా

జరిగింది కాబట్టి 57 సంవత్సరాల తరువాత ఈ రాష్ట్ర విభజనపైన మాట్లాడుకునేటటువంటి దుస్థితి మనకు పట్టింది.

మిస్టర్ స్పీకర్: రంగారెడ్డి గారు, అనవసరంగా సబ్జక్ట్‌ను డీవియేట్ చేయకండి. Leave it at that. Please conclude.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అసలు విషయాన్ని వదిలి, అవాస్తవాలను వక్రీకరించి మాట్లాడటం సమంజసంగా లేదు. ఆనాటి పోరాటం, త్యాగాలు వేరు. ఆనాటి పోరాటంలో ముస్లీమ్ ప్రజలు కూడా పెద్దయెత్తున పాల్గొన్నారు. ఆ దోపిడికి వ్యతిరేకంగా విరోచితంగా పోరాడిన పోరాట పటిమ ఆనాటి ప్రజలది. వాస్తవాలను మాట్లాడితే సమంజసంగా ఉంటుంది.

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తపేట): అధ్యక్షా, ఈరోజు శాసనసభలో జరుగుతున్న చర్చల సరళి చూస్తుంటే నాకు నవ్వాలో, బాధ పడాలో అర్థం కావడం లేదు. తెలంగాణ ఉద్యమంతో ఏ మాత్రం సంబంధం లేనటువంటి వారు, ఆనాడు ఎక్కడున్నారో తెలియనటువంటి వారు, వయస్సు చాలకపోయినా వారి కుటుంబమైనా సరే ఉద్యమం, పోరాటం గురించి మాట్లాడారు. ఆనాటి ఉద్యమం గురించి, ఆనాటి వీర తెలంగాణ సాయుధ పోరాటం గురించి శ్రీ కేశవ్ గారు, డా. శైలజానాథ్ గారు ప్రతినిధులుగా ఉన్నట్టుగా మాట్లాడారు. కానీ ఆనాటి ఉద్యమాన్ని అవమానపర్చే విధంగా వారు మాట్లాడటాన్ని నేను తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నాను. తెలంగాణ ఉద్యమంలో 4,500 మంది మరణిస్తే వారి స్మారకార్థం ఏమి లేదని శ్రీ కేశవ్ గారు చెబుతున్నారు. శ్రీ రావి నారాయణ రెడ్డి గారి పేరుతో తెలంగాణ అమర వీరుల స్మారక భవనం పెద్దయెత్తున ఒకటి ఇక్కడుందనే విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా 1956వ సంవత్సరానికి పూర్వం జరిగినటువంటి తెలంగాణ ఉద్యమానికి 1956వ సంవత్సరం తరువాత జరుగుతున్న ఈ ఉద్యమానికి ఏ మాత్రం సంబంధం లేదనే విషయాన్ని నేను మీ ద్వారా శ్రీ కేశవ్ గారికి తెలియజేస్తున్నాను.

మూడవ అంశమేమిటంటే, ఇవాళ శ్రీ కేశవ్ గారు ఒక మాట అన్నారు. తెలంగాణ ఉద్యమం ఓట్ల కోసం, సీట్ల కోసం, నోట్ల కోసం వెలిసిందనే విధంగా వారు మాట్లాడారు. ఇవాళ తెలంగాణ ఉద్యమానికి కమ్యూనిస్ట్ పార్టీ తరఫున సంపూర్ణమైన మద్ధతునిస్తున్నామని సవినయంగా తెలియజేస్తున్నాను. మాకు ఓట్లు లేవు, సీట్లు లేవు, నోట్లు లేవు, అధికారం అంతకంటే అవసరం లేదు. మా పార్టీకి ప్రజల సంక్షేమమే ముఖ్యం.

చివరిగా చెప్పేదేమిటంటే, ఆనాడు విశాలాంధ్ర కావాలని చెప్పింది కూడా మా కమ్యూనిస్ట్ పార్టీనే. ఆనాడు విశాలాంధ్ర కావాలని పోరాటం చేసింది కూడా మా కమ్యూనిస్ట్ పార్టీనే. శ్రీ కేశవ్ గారు వారి ప్రసంగంలో ఎవరిపేర్లనైతే ప్రస్తావించారో శ్రీ రావి నారాయణ రెడ్డి గారు, శ్రీ ఆరుట్ల రామచంద్రా రెడ్డి గారు, శ్రీమతి ఆరుట్ల కమలాదేవి గారు, శ్రీ వాసుదేవ్ గారు అందరూ

కమ్యూనిస్ట్ పార్టీ నాయకులే. వారందరూ ఉమ్మడిగా ఒక మాట చెప్పారు. "ఇటువంటి ఆంధ్రప్రదేశ్‌ను కాదు మేం కోరుకుంది కలతలు లేనటువంటి, అసమానతలు లేనటువంటి సమానత్వంతో కూడిన ఆంధ్రప్రదేశ్‌ను మేం కోరుకున్నాం" అనే మాటను ఆ మహానాయకులు చివరిగా చెప్పారు. అవసరమైతే మహానాయకులు ఉమ్మడిగా చెప్పిన స్టేట్‌మెంట్స్‌ను సభ ముందు పెట్టడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

MR.SPEAKER: O.K. Sambasiva Rao Garu, you have set the records straight. దయచేసి కూర్చోండి. మీకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు వివరంగా చెప్పండి. Please sit down. Yes. Ahmed Bin Abdullah Balala ...........

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! میں ہاؤز کے سامنے اور آپ کے سامنے یہ بات واضح کرنا چاہوں گا، اور آپ کے سامنے یہ بات لانا چاہوں گا کہ State bifurcation کو چھوڑ کر جو نظام، نظام، نظام، نظام کی بات کر رہے ہیں سب لوگ، یہ صرف اور صرف یہاں پر ہاؤز میں جھوٹ گڑھا جا رہا ہے۔ کچھ جھوٹے historians کے ذریعہ history میں جھوٹ گڑھا گیا، اس کو لے کر صرف اور صرف اسی پر بات کی جا رہی ہے۔ ایک بہت ہی خراب دور حیدر آباد کا گزرا پولیش ایکشن کے وقت، اس سے پہلے سات پیڑی نظام کی حکومت کری۔ ہر کوئی یہاں پر خوش تھا۔ ارے یکسانیت کی بات آپ کیا کرتے؟ آج چلئے آپ میری constituency میں چنچل گوڑہ جیل ہے، وہاں پر چلئے، میں بتاتا ہوں کہ کس طریقہ سے ہر قوم کا، ہر مذہب کا پاس ولحاظ نظام حکومت میں کیا گیا۔ یہاں حیدر آباد اسٹیٹ میں کنڈا بولنے والے، مراٹھی بولنے والے، اردو بولنے والے، فارسی بولنے والے، ہر ایک کے ساتھ انصاف کیا گیا، یہاں تک کہ چنچل گوڑہ جیل کے اندر لنگیات کے لئے الگ kitchen ہے، اردو بولنے والوں کے لئے الگ کچن ہے، مارواڑیز کے لئے الگ کچن ہے، جیل کے اندر یہ خیال کیا گیا، آج آپ عام عوام کے لئے اتنا خیال نہیں کرتے۔ آپ کیا اس حکومت کی برابری کر سکتے؟ جس طریقہ سے یکسانیت اور برابری ہر ایک کو دی گئی، وہ آج تک نہ کبھی کسی کو دی گئی ہے اور نہ کبھی دی جا سکتی۔ تو بجائے اس کے کہ نظام کے اوپر صدقہ ہونے کے آپ موجودہ جو حالات ہیں، جو bifurcation کا بل ہے اس کے اوپر بات کیجئے۔ شکریہ۔

(INTERRUPTIONS)

MR.SPEAKER: You wanted to set the records straight. You must have patience. Yes, Dayakar Rao garu...........

శ్రీ ఇ.దయాకర్ రావు(పాలకుర్తి): స్పీకర్ సార్, శ్రీ కేశవ్ గారు చాలా వరకు సభ దృష్టికి తప్పుడు సమాచారమిచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని కించపర్చేవిధంగా వారు ప్రసంగించారు. నేను కేశవ్ గారి ప్రసంగాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈ సందర్భంగా మా మిత్రుడు కేశవ్ గారికి చెప్పేదొకటే. పాలకుల వల్ల తెలంగాణ ప్రజానీకం నష్టపోతోంది. విడిపోయేందుకు సిద్ధపడ్డాం. విడిపోతే మీకు వచ్చిన నష్టమేమిటి? ఇంత వరకు దోచుకుతిన్నది చాలదా? డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తెలంగాణ ప్రాంతం ఎంత దోపిడికి గురైందో తెలియదా?

వారు ఎంత దోచుకుతిన్నారో తెలియదా? ఒకసారి గుర్తు చేసుకోండని నేను మనవి చేస్తున్నాను. గతంలో శ్రీ ఎన్.టి. రామారావు గారు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంచి పరిపాలననందించారు. బయ్యారం గనులకు సంబంధించి 1,20,000 ఎకరాల భూమిని డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు తన అల్లుడికి ధారాదత్తం చేస్తే ఆ విషయం గురించి సభలో ఎందుకు ప్రస్తావించలేదని గౌరవ సభ్యులను నేను ప్రశ్నిస్తున్నాను. హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న భూముల్ని కూడా డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు దోచుకుతిన్నారే? ఆ విషయాల గురించి శ్రీ కేశవ్ గారు ఎందుకు ప్రస్తావించలేదు? అవన్నీ కళ్లకు కనబడటం లేదా? నేను శ్రీ కేశవ్ గారికి మిత్రుడిగా ఒకటే చెప్పదలచాను. రాయలసీమ ప్రాంతం వెనకబడింది. అభివృద్ధి జరగాలి. తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందాలి. చాలా వెనకబడిన ప్రాంతం మా తెలంగాణ ప్రాంతం. కర్నూలును సీమాంధ్ర రాజధానిగా చేసుకుని అభివృద్ధి పర్చుకోండి. మిమ్మల్ని ఎవరు కాదన్నారు? మీ పెత్తనం మాకు వద్దు. అన్నదమ్ములుగా ఇన్నాళ్లు కలిసి ఉన్నాం, అలాగే విడిపోదాం. తెలుగు వారిగా కలిసుందాం. మీ రాజ్యాధికారం ఇక వద్దు. దయచేసి ముసాయిదా బిల్లుకు అందరూ సహకరించండి. శ్రీ హరీష్ రావు గారు ఒక మాట మాట్లాడారు...........

మిస్టర్ స్పీకర్: హరీష్ రావు గారు మాట్లాడింది ఏమిటంటే, only thing is that he wanted to clarify. What he has said has not gone into the record. ఈ సభ అందరికీ సంబంధించినది. ఏ ఒక సభ్యుడికో సంబంధించినది కాదు. మీకు అవకాశం ఇచ్చాను. మాట్లాడారు. Please sit down Dayakar Rao Garu. దానం నాగేందర్ గారు మాట్లాడండి.

శ్రీ దానం నాగేందర్ (ఖైరతాబాద్): అధ్యక్షా, విభజన ముసాయిదా బిల్లుకు సంబంధించి మాట్లాడే అవకాశం నాకు రేపు వచ్చినప్పుడు వివరంగా మాట్లాడతాను. అయితే శ్రీ కేశవ్ గారు ఏదైతే శ్రీమతి సోనియా గాంధీ గారి గురించి 'derogatory statement' సభలో ఇచ్చారో అది 'కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్టుగా' చాలా సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చారని నేను భావిస్తున్నాను. ఆ ప్రసంగంలో కొన్ని అంశాలపైన మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకురావడానికి శ్రీ కేశవ్ గారు ప్రయత్నించారు. ఏ ప్రజలైతే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ వైపు చూస్తున్నారో, ఈ చర్చ పట్ల ఏ ప్రేక్షకులైతే ఎదురుచూస్తున్నారో ఆ విషయాలనన్నింటినీ నేను చెప్పాలనుకుంటున్నాను. శ్రీ కేశవ్ గారు ఎంతో అమాయకంగా సభలో మాట్లాడారు. తెలుగు దేశం పార్టీలో ఉన్నటువంటి వారికి కులాల గురించి, మతాల గురించి, తొమ్మిది సంవత్సరాల చంద్రబాబు నాయుడు గారి పాలన గురించి బాగా తెలిసినట్టుగా శ్రీ కేశవ్ గారు మాట్లాడారు. Now I am not going into the details.

MR.SPEAKER: You wanted to make a submission.

SRI DANAM NAGENDER: That's what I am trying to appraise to you. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎన్ని కులాలు, ఎన్ని మతాలు ఉన్నాయనే విషయం శ్రీమతి సోనియా గాంధీ గారికి తెలియదనే విషయాన్ని శ్రీ కేశవ్ గారు సభలో చెప్పడం జరిగింది. తమరి ద్వారా నేను వారిని

ఒక విషయం అడగదలచాను. తొమ్మిది సంవత్సరాల పాలనను శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రంలో చేశారు. వారికి కులాల గురించి, మతాల గురించి తెలుసో, తెలియదో కూడా శ్రీ కేశవ్ గారు చెప్పాలని నేను అడుగుతున్నాను. నేను ఎందుకు అడుగుతున్నానంటే, శ్రీ కృష్ణ కమిటీని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడైతే కాన్స్‌ట్యూట్ చేసిందో, ఈ రాష్ట్ర ప్రజల యొక్క కన్‌సెన్సస్ తీసుకోవాలని, irrespective of political parties consensus శ్రీ కృష్ణ కమిటీకి కావాలనే ఉద్దేశంతో కమిటీ రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు ఫ్లోర్ లీడర్స్ అందరూ వారి అభిప్రాయాన్ని ఇవ్వడం జరిగింది. అప్పుడు ఈ అమాయకత్వం ఎక్కడకుపోయిందని తమరి ద్వారా శ్రీ కేశవ్ గారిని అడుగుతున్నాను.

MR.SPEAKER: O.K. You can mention all these points in your speech when your turn comes.

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేంద్ర ప్రభుత్వానికి, శ్రీ కృష్ణ కమిటీకి ఒక లెటర్ ఇచ్చారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నుంచి కేంద్రానికి ఒక లెటర్ ఇచ్చింది. అంతేగాకుండా మిగతా పార్టీ ఫ్లోర్ లీడర్స్ అందరూ లెటర్స్ ఇచ్చారు. అయితే చరిత్ర గురించి శ్రీ కేశవ్ గారు చాలా అమాయకంగా చెప్పారు. రాయలసీమ రత్నాలను తీసుకువచ్చి ఇక్కడ ఇచ్చినట్టుగా, హైదరాబాద్ నగరం అడక్కతింటుంటే వారేదో వచ్చి ఉద్ధరించినట్టుగా శ్రీ కేశవ్ గారు చెప్పారు.

మ.12.50 KKR/RSS

వారి వల్లనే హైదరాబాదులో మేము బట్టలు వేసుకొని తిరుగుతున్నట్లుగా చెబుతున్నారు. హైదరాబాదు అందరికీ కేంద్రబిందువుగా మారినప్పటికీ హైదరాబాదు గురించి, హైదరాబాదు ప్రజల మనో భావాల గురించి ఎవరూ మాట్లాడటం లేదు. సభ్యులు పయ్యావుల కేశవ్ గారు ఏం మాట్లాడారంటే తెలుగుదేశం పార్టీగా మేము రాష్ట్రాన్ని ఇంకా సమైక్యంగానే ఉంచేందుకు ప్రయత్నం చేస్తున్నట్లుగా వారి ప్రాంత ప్రజలను convince చేయడానికే మాట్లాడారు. ఇదంతా కేవలం ఓట్ల కోసం డ్రామా తప్ప మరేమి కాదు.

MR.SPEAKER: You said that it is only a submission. You are making a speech. You have to regulate the speech.

SRI DANAM NAGENDER: When I get the opportunity, I will speak. తమరి ద్వారా నేను కోరేది ఏమనగా, ఏది ఐతే సోనియాగాంధీ గారి గురించి derogatory statement చేశారో ఆ మాటలు రికార్డుల నుండి తొలగించాలి. ఆయన unconditional గా apology చెప్పాలి. ఎవరైతే ఈ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని ఈ నిర్ణయం తీసుకున్నారో అటువంటి వారి గురించి మాట్లాడే నైతిక హక్కు వీరికి లేదు కాబట్టి సభకు క్షమాపణ చెప్పాలని తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER : Yes . Sunitha Lakshma Reddy Garu .

శ్రీమతి వి.సునితా లక్ష్మారెడ్డి (మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి)ః అధ్యక్షా, సభ్యులు కేశవ్ గారు మాట్లాడుతూ, మంత్రులు స్పందించాలని కోరడం జరిగింది. తెలంగాణా విడిపోతే పడిపోతారన్నారు. ఇప్పటికే  మేము పడిపోయాం. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుతో కొత్త ఆశ చిగురిస్తుంది కాబట్టి అందుకు మీరు సహకరించాలని కోరుతున్నాను. మాట్లాడుతున్న వారంతా మీరంతా నష్టపోతారు, కష్టపడతారు, అంటూ మాట్లాడుతున్నారు. వారన్నట్లు నష్టమైనా కష్టమైనా మంచిదే. వారు మాట్లాడుతూ కావాలంటే ముఖ్యమంత్రి పదవి తీసుకోమంటున్నారు చాలా కాలంగా మా ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రం కావాలని. వారి ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావల్సిందేనని కోరుతున్నాను. తెలంగాణాకు అన్యాయం జరిగిందంటే ఆ అన్యాయం తెలుగుదేశం ప్రభుత్వం హయాం లోనే జరిగింది. తెలుగుదేశం పార్టీ మూడు ప్రాంతాల వారితో కమిటీని ఏర్పాటు చేసుకొని తెలంగాణా తీర్మానం చేసిన సందర్భంలో వారి పార్టీలోని తెలంగాణా ప్రాంతం వారితో సభ్యులు పయ్యావుల కేశవ్ గారు ఎందుకు చెప్పలేదు అని మీ ద్వారా అడుగుతున్నాను అధ్యక్షా. వారి ప్రభుత్వ హయాంలో కనీసం తెలంగాణా అనే పదం కూడా వాడడానికి వీలు లేనటువంటి సందర్భంలో.. ఈ నాడు మా ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా మా ఆత్మగౌరవం మాకు ఉండాలని కోరుతున్నాం. కాబట్టి వారు వాడిన పదాలను వెనక్కు తీసుకోవల్సిందిగా, మా రాష్ట్రం మాకు కావాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః దామోదర్ రెడ్డి గారూ..

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (సూర్యాపేట)ః ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై మాట్లాడే అవకాశం కల్పించిన తమకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. 2013వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ, బిల్లులో కొన్ని అంశాలపై సలహాలు, సూచనలు ఇవ్వదలచుకున్నాను. అధ్యక్షా, ప్రస్తుత సమావేశంలో ముఖ్యమంత్రి గారు కూడా ఉండి ఉంటే బాగుండేది, వస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత రాజ్యాంగ అధినేత రాష్ట్రపతి గారు ఆర్టికల్ 3 ప్రకారం మన రాష్ట్ర శాసన సభకు పంపించారు. ఈ శాసనసభలోని సభ్యుల అభిప్రాయం తెలుసుకొని తిప్పి పంపమని చెప్పారు. మొదటిగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును పంపించినందుకు రాష్ట్రపతి గారికి నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. అదే విధంగా దాదాపు 57 సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్న తెలంగాణా ప్రజల కోరిక మేరకు మా నాయకురాలు ఎఐసిసీ అధ్యక్షురాలు మరియు యుపిఏ ఛైర్ పర్సన్  శ్రీమతి సోనియాగాధీ గారు జులై 30తేదీన  తీసుకున్న నిర్ణయానికి తెలంగాణా కాంగ్రెస్ పార్టీ తరఫున, తెలంగాణాలోని కాంగ్రెస్  శాసనసభ్యుల తరఫున, పార్లమెంట్ సభ్యుల తరఫున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అదే విధంగా కేంద్రప్రభుత్వంలో ఉన్న కేంద్ర మంత్రులకు, యూపిఏ భాగస్వామ్య పక్షాలందరికి కూడా ఈ నిర్ణయం తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. గౌరవ

ప్రధానమంత్రి డా.మన్‌మోహన్‌సింగ్ గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను. 1969వ సంవత్సరం నుండి మొన్నటి వరకు తెలంగాణా సాయుధ పోరాటాల్లో చనిపోయిన విద్యార్థులు, యువకులు మరియు ఇతర అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. ఈ ఉధ్యమంలో భాగస్వామ్యులు అయిన తెలంగాణా ప్రాంతంలోఉన్న మంత్రులు శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులు, వారితోపాటు విద్యార్థులు, ఉద్యోగస్తులు, కార్మికులు, కర్షకులు, రైతులు మొదలైన వారెవరైతే తెలంగాణా ఉద్యమంలో భాగస్వాములైనారో వారందరికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఈ సందర్భంగా తమద్వారా ముఖ్యమంత్రి గారిని కొన్ని విషయాలు అడుగదలచుకున్నాను. ఎవరైతే ఇంతకు మునుపు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రిగా ఉన్నారో ఆ మంత్రి శ్రీధర్‌బాబుగారు, తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా, శాసనసభలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును ప్రవేశపెట్టినందుకు నేను చాలా సంతోషపడ్డాను. సభలో ప్రవేశపెట్టడమే కాకుండా బిల్లుపై మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తారని కూడా ఆశించాను. రాష్ట్రపతి గారినుండి వచ్చిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును ముఖ్యమంత్రిగారు స్వయానా ఈ సభలో ప్రవేశపెట్టి ముఖ్యమంత్రిగారే చర్చ ప్రారంభించి బిలుపై మాట్లాడుతారని అంతకు మునుపే అనుకున్నాను. కానీ initiate చేసిన శ్రీధర్ బాబు గారు మాట్లాడే అవకాశం లేకుండా చేసి, వారిని మంత్రి పదవిని నుండి తొలగించి వేరే మంత్రికి ఆ పదవి అప్పగించడం నాకు చాలా బాధాకరంగా అనిపించింది. నేనే కాదు తెలంగాణ ప్రాంతంలో ఉన్న శాసనసభ్యులు అయితేనేమి, పార్లమెంటు సభ్యులు అయితే నేమి ప్రజలందరు కూడా ఒక్క శ్రీధర్‌బాబు గారిని మాత్రమే కాదు యావత్తు తెలంగాణా ప్రాంత ప్రజలను కూడా అవమాన పరిచినట్లుగా భావించారు. సభానాయకుడే బిల్లుపై మాట్లాడకుండా తమ సహచర మంత్రులతో మాట్లాడించడం చాలా బాధాకరంగా ఉంది. ఆఖరుకు తెలంగాణా ప్రాంతంలో ఉన్న మాకు అవకాశం కల్పిస్తారు అని అనుకున్నాం కానీ మాకు ఇవ్వలేదు. మాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని మా చీఫ్ విప్ గారిని అడిగాము.

మ.1.00 JNV/RSS

(ఈ సందర్భంలో డెప్యూటి స్పీకర్ గారు అధ్యక్ష స్థానాన్ని వహించారు)

కానీ గౌరవనీయులైన వట్టి వసంత్ కుమార్ గారు మాట్లాడినారు, తరువాత మంత్రివర్యులు శైలజానాథ్‌గారు మాట్లాడినారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, రాజ్యాంగాన్ని కాపాడుతానని ప్రమాణం చేసిన వ్యక్తులు వీరు. రాజ్యాంగ పరిధిలోని, రాజ్యాంగాధినేత అయిన రాష్ట్రపతి గారు పంపిన బిల్లుపై వ్యతిరేకంగా మాట్లాడితే నాకు బాధలేదు, చర్చ చేస్తే నాకు బాధ లేదు, కానీ బిల్లును రాజ్యాంగ వ్యతిరేకం అనడం నాకు బాధ కలిగిస్తున్నది. వారు ఆ మాట మాట్లాడినప్పుడే ముఖ్యమంత్రిగారు బర్తరఫ్ చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర గవర్నర్‌గా వెంటనే ఆ ఇద్దరి మంత్రులను బర్తరఫ్ చేయాల్సిన అవసరం ఉంది.

(ఈ దశలో ట్రెజరీ బెంచెస్ వైపునుంచి కొంతమంది సభ్యులు బల్లలు చరిచి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.)

రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగాన్ని, రాష్ట్రపతి గారిని అవమానపరిచే విధంగా మాట్లాడారు, ఈ పరిస్థితుల్లో వారు ఏ విధంగా మంత్రి పదవిలో కొనసాగుతారు సార్? దీనిపై ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పవలసిన అవసరమున్నదని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నాకంటే ముందుగా చాలా మంది మిత్రులు బిల్లుపై మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రం ఎందుకు, అవసరమా? అని అన్నారు, సమైక్యాంధ్ర కావాలన్నారు, వారి వాదన పసలేని వాదన. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం కావాలని వెయ్యి కారణాలను చూపెట్టగలుగుతాను, వారు ఒక్క కారణమైనా చూపెట్టగులుగుతారా? వారు చూపెట్టలేరు.

డా. ఎస్. రఘువీరా రెడ్డి (రెవిన్యూ శాఖా మంత్రి)ః రాష్ట్రపతి గారి మీద ఎవరికీ అగౌరవ భావంలేదు సార్, ఉండాల్సిన అవసరం కూడా ఎవరికి లేదు. ఇంతకు మునుపు మాట్లాడిన వారు ఎవరూ కూడా ఆ భావాన్ని వ్యక్తం చేసినట్లు కూడా నేను అనుకోవడంలేదు. రాష్ట్రపతి గారు బిల్లును ఇక్కడికి పంపింది.. సభ్యుల అభిప్రాయాల కోసమే కాని ప్రభుత్వ అభిప్రాయం కోసం కాదు. మంత్రులుగా మేము ప్రభుత్వంలో భాగస్వాములం, సభ్యులకు ఈ బిల్లు మీద మాట్లాడే అవకాశం ఉంటుంది.

(ఈ దశలో అభ్యంతరం తెలుపబోయిన శ్రీ ఆర్ దామోదర్ రెడ్డి గారితో, అన్నా ముందుగా నీ అనుమతి తీసుకున్నాను, నన్ను మాట్లాడనీయ్యి అని శ్రీ రఘువీరా రెడ్డిగారు కోరారు.)

MR. DEPUTY SPEAKER : Yes, Raghuveera Reddy garu..

శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి ః సార్, ఇక్కడ ఒకరు మాట్లాడిన దానిపై మరొకరు కౌంటర్ వేయాల్సిన అవసరం లేదని నా అభిప్రాయం, ఎవరి అభిప్రాయాలు వాళ్లవి. ఇందులో ఎందుకు కలిసి ఉండాలి అని చెప్పే బాధ్యత నాపై ఉంది, ఎందుకంటే ఒక సభ్యునిగా నా అభిప్రాయం చెప్పమని రాష్ట్రపతిగారు నన్ను అడిగారు. ఈ రోజు ముఖ్యమంత్రి అయినా, ఇతరులైనా, మరొకరైనా వారి ప్రాంతాలకు సంబంధించి వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చు. దాన్ని ఇంకోరకంగా అన్వయించాల్సిన అవసరంలేదు. ఎందుకు విడపోవాలో చెప్పేటువంటి స్వేచ్ఛ మా అన్నగారికి ఉంది, దాన్ని చెప్పమనండి, అంతేకానీ మంత్రులు ఏదో తప్పుచేశారు అనేది... ఎందుకంటే తెలంగాణా మంత్రులు కూడా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి మంత్రులుగా ఉండి ఎందుకు విభజన జరగాలో కూడా మాట్లాడబోతారు. ఎవరు మాట్లాడినా ఇది ఆ సభ్యుడి అభిప్రాయమే తప్పితే మరొకటి కాదని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, శైలజానాథ్ గారు ఒక మంత్రిగా తమ అభిప్రాయం చెపితే అభ్యంతరంలేదు, కానీ వారు శాసన సభా వ్యవహారాల మంత్రిగా ఉండి బిల్లును వ్యతిరేకిస్తున్నానని చెప్పారని అభ్యంతరం తెలిపారు.)

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : శ్రీధర్ బాబు గారిని అవమానపరిచారు.

MR. DEPUTY SPEAKER : No comments please.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : శ్రీధర్ బాబు గారు ఏమి తప్పు చేశారు సార్? తెలంగాణా బిల్లును ప్రవేశపెట్టడం తప్పా? వెంటనే శాఖను మార్చడమా, ఇదెక్కడి పద్ధతి సార్? తెలంగాణా సాయుధ పోరాటం గురించి మాట్లాడినారు .. **మీరు ఆ గడ్డపైన నాలుగు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనారు.** నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటం జరిగింది, అప్పుడు భూస్వాములంతా ఎక్కడికి వెళ్లారు? కేశవ్‌గారు బాగా మాట్లాడుతున్నారు.. పోరాటం చేసినప్పుడు భూస్వాములకు ఆంధ్రా ప్రాంతాలైనా విజయవాడ, గుంటూరుల్లో షెల్టర్ ఇవ్వలేదా? భూస్వాములకు తొత్తు పలికింది వాళ్ల ఆంధ్రా ప్రాంతం వారు కాదా?

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం తెలపగా, మీకేం తెలుసని వారికి దామోదర్ రెడ్డి ప్రశ్నించగా, మాకే తెలుసునని వారు తిరుగు సమాధానం ఇచ్చారు.)

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : శ్రీధర్ బాబు గారు ఏమి తప్పు చేశారు సార్? ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటినుంచి ఇప్పటి వరకు కూడా ప్రతి విషయంలో అవమానాలు. నేను ఒక్కటే అడుగుతున్నాను.. ఈ రోజు రీ-ఆర్గనైజేషన్ బిల్లు ఎందుకు పంపించారు సార్? తెలంగాణా ప్రాంతంలో అన్యాయం జరిగింది, అభివృద్ధి జరిగింది, అక్రమాలు జరిగాయి అన్న ఆలోచనతోనే ఈ రోజు ఈ నిర్ణయం వచ్చింది. ఇది ఒక్క రోజులో తీసుకున్న నిర్ణయం కాదు సార్. ఇది శాస్త్రీయంగా చేసినది, 57 సంవత్సరాల పోరాటం తరువాత, 2004 సంవత్సరానికి ముందు కూడా శాస్త్రీయంగా జరిగింది. అప్రజాస్వామికమన్నారు, ఈ బిల్లు ప్రజాస్వామింగా తీసుకురాబడింది. ఇక్కడ కూర్చున్న అన్ని రాజకీయ పార్టీలు మద్ధతు పలుకలేదా సార్? కాంగ్రెస్ పార్టీ, ఇక్కడ కూర్చున్న ముఖ్యమంత్రిగారు మద్ధతు పలుకలేదా? 9,డిశంబరు, 2009 వరకు కూడా ఇక్కడ ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మద్ధతు పలికారు. ఇంత శాస్త్రీయంగా ఏ రాష్ట్రం విడిపోయేప్పుడు కూడా జరగలేదు. 2004 నుంచి దాదాపు 10 సంవత్సరాలు మన రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలనే కాకుండా జాతీయ పార్టీలన్నిటిని సంప్రదించిన తరువాతనే ఈ తీర్మానం తీసుకోబడిందని మనవి చేస్తున్నాను. ఇది రాజ్యాంగానికి అనుగుణంగా, ఆర్టికల్ 3 ప్రకారం లేదా? కానీ ఈ రోజు రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారని మాట్లాడటం శోచనీయం. తెలియని వాళ్లు చెప్పవచ్చు, తెలిసిన మేధావులు కూడా అప్రజాస్వామికమంటున్నారు సార్.

1948వ సంవత్సరం నుంచి హైదరాబాదు రాష్ట్రాన్ని విలీనం చేయాలని ఎవ్వరూ కోరలేదు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు ఎందుకు విలీనం చేశారో ఒక్కసారి ఆలోచిస్తే అర్థమవుతుంది. మీరు ఎన్ని వాగ్దానాలు చేశారు? ఎన్ని అగ్రిమెంట్లు చేశారు? వాళ్లు ఈరోజు వరకు ఒక్కటి కూడా అమలుపరచలేదు. మీరెందుకు అమలుపరచలేదని మమల్ని అడగొచ్చు? అధికారంలో ఎక్కువ కాలం ఎవరున్నారు? ఎక్కువ కాలం సీమాంధ్ర ప్రాంతం వారే ముఖ్యమంత్రిగా ఉండబట్టే ఎన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నా, ఎన్ని హామీలు ఇచ్చినా ఒక్కటి కూడా అమలుచేయలేదు కాబట్టే, ఈరోజు ఉద్యమాలు వచ్చాయి. శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో అప్పటి ఎ.ఐ.సి.సి. అధ్యక్షులు శ్రీ వి.ఎన్.గాడ్గిల్ గారికి ఉత్తరం రాశారు. దానిలో కొన్ని అంశాలను మాత్రమే మీ దృష్టికి తీసుకురాదలుచుకున్నాను. “My estimate of the views of the people of Telangana is that the people by majority would desire Telangana to remain a separate State. There is a strong section of people holding the other view that is in favour of Vishalandhra the majority is decidedly in favour of retaining Telangana as a separate province as recommended by the SRC. I will furnish the actual breakdown of views, in a full report that I shall be sending” అని బొంబాయికి వెళ్లినప్పుడు రాశారు. దీనిని మీకు పంపిస్తున్నాను, చూడండి. శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాసిన లెటర్‌ను, వారి అభిప్రాయాన్ని కూడా వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. చరిత్ర చెబుతున్నారు. చరిత్ర ఎవరికి కావాలి? పాత రాతియుగం నుంచి ఆంధ్రులు ఇక్కడే ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని చెప్పే సామర్థ్యం ఉన్న నాయకులు సీమాంధ్రనాయకులు. మేం ఎప్పట్నుంచో మోసపోతున్నాం. 1956వ సంవత్సరం నుంచి మేము దోపిడీకి గురవుతున్నాం. భారత దేశానికి 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం వస్తే, హైదరాబాదు రాష్ట్రానికి స్వాతంత్ర్యం రాలేదు. పోలీస్ యాక్షన్ తర్వాత హైదరాబాద్ రాష్ట్రాన్ని సెప్టెంబరు 17, 1948వ సంవత్సరంలో విలీనం చేశారు. 1948-1952 వరకు ఇక్కడ ఏం ప్రభుత్వం ఉంది? ఆ కాలంలో సెంట్రల్ గవర్న్‌మెంట్ పరిపాలిస్తోంది. 1952 తర్వాత ఎలక్షన్స్ వచ్చాయి. మద్రాసు ప్రావిన్స్ నుంచి బయటకు రావాలనే ఆలోచనతో ఆంధ్రా ప్రాంతంలో అప్పుడే ఉద్యమం ప్రారంభమయ్యింది. స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములు గారి దీక్ష ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందనేది మనందరకూ తెలుసు. ఆంధ్ర రాష్ట్రం కర్నూలు రాజధానిగా ఏర్పడిన తర్వాత ఏం చేశారు? హైదరాబాదును 'మేం అభివృద్ధి చేశాం, ఇది మా సొత్తు' అంటున్నారు. ఆ రోజు మద్రాసును కేపిటల్ సిటీగా మీరు ఎందుకు అడగలేదని మీ ద్వారా నేను అడుగుతున్నాను. అక్కడ్నుంచి మెడపట్టి నెట్టేస్తే కర్నూలుకు వచ్చి పడ్డారు. ప్రత్యేక రాష్ట్రంగా విడిపోయిన తరువాత కూడా, మీరు కొత్త రాష్ట్ర రాజధాని ఏర్పరచుకొనేంత వరకూ మిమ్మల్ని అన్నదమ్ములుగా మా దగ్గర ఉండమనే చెబుతున్నాం. మద్రాసు వారి వలె మిమ్మల్ని మెడలు పట్టి గెంటేసే ప్రయత్నం ఎవరూ చేయలేదు. మేం మీకు సహకరిస్తామని చెబుతున్నాం. మీ రాజధానిని నిర్మించుకునే వరకు, మీ రాజధాని అభివృద్ధి అయ్యేవరకు మేం సహకరిస్తామని, కేంద్రాన్ని కూడా అడుగుతామని చెబుతున్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత బిల్లులో దానిని పొందుపర్చింది. మహారాష్ట్ర నుంచి గుజరాత్ విడిపోయినప్పుడు ఏం అయింది? గుజరా

త్‌కు ముంబాయిను కేపిటల్ సిటీగా చేశారా? కానీ ఈరోజు మా సోదరులు హైదరాబాదు మాది, మేం అభివృద్ధి చేశామని అంటున్నారు. నేను అడుగుతున్నాను, అభివృద్ధి మీరు ఒక్కరే చేశారా? మనందరం కలిసి అభివృద్ధి చేసుకొన్నాం. ఈ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఇరు పక్షాల నాయకులు కూర్చొని "జెంటిల్‌మెన్ అగ్రిమెంట్" చేసుకున్నారు. "జెంటిల్‌మెన్ అగ్రిమెంట్" లో ఒక్కటైనా అమలుచేయగలిగారా? తెలంగాణ బోర్డ్ ఇస్తామన్నారు. తెలంగాణ కౌన్సిల్ పదవిని తీసేశారు. ఆఖరికి బోర్డులే మిగిలాయి. ఒక్కటి కూడా చేయలేకపోయారు. 1960వ సంవత్సరంలో జెంటిల్‌మెన్ అగ్రిమెంట్‌లో ఉన్నవన్నీ violate చేస్తున్నారని శ్రీ అచ్యుత్ రెడ్డిగారు ఉన్నప్పుడు లేవనెత్తారు. తర్వాత మళ్లీ అఖిల పక్షం మీటింగ్ పెట్టారు. అఖిల పక్షం మీటింగ్ తర్వాత జెంటిల్‌మెన్ అగ్రిమెంట్‌ను అమలు చేస్తామన్నారు. ఆరోజు నుంచి ఈరోజు వరకు కూడా చెయ్యలేదు. ఈ విధంగా మోసం చేస్తూ వచ్చారు. 1969వ సంవత్సరంలో నేను విద్యార్థి నాయకునిగా ఉన్నాను. నాగం జనార్ధన్ రెడ్డి గారూ, నేను ఆ ఉద్యమంలో బాగా పాల్గొన్నాం. నా దగ్గరున్న సమాచారం ప్రకారం 1969వ సంవత్సరంలో జెంటిల్‌మెన్ అగ్రిమెంట్‌ను violate చేసిన తర్వాత, ఇచ్చిన సేఫ్‌గార్డ్స్‌ను అమలు చేయటం లేదని ఖమ్మం జిల్లాలో విద్యార్థి నాయకుడు రవీంద్రనాథ్ గారు నిరాహార దీక్ష చేశారు. దాన్ని రాజకీయ నాయకులందరూ బలపర్చారు. దాన్ని ఒక ఉద్యమంగా తీసుకొచ్చి, ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరాం. అప్పటి సీమాంధ్ర పాలకులు ఏం చేశారు? పిట్టలు కాల్చినట్టు కాల్చేశారు. 370 మంది విద్యార్థులు, యువకులు చనిపోయారు. ఆఖరికి ఏవిధంగానైతే మభ్యపెట్టి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారో, మళ్లీ అదే విధంగా 1969వ సంవత్సరంలో రాజకీయ చర్చను ప్రారంభించారు. అప్పట్లో శ్రీమతి ఇందిరా గాంధీ గారు Eight Point Formula ఇచ్చారు. Eight Point Formula అమలు కాక ముందే మళ్లీ మభ్య పెట్టారు. ఏదైనా ఉద్యమం వచ్చినప్పుడు వీళ్లు అర చేతిలో వైకుంఠం చూపించి, మభ్య పెట్టి, మళ్ళీ గెలిచారు. తర్వాత 1972వ సంవత్సరంలో ముల్కీ.... ముల్కీ రూల్స్ ఎందుకు వచ్చాయి? 1948-1952 వరకు కేంద్రం పరిపాలించిన రోజుల్లో వలస వాదులు వచ్చారు. చదువుకున్న యువకులు లేరన్న ఆలోచనతో పక్క రాష్ట్రాలైన మద్రాసు, కర్ణాటక, ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ ప్రాంతానికి వలస వచ్చారు. ఆంధ్రులు కూడా వచ్చారు. అప్పుడు మళ్లీ నాన్‌ముల్కీ గో బ్యాక్ అని చెప్పి ఉద్యమం చేస్తే దానికి సేఫ్‌గార్డ్స్ ఇచ్చారు.

మ.1.20 GRV/KU

1972 లో ఆంధ్ర ప్రాంతం మునిగి పోతోందని రాజకీయ నాయకులు ఉద్యమం ప్రారంభించారు. జై ఆంధ్ర ఉద్యమం అన్నారు. మా ప్రాంతంలో జై తెలంగాణ అన్నారు. నేను ఆరోజు విదార్థి నాయకుడుగా ఉన్నాను. జైలుకు వెళ్ళాను. నాతోపాటు ఉన్నటువంటి సోదరులు బుల్లెట్ గాయాలతో చనిపోయారు. వారు ఆత్మహత్యలు చేసుకోలేదు. మా తెలంగాణ వీరులు 'మా రాష్ట్రం మాకు కావాలంటూ' బుల్లెట్‌లకు ఎదురెళ్ళి పోరాడారు. మరలా 1972 ఉద్యమంలో Five Point Formula, Six Point Formula ఇచ్చారు. అవి కూడా అమలు చేయలేదు. ఎప్పటికప్పుడు violate చేస్తూ వచ్చారు. ఒప్పందాల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. హామీలు కూడా అమలు

పరచలేదు. అందువల్లనే ప్రత్యేక తెలంగాణ కావాలని పరంపరగా ఉద్యమాలు వచ్చాయి. 2004వ సంవత్సరంలో, శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు పి.సి.సి. అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఏర్పడిన టి.ఆర్.ఎస్. పార్టీతో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకున్నప్పుడు సీమాంధ్ర ప్రాంత కాంగ్రెస్ పార్టీ సభ్యులకు తెలియదా? తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ ఇస్తానని ఎన్నో పర్యాయాలు హామీ ఇచ్చినప్పుడు మీరెందుకు వ్యతిరేకించలేదు? ఈ సభలో ఉన్న వారిలో చాలా మంది, ఆ రోజు కూడా ఉన్నారు. అప్పుడు ఎందుకు వ్యతిరేకించలేదు?

అదే విధంగా 2008లో ప్రణబ్ ముఖర్జీ కమిటీ వేసినప్పటి సంగతి ఒకసారి గుర్తుకు తెస్తున్నాను. Common Minimum Programme లో పెట్టినప్పుడు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఇవ్వబోతుందని తెలిసినప్పుడు, ఎందుకు అభ్యంతరం తెలుపలేదు? అదే విధంగా, 2009లో ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రత్యేక తెలంగాణ అంశం పెట్టినప్పుడు ఎందుకు అభ్యంతరం తెలుపలేదు? ఆనాటి సి.ఎల్.పి. నాయకుడు, శ్రీ కొణిజేటి రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, డిసెంబర్ 7న జరిగిన సి.ఎల్.పి. సమావేశంలో 'మన నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ గారు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుపై వివిధ పార్టీల అభిప్రాయాలు తెలుసుకొని కేంద్రానికి తెలియపరచమని అడిగారని చెబుతూ, 2009 ఫిబ్రవరి 12వ తారీఖున శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు అనుగుణంగానే మన పార్టీ ఉంటుంది' అని చెప్పారు. నేను లేచి నిలబడి '2009 ఫిబ్రవరి 12వ తారీఖున శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు స్టేట్‌మెంట్ ఇచ్చినప్పటి పరిస్థితులు వేరు. ఆరోజు ఉద్యమం ప్రజల్లో లేదు. ఈరోజు ఇదొక ప్రజా ఉద్యమంగా మారిపోయింది. ఈనాటి ఉద్యమం ఏ రాజకీయ పార్టీ చేతుల్లోనూ లేదు. ఈ అభిప్రాయం అధిష్టానానికి తెలియపరచండి' అని అంటే, మిత్రులైన కొంత మంది శాసన సభ్యులు అభ్యంతరం లేవనెత్తారు. ప్రస్తుత ముఖ్యమంత్రి, ఆరోజు స్పీకర్ కాబట్టి, ఆయన సమావేశంలో లేరు. ముఖ్యమంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య గారితో నేను వెంటనే చర్చ పెట్టమని అడిగాను. చర్చ పెడితే అది ఏ పరిస్థితులకు దారి తీస్తుందోనని అందరూ ఆలోచించి, ఏకాభిప్రాయంతో ఏక వాక్య తీర్మానం చేద్దామన్నారు. నేను అంగీకరించాను. తెలంగాణ ప్రాంత శాసన సభ్యులు అందరూ కూడా అంగీకరించారు. సోనియా గాంధీ గారి మీద విశ్వాసంతో 'అధిష్టానం ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని' ఏక వాక్య తీర్మానం చేయలేదా? తీర్మానం చేస్తున్నప్పుడు మీరు ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? చర్చ పెట్టి ఉంటే బాగుండేది కదా? కాంగ్రెస్ పార్టీతోపాటు, అన్ని పార్టీల నాయకులు కూడా తెలంగాణకు అనుకూలంగా వారి అభిప్రాయం చెప్పారు. డిసెంబరు 9న ఆనాటి హోం మంత్రి శ్రీ పి.చిదంబరం గారు ప్రకటన చేస్తే, డిసెంబరు 10న ఇక్కడ అందరూ వ్యతిరేకించారు. అధిష్టానం ఒక నిర్ణయాన్ని తీసుకున్న తరువాత సీమాంధ్ర ప్రాంత కాంగ్రెస్ నాయకులు మళ్ళీ ప్లేటు ఫిరాయించారు. డిసెంబరు 10న శాసనసభలో తీర్మానం తీసుకు వచ్చినట్లైతే, అమరులైన తెలంగాణ విద్యార్థులు ఈరోజుకి కూడా బ్రతికే ఉండేవారు. శ్రీ కొణిజేటి రోశయ్య గారు కొంత మందిని పిలిచారు. శ్రీ దివాకర రెడ్డి, శ్రీ రవీందర్ రెడ్డి మొదలగు వారిని పిలిచారు. గుస గుసలు

ప్రారంభమయ్యాయి. రాజ్యసభ సభ్యులు శ్రీ కె.వి.పి.రామచంద్రరావు గారు వచ్చారు. ఒక డ్రామా నడిచింది. తర్వాత ఏమైంది? అన్ని పార్టీల సీమాంధ్ర నాయకులు స్పీకర్ గారికి రాజీనామా పత్రాలు ఇచ్చారు. ఆ రాజీనామాలు కూడా స్వయంగా రాయకుండా, టైపు చేయించి ఇచ్చారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 'మీరు రాజీనామా చెయ్యొద్దు' అని సభ్యులను వారించి ఉన్నట్లైతే, ఆరోజే తెలంగాణ ఖచ్చితంగా వచ్చి తీరేది. కానీ, ఆయన ఆ రోజు వారించలేదు. ఆరోజు శ్రీ చిరంజీవిగారి ప్రజా రాజ్యం పార్టీ ఉండేది. వారు కూడా రాజీనామాలు చేయడంలో జత కట్టారు. ఒత్తిడిని పెంచారు. పరిస్థితి అయోమయంగా తయారయ్యింది. మా తెలంగాణ విద్యార్థులు రెచ్చిపోయారు. తర్వాత ఏం జరిగింది? 23వ తారీఖున మరొక స్టేట్‌మెంట్ వచ్చింది... జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని నియమించారు.

**మ.1.30** GYG/KU

సార్, జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీ వారు రాష్ట్రంలోని ఇరు ప్రాంతాలు తిరిగారు. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిప్రాయాలు కూడా సేకరించారు. అన్నీ అయిన తరువాతనే జస్టిస్ శ్రీ కృష్ణ కమిటి వారు ఆరు సిఫార్సులతో కూడిన నివేదిక ఇచ్చారు. నివేదికలోని ఐదవ ఆప్షన్ ప్రకారమే ఇప్పుడు ఈ బిల్లు తీసుకురావడం జరిగిందని మీకు మనవి చేస్తున్నాను. ఐదవ ఆప్షన్ గురించి నేను చదువుతాను సార్ ......

**<u>Fifth option :</u>**

"Bifurcation of the State into Telangana and Seemandhra as per the existing boundaries with Hyderabad as Capital of Telangana and Seemandhra to have a new Capital. "

ఐదవ ఆప్షన్‌లో పేర్కొన్న రెకమెండేషన్ ప్రకారమే ఇప్పుడు ఈ బిల్లును తీసుకురావడం జరిగింది తప్ప ఈ బిల్లు ఆ సిఫార్సులకు ఏమాత్రం విరుద్ధంగా లేదు. మీకు పంపిస్తాను కావాలంటే మీరు కూడా చూసి చెప్పాలి సర్. కాబట్టి జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీ యొక్క సిఫార్సులలోని ఐదవ ఆప్షన్ మేరకే ఈ బిల్లు ఈ సభలోకి తీసుకురాబడిందని మీకు తెలియజేస్తున్నాను. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్న తరువాతనే ఇది శాస్త్రీయ పద్ధతులలో, ప్రజాస్వామ్యబద్ధంగా చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఒక్క పార్టీ అని కాదు సార్ అన్ని పార్టీలు కూడా తమ అభిప్రాయాలు చెప్పారు. తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అన్ని కమిటీల అభిప్రాయాలు సేకరించిన తరువాత ఒక నిర్ణయానికొచ్చారు. అందుకు గాను తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన తెలుగుదేశం నాయకులను నేను అభినందిస్తున్నాను. వాళ్లు కమిటీ వేసిన ప్రకారం వారి ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టారు. ఇప్పుడు ఎందుకు వెనక్కుపోతున్నారు సార్?

నేను మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుగారిని అభినందించాలనుకున్నాను. మొన్న సిడబ్ల్యూసీలో నిర్ణయం ప్రకటించిన తరువాత వారు కొత్త సీమాంధ్ర రాజధాని నిర్మాణం కోసం నాలుగైదు లక్షల కోట్లు ఇవ్వాలని వారు ఇచ్చిన సలహాకు మేము హర్షించాలనుకున్నాను. ఆ సలహా ఇప్పుడేమైంది సార్? వారు గుంటూరుకు వెళ్లిన తరువాత దానిని మరిచిపోయారా అని అడుగుతున్నాను. గుంటూరుకు వెళ్లినప్పుడు ఎన్‌డిఏ ప్రభుత్వ హయాములో తానే తెలంగాణాను అడ్డుకున్నానని చెప్పారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఇ.దయాకర్ రావు గారిచే అంతరాయం )

నేను మాట్లాడిన తరువాత వారు మాట్లాడవచ్చు సార్ నన్ను పూర్తి చేయనివ్వండి.

MR.DEPUTY SPEAKER: దయాకర్ రావు గారూ, ప్లీజ్ సిట్ డౌన్..... Please take your seat.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః సార్, అదే కాదు. 17 డిసెంబర్ నాడు రోశయ్య గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అభిప్రాయ సేకరణ చేసేటప్పుడు వాళ్లు వెళ్లలేదా? అంతే కాకుండా డిసెంబర్ తొమ్మిది నాడు మీరు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టండి.... మేం సపోర్ట్ చేస్తామని కూడా అన్నారు. మరి ఇప్పుడేమయింది సార్? వాళ్లతో రాజీనామాలు చేయిస్తారా సార్? ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తారా? కాని ఈ రోజు నిజంగా సోదరులు దయాకర్ రావు గారిని అభినందిస్తున్నాను. వారు ఇక్కడ బాగానే మాట్లాడతారు. అవసరమైతే తెలంగాణాకు అనుకూలంగా వారు రాజీనామా చేసి బయటికి వస్తామని కూడా అంటారు. కాని వారికి అంత ధైర్యముందా బయటికి రావడానికి? వారికి నిజంగా అంత ధైర్యముంటే తెలంగాణా తెలుగుదేశం పార్టీ అని పెట్టుకొని బయటికి రమ్మని తెలియజేస్తున్నాను. కాని వారికి ఆ ధైర్యం లేదు. వారు వారి నియోజకవర్గంలో ఎలా తిరుగుతారు? వారి ప్రజలు వారిని తిరగనిస్తారా అని అడుగుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఇ.దయాకర్ రావు తనకు మాట్లాడడానికి అవకాశమివ్వాలని డిమాండ్ చేస్తూ సభకు అంతరాయం గలిగించసాగారు. మరో సభ్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డి ఆయనకు అవకాశమివ్వాలని కోరుతూ పోడియం వద్దకు వెళ్లారు.)

MR.DEPUTY SPEAKER: Please take your seat.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః 2009లో వాళ్లు ఎవరితో పొత్తు పెట్టుకున్నారు సార్? టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోలేదా? ఏ విధంగా పెట్టుకున్నారు సార్ వాళ్లతో పొత్తు?

తెలంగాణా ఇస్తామనే కదా టిఆర్ఎస్‌తో ఆ రోజున పొత్తు పెట్టుకున్నారు. 2004లో టిఆర్ఎస్ పార్టీతో పొత్తుపెట్టుకున్నప్పుడు ఆ రోజున ఓడిపోయిన తెలంగాణా కాంగ్రెస్ సభ్యులకు తెలియదా సార్? ఆరోజున ఎందుకు అభ్యంతరం తెలుపలేదు? అదేవిధంగా 2009లో టిఆర్ఎస్ పార్టీతో తెలుగుదేశం పార్టీ పొత్తుపెట్టుకున్నప్పుడు గౌరవ సభ్యులు పి.కేశవ్ గారు ఎందుకు అభ్యంతరం చెప్పలేదని నేను అడుగుతున్నాను.

శ్రీ ఇ.దయాకర్ రావుః స్పీకర్ సర్, సోదరులు దామోదర్ రెడ్డి గారు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు గురించి, తెలంగాణాకు జరిగిన అన్యాయం గురించి చెబితే అభ్యతరం లేదు. వాళ్ల పార్టీలోని ద్వంద్వ వైఖరి గురించి చెబితే కూడా మేం అభ్యంతరం చెప్పం. కాని గుంటూరు సభలో మా తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీగా వున్నప్పుడు ఆ రోజున సమైక్యవాదానికి కట్టుబడి వున్నాం కాబట్టి తెలంగాణాకు సపోర్ట్ చేయలేకపోయాం. ఈ రోజున తెలంగాణా కోసం నిర్ణయం తీసుకున్నాం కాబట్టి తెలుగుదేశం పార్టీగా తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి వున్నామని క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ కట్టుబడే వున్నది. సమ న్యాయం అంటున్నాము. మీ పార్టీలో కిరణ్ కుమార్ రెడ్డి గారి లాగానో ,బొత్స సత్యనారాయణ గారి లాగానో ఇంకొకరో, ఇంకొకరిలాగానో వ్యతిరేకించడం లేదు. మా నాయకుడు ఒకటే చెబుతున్నారు. అక్కడ (సీమాంధ్రకు ) కూడా న్యాయం చేయాలని చెబుతున్నారు తప్ప తెలంగాణాకు వ్యతిరేకంగా ఎక్కడా మాట్లాడలేదు. ఆ విషయానికి కట్టుబడి వున్నారు. మీ కిరణ్ కుమార్ రెడ్డి గారు ఏమి మాట్లాడుతున్నారు? మీ బొత్స సత్యనారాయణ గారు ఏమి మాట్లాడుతున్నారు?

తెలుగుదేశం పార్టీకి తెలంగాణా ఫోరమ్ పెట్టుకున్నాం. మీకు దమ్మున్నదా? మీరు ఫోరమ్ పెట్టుకోండి. సెపరేట్ వింగ్ ఒకటి ఏర్పాటు చేసుకోండి. మీరు తెలంగాణా ఇచ్చేటోళ్లే కదా? మీరు ఇచ్చేవాళ్లు కాబట్టి తెలంగాణా కమిటీ ఒకటి ఎందుకు ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు? మా తెలంగాణా ఫోరమ్ కమిటీని మా నాయకుడు ఎలాట్ చేశారు? మీరు ఆదర్శంగా తీసుకోండి.

రెండవది..... తొమ్మిదిన్నర సంవత్సరాల కింద మీరు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కొన్ని వేల మంది విద్యార్థులు చనిపోయినా ఇంకా చెలగాటమాడుతున్నారే? ఇంకా నాటకమాడుతున్నారే? మీ కాంగ్రెస్ పార్టీనే ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదే? మీరు అధికారంలో వుండి ........ (మైకు ఆపుచేయబడింది)

MR.DEPUTY SPEAKER: Enough..... please sit down. దామోదర్ రెడ్డి గారూ మాట్లాడండి....

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః అధ్యక్షా, వారు మాకు ఏదో సవాల్ చేసినట్లు మాట్లాడుతున్నారు. నేను మీ ద్వారా వారికి చెప్పేదేమంటే కిరణ్ కుమార్ రెడ్డి గారు తీసుకోకపోతే ఏమి సార్? మా ఎఐసిసి నాయకురాలు సోనియా గాంధి గారు నిర్ణయం తీసుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు తీసుకున్నా ఒకటే తీసుకోకపోయినా ఒకటే. మా ఎఐసిసి అధ్యక్షురాలు సిడబ్ల్యుసీలో నిర్ణయం తీసుకున్నారు. మీరు తీసుకుంటారా? మీకు ఇక్కడేమి వుంది పార్టీ? కిరణ్ కుమార్ రెడ్డి గారు గానీ, సీమాంధ్ర ప్రాంత మంత్రులు కానీ తీసుకున్నా, తీసుకోకపోయినా మాకేమీ అవసరం లేదు. మా ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ గారు తీసుకున్నారు. సిడబ్ల్యుసి ద్వారా మా హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. మీ నాయకులతో చెప్పించండి.

(తెలుగు దేశం సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః రేవంత్ రెడ్డి గారూ, నో రన్నింగ్ కామెంటరీ ప్లీజ్........

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః సార్, టిఆర్ఎస్ పార్టీని నిజంగా అభినందిస్తున్నాను. ఆ పార్టీ పెట్టినప్పట్నుంచి ప్రత్యేక రాష్ట్రమొక్కటే మా నినాదం ......... ప్రత్యేక రాష్ట్రమొక్కటే మా అజెండా అంటూ ఒకే మాట మీద నిలబడినందుకు, దాని కోసం వాళ్ల పదవులు కూడా వదలుకున్నందుకు నేను వాళ్లను అభినందిస్తున్నాను. వాళ్లకు రెండు కళ్ల సిద్ధాంతం లేదు. రెండు నాల్కల ధోరణి లేదు.

మ.1.40 NI/KU

ఇప్పటికి కూడా మా నాయకురాలు మాట తప్పదు, మడమ తిప్పదు. వేరే నాయకుల మాదిరిగా కాదు. అందుకే నాలుగున్నర కోట్ల తెలంగాణా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మీద, సోనియా గాంధీగారి మీద విశ్వాసం ఉంది. అందుకే నేము ఎక్కడికి వెళ్లినా జేజేలు కొడుతున్నారు. రేపు ఎన్నికలలో తెలంగాణా రాష్ట్రంలో మరల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వస్తుంది, తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని చెబుతున్నాను.

ప్రజా రాజ్యం పార్టీ మా పార్టీలో విలీనమైంది. ఆ రోజు డిసెంబర్ 7వ తేదిన రోశయ్యగారు అభిప్రాయ సేకరణ చేసినప్పుడు వాళ్లు కూడా వెళ్లారు. ఆ రోజు వారు మేము కూడా మద్దతు పలుకుతామన్నారు. ఆ రోజు ఉన్న శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు అయిన తరువాత సోనియా గాంధీగారు తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడడం సమంజసమా? సిపిఐ శాసనసభ్యులు సాంబశివరావుగారు చెప్పారు. ఒకప్పుడు సమైక్యాంధ్ర, విశాలాంధ్ర కావాలని అన్నారు. తెలంగాణా ప్రాంత ప్రజల మనోభావాలు తెలుసుకొని తెలంగాణా రాష్ట్రానికి సపోర్టు చేస్తున్నారు. వారిని పూర్తిగా అభినందిస్తున్నాను. సిపిఎమ్ పార్టీ శాసనసభ్యుడిని కూడా అభినందిస్తున్నాను. తెలంగాణాకు వ్యతిరేకులు అయినా ఒకటే నినాదంతో ఉన్నారు. అక్కడ

రెండు కళ్ల సిద్ధాంతం లేదు. రెండు నాలుకల ధోరణి లేదు. ఒకటే సిద్ధాంతంతో ఉన్నారు. మేము విశాలాంధ్రకు సపోర్టు చేస్తామన్నారు. ఒక సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న పార్టీ సిపిఎమ్ పార్టీ. ఎమ్ఐఎమ్ పార్టీ వాళ్లు కూడా తమకు అభ్యంతరం లేదు కాని మేము సమైక్య ఆంధ్ర అంటున్నారు. ఈ బిల్లు ప్రజాస్వామ్యబద్ధంగా రూపొందించబడింది. సిడబ్ల్యుసిలో నిర్ణయం తీసుకున్న తరువాత క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్న తరువాత రాష్ట్రపతిగారు ఈ బిల్లు పంపించారు. ఒక్క రోజులో తీసుకున్న నిర్ణయం కాదు. రాత్రి పూట కల వస్తే పొద్దున తీసుకున్న నిర్ణయం కాదు. ఇది శాస్త్రీయంగా జరిగింది.

దేశంలో ఉన్న అన్ని నేషనల్ పార్టీలు ప్రణబ్ ముఖర్జీకి ఉత్తరం వ్రాశాయి. మొత్తం 27 పార్టీలుంటే 24 పార్టీలు ఉత్తరాలు ఇచ్చాయి. అందులో 21 పార్టీలు తెలంగాణాకు సపోర్టు చేశాయి. చిన్నా చితకా పార్టీలు కాదు. అన్నీ పెద్ద పార్టీలే. నలుగురు ప్రధాన మంత్రులు వి.పి. సింగ్ గారు, ఐ.కె. గుజ్రాల్‌గారు, చంద్రశేఖర్‌గారు, దేవెగౌడగారు చిన్న రాష్ట్రాలకు సపోర్టు చేశారు. ఇంకా జార్జ్ ఫెర్నాండేజ్, ప్రెసిడెంట్ – జనతాదళ్, ప్రకాశ్ సింగ్ బాదల్, ప్రెసిడెంట్ – శిరోమణి అకాలిదళ్, మాయావతి, ప్రెసిడెంట్ –బహుజన్ సమాజ్‌వాది పార్టీ, లల్లూ ప్రసాద్ యాదవ్, ప్రెసిడెంట్ – రాష్ట్రీయ జనతాదళ్, డా.ఎస్. రామదాసు, ఫౌండర్ ప్రెసిడెంట్ – డిఎమ్‌కె పార్టీ, శిబు సోరెన్, ప్రెసిడెంట్ – జెఎమ్ఎమ్ పార్టీ, రామ్ విలాస్ పాశ్వాన్, ప్రెసిడెంట్ – లోక్‌జన్‌శక్తి పార్టీ, మహబూబ్ మిరాజ్, ప్రెసిడెంట్ – పీపుల్సు డెమొక్రటిక్ పార్టీ, అజిత్ సింగ్, ప్రెసిడెంట్ – రాష్ట్రీయ లోక్‌దళ్ అండ్ అదర్స్, తతిమా పార్టీ నేతలు అంతా మాట్లాడి ప్రత్యేక తెలంగాణా అవసరమని చెప్పే భావంతో ఉత్తరాలు వ్రాసిన సంగతి గుర్తు చేస్తున్నాను. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ, టిడిపి, టిఆర్ఎస్, సిపిఎమ్ పార్టీ, మజ్లిస్ పార్టీలు మాకు అభ్యంతరం లేదని చెప్పాయి.

నిన్న వైఎస్ఆర్‌సిపి సభ్యులు మాట్లాడారు. ఆర్టికల్ –3 ప్రకారం చేస్తే మాకు అభ్యంతరం లేదు అది మా చేతులలో లేదని అన్నారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సమాధి మీద ప్రమాణం చేశారు. కాని విజయమ్మగారు పరకాల ఎన్నికలలో ఏమి మాట్లాడారు తరువాత కాదని చెప్పారు. ఇప్పుడు వారు యు – టర్న్ తీసుకున్నారు. అది కూడా రెండు కళ్ల సిద్ధాంతమే. అందుకే తెలంగాణా రాష్ట్రం ఏర్పడుతుంది. ఎలక్ట్రానిక్ మీడియాలో చూసే ఉంటారు. వైఎస్ఆర్‌సిపిలోకి వివిధ పార్టీల నుండి వెళ్లారు. కొన్ని నియోజక వర్గాలలో పోటీ చేయాలని వెళ్లారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నిర్ణయం తీసుకున్నాక బయటకు వచ్చి ఒప్పుకోలేదు. మా సోదరి ఎక్స్ మినిస్టర్ కొండా సురేఖ, మురళి దంపతులు పాపం ఆవేశంతో వైఎస్ఆర్‌సిపి పార్టీలోకి వెళ్లారు. మురళిగారు మాట్లాడుతూ వారు ధోకా చేశారని అన్నారు. నిజమే. తెలంగాణా ప్రజలను ధోకా చేశారు. వాళ్లను నమ్ముకున్న వారిని, వాళ్ల పార్టీలో చేరిన వారిని ధోకా చేసిన సంగతి గుర్తు చేస్తున్నాను. ఇది ప్రజాస్వామ్యబద్దంగా తీసుకున్న నిర్ణయం కాదా? ప్రజాస్వామ్యం అంటే ఏమిటి? ఇక్కడ అన్ని పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి.

ఈ శాసనసభలో సీమాంధ్ర శాసనసభ్యులు ఎక్కువ మంది ఉన్నారు, తెలంగాణా శాసన సభ్యులు 119 మంది ఉన్నారు. వాళ్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఇటువంటి సమస్య వస్తుందని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ –3 పెట్టారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాజ్యాంగ విరుద్ధంగా ఉందంటున్నారు. ఈ సమస్య ఎప్పటికైనా ఉంటుంది. ఈ శాసనసభ తీర్మానం కావాలంటే ఈ జీవితంలోనే కాదు, ఎప్పుడూ కాలేదు. తెలంగాణా ప్రాంతంలో ఓటింగ్ పెడితే ఎవరైనా మాకు తెలంగాణా వద్దంటే అది సమంజసమే కాని ఇంత పెద్ద సభలో వాళ్లు మెజారిటీగా ఉండి, మేము మైనారిటీలుగా ఉంటే ఎలా? ఆ విధానం ఎలా అమలు జరుగుతుంది? కాని శాసనసభకు ఆ అవకాశం ఉందా? కేంద్రం చేయవలసి ఉంది. పార్లమెంట్ చేయాలి. ఈరోజు అమెండ్‌మెంట్స్ ఇచ్చారు. సమయాన్ని ఇవ్వాలని అంటున్నారు. కొంతమంది ఇది ఫెడరల్ గవర్నమెంట్ అని అన్నారు. నిజమే. This is not United States of America, this is Union Government of India.

మ.1.50 TMK/KRR

సార్, ఒకవేళ పూర్తి అధికారాలు శాసన సభలకు ఇచ్చేస్తే దేశం ఐక్యంగా ఉంటుందా మీరే చెప్పండి. జమ్మూ, కాశ్మీర్ వాళ్లు మాకు పాకిస్తాన్ కావాలంటారు. తమిళనాడు వాళ్లు మేము శ్రీలంకతో కలుస్తామంటారు. ఇది సమంజసమేనా? సార్, మాకు అధికారాలు కావాలి, సభలో మేము మెజారిటీ వున్నాం, మాకే పెత్తనం కావాలి అంటే కేంద్రం పెత్తనం చేయాల్సిన అవసరం లేదా? ఇలాంటి సమస్యలు వస్తాయనే ఆలోచనతో రాజ్యాంగంలో పొందుపరిచారు. ఆరోజు this is not a United States of America, this is a Union Government of India అన్నారు. ఆ విషయాన్ని మనం పరిగణనలోకి తీసుకోవాలి. ఈరోజు రాజ్యాంగ వ్యతిరేకం అంటున్నారు. రాజ్యాంగ వ్యతిరేకం ఏ విధంగా అవుతుంది ఒక్కసారి ఆలోచించమని అడుగుతున్నాను. అదే విధంగా ఎస్ఆర్‌సీ లో భాషా ప్రయుక్త రాష్ట్రాలంటున్నారు. దార్ కమిటీ ఏమి చెప్పింది, ఏ విధంగా ఉన్నది? సార్, భాషా ప్రయుక్త రాష్ట్రాలకు మేము వ్యతిరేకం కాదు. ఒక దురదృష్టకరమైన విషయం ఏమిటంటే సభా నాయకులే దీనిని వ్యతిరేకిస్తున్నట్లు కనబడుతున్నది. నేను ఇప్పటికి కూడా వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ బిల్లుకు పూర్తి మద్దతు పలకాలని కోరుతున్నాను. ఎందుకంటే ఆయన హైదరాబాదీ. హైదరాబాద్‌లో పుట్టారు. హైదరాబాద్‌లో చదువుకున్నారు. హైదరాబాద్‌లో వుంటున్నారు. భవిష్యత్తులో కూడా ఉండబోతున్నారు. అందుకనే ఈ తెలంగాణ బిల్లుకు సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉంది.

సార్, భాషా ప్రయుక్త రాష్ట్రాలంటున్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న వాళ్లెవరూ కూడా భాషా ప్రయుక్త రాష్ట్రాలకు వ్యతిరేకం కాదు. సార్, one language one state కాదు సార్, one state one language sir. రెండు రాష్ట్రాలుంటే తప్పు లేదు సార్. ఈ దేశంలో హిందీ భాషను మాట్లాడే రాష్ట్రాలు 10 ఉన్నాయి. హిందీ అధికార భాష, బీహార్, చత్తీస్‌గడ్, అరుణాచల్‌ప్రదేశ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్ ఈ విధంగా

పది రాష్ట్రాల్లో ప్రజలు హిందీ మాట్లాడుతున్నారు. రెండు రాష్ట్రాలుంటే తప్పేమిటని నేను అడుగుతున్నాను. మీరు, మేము అన్నదమ్ముల్లా కలిసివుండే ప్రయత్నం చేద్దాం. ప్రజలు కలిసి వుండాలి గానీ రాష్ట్రాలు విడిపోతే తప్పు లేదు. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి నాకు బాగా తెలుసు. వాగ్దానాలు చేస్తారు. అగ్రిమెంట్ చేస్తారు. ఒక్కటి కూడా అమలు పరచలేదు. అన్నీ ఉల్లంఘనలే. మీకు తెలంగాణ రాష్ట్రం ఎందుకు కావాలని అడుగుతున్నారు. మంచి ప్రశ్నే. అందుకు నేను వెయ్యి కారణాలు చెబుతాను. ఒక్క కారణం కాదు. అభివృద్ధి ఏ విధంగా జరిగింది? ఇతర ప్రాంతాలతో పోల్చి చూస్తే ఇచ్చిన హామీలను పక్కనబెట్టారు. దోపిడీ చేస్తున్నామని మమ్మల్ని పదే పదే అంటున్నారు. మేము దోపిడీ చేస్తున్నామో, చేయడం లేదో చెప్పలేను గానీ దోపిడీకి మాత్రం గురవుతున్నాం సార్. మేము దోపిడీ చేయడం గాదు దోపిడీకి గురయ్యాం సార్. ఆరోజు నుంచి ఈరోజు వరకూ పెద్ద మనుషుల ఒప్పందంలో ఒక్క అంశాన్నైనా పరిగణనలోకి తీసుకుని అమలు చేశారా?

సార్, భూములు కొనేటప్పుడు అగ్రిమెంట్స్ ఏమీ వుండవు. తెలంగాణ కౌన్సిల్ అనుమతి తీసుకోమంటే ఎవరన్నా అనుమతి తీసుకున్నారా? లక్షల ఎకరాలు సీమాంధ్ర ప్రాంతం వాళ్లు ఈ ప్రాంతంలో కొన్నారు. ఎవరన్నా అనుమతి తీసుకున్నారా? మేము అభివృద్ధి చేసామని చెబుతుంటారు. ఏమి అభివృద్ధి చేశారు? మా రైతుల దగ్గర వందల, వేల రూపాయలకు ఎకరాలు కొని అదే భూమిని బ్యాంకులలో తాకట్టు పెట్టి లక్షల, కోట్ల రూపాయలు గడించారు. నేషనల్ హైవేకు అటూ, ఇటూ 200 కిలోమీటర్లు ఎవరివి? సీమాంధ్ర వాళ్లు కొన్నారు. వాటికి పర్మిషన్ ఉందా? సీమాంధ్ర వాళ్లు ఇండస్ట్రీస్ పెట్టుకుంటే మా రైతులు పాలేర్లుగా బ్రతుకుతున్నారు. ఉదాహరణకు నల్గొండ జిల్లాలో ముడి సరుకు లేదు, మార్కెట్ లేదు, అక్కడ సబ్సిడీ కొరకు పరిశ్రమలు పెట్టారు. మీరు ఖమ్మం వెళుతుంటే దారిలో చూడండి సార్. అక్కడ కామినేని హస్పిటల్ ప్రక్కన ఓసిటిఎల్ అని ఉంటుంది. ఆ ఓసిటిఎల్‌లో తయారు చేసే ముడి సరుకు మన దగ్గర లేదు. మార్కెట్ మన దగ్గర లేదు. సబ్సిడీ కొరకు పెట్టారు. మన ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలొస్తాయనే ఆలోచనతో మేమున్నాం. కానీ చీపురు పట్టి ఊడ్చేవాళ్లు కూడా మన ప్రాంతం వాళ్లు లేరు సార్. మన ప్రాంతంలో పరిశ్రమలు పెట్టుకుని మన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు అర్హులైన వారికే ఉద్యోగాలివ్వమన్నాం కానీ ఇస్తున్నారా?

తెలంగాణ ప్రాంతంలో మనకు లైమ్ స్టోన్స్ చాలా ఉన్నాయి. చాలా ఫ్యాక్టరీలు వచ్చాయి. కానీ దుమ్ము, ధూళి తెలంగాణ ప్రాంతం వాసులు పీలుస్తున్నారు. ఉద్యోగాలు మాత్రం సీమాంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన వారికి వచ్చాయి. చివరకు అటెండర్ పోస్టు కూడా ఇచ్చే ప్రశ్న లేకుంటే ఎంత వరకు చూడమంటారు మమ్మల్ని? సార్, 1956లో జెంటిల్‌మేన్ అగ్రిమెంటు అయితే పోనీ అనుకున్నాం. 1969లో ఉద్యమం వచ్చింది. మరలా మమ్మల్ని మభ్య పెట్టారు. ఒక మహానుభావుడు చెబుతారు, వాళ్లనే మనం తీసుకు వచ్చామని. ఎక్కడ తీసుకు వచ్చాము సార్? ఆరోజు ఈ ప్రాంతానికి వచ్చేటప్పుడు ఏ విధంగా వచ్చారు, దణ్ణం పెట్టుకుంటూ వచ్చారు. ఈరోజు ఏమి

చేస్తున్నారు? ఆరోజు కాళ్లు పట్టుకున్నారు, ఈ రోజు కాళ్లు గుంజుతున్నారు. ఇది తప్ప ఇంకేమీ లేదు. ఇంత అన్యాయమా?

సార్, ఇరిగేషన్ డెవలప్ చేశామని అంటున్నారు. తెలంగాణ రాకముందు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడక ముందు నందికొండ ఉండేది. దానిని నాగార్జున సాగర్‌కు కుదించారు. మద్రాసు గవర్నమెంటులో సీమాంధ్ర ప్రాంతం ఉన్నప్పుడు ఏమి ఒప్పందాలు చేసుకున్నాం? వాళ్లకు ఎంత నీరు, మనకు ఎంత నీరు.. ఈరోజున ఎవరికి నీరు ఎక్కువ వస్తోంది? సార్, మీకు బాగా తెలుసు. కెఎల్‌రావు గారు ఉన్నప్పుడు వచ్చిన లెఫ్ట్ కెనాల్‌లో 30 కిలోమీటర్లు తగ్గించి విజయవాడ దగ్గర జగ్గయ్యపేట వైపుకు తీసుకు వెళ్లారు ఇది అన్యాయం కాదా?

మ.2.00 TMK/ASV

సార్, లెవల్స్‌ను తగ్గించి నీటిని తీసుకు వెళ్లారు. దాని వలన 30 కిలోమీటర్లు నల్గొండ భూభాగం నుంచి పోయింది. ఆయకట్టు తగ్గిపోలేదు. సార్, సీమాంధ్ర ప్రాంతం నుంచి కేశవ్ గారు అనంతపూర్ జిల్లా గురించి చెప్పారు. నేను గోదావరి జిల్లాల గురించి చెబుతారనుకున్నాను. కృష్ణా, గుంటూరు జిల్లాల గురించి చెబుతారనుకున్నాను. కానీ ఆయన చెప్పలేదు. ఎందుకంటే ఆయనకు కూడా బాగా తెలుసు. అక్కడ పంటలు సస్యశ్యామలంగా ఉన్నాయి. అయ్యా మూడు పూటలా బిర్యానీ తినండి కానీ మేము గుప్పెడు అన్నం కొరకు తహతహలాడుతున్నాం. 1963 లో ఆరోజున పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గోదావరి మీద పోచంపాడు ప్రాజెక్టు కట్టాలని ప్రణాళిక తయారు చేసారు. తరువాత ఏమైంది? 1963 లో పునాది రాయి వేసింది ఈరోజు వరకూ పూర్తి కాలేదు. మీ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి ఇదా అని నేనడుగుతున్నాను. ఇప్పటి వరకూ నా నియోజక వర్గంలో గానీ, ఖమ్మం లో గానీ వరంగల్ జిల్లాలో గానీ పోచంపాడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులు రెండు ఫేజుల పనులు చేశారు. మాకు తొందర లేదు. దయాకర్‌రావు గారి నియోజక వర్గం దాంట్లో వస్తుంది. మా నర్సింహులు గారి నియోజక వర్గం కూడా దాంట్లో వస్తుంది. నేను ఆ సోదరులను అడుగుతున్నాను. తేదీ 06.03.1996లో ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారు పునాది రాయి వేయడానికి వచ్చారు. నేను ఆరోజు తుంగతుర్తి నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. రూ.950 కోట్లు శ్రమదానంతో చేసుకోమన్నారు. నాకు బాధేసింది. శ్రమదానంతో రూ.950 కోట్లు చేసుకోగలుగుతామా? 2004వ సంవత్సరం వరకు కూడా ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. పునాదిరాయి కూడా సమాధి రాయిగా మిగిలిపోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పనులు చేపట్టాము. ఇంకా పూర్తి కాలేదు. మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మా నియోజక వర్గానికి వచ్చినప్పుడు చెప్పాను. గోదావరి జలాలు 80, 90 చెరువులకు మాత్రమే నింపగలుగుతున్నాం. తూములు లేవు, పంట కాలువలు లేవు. 1963లో పునాది రాయి వేసిన దానికి ఇవాల్టి వరకూ పూర్తి చేయకుండా ఉంటే ఏ విధంగా తెలంగాణ అభివృద్ధి జరుగుతుంది?

సార్, 1964 లో ఏదైతే జనగామ–తుంగతుర్తి–సూర్యాపేట ఈ ప్రాంతాలు నీటి వసతి కల్పించకుంటే ఎడారిగా మారిపోయే ప్రమాదముందని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారు హెచ్చరించారు. ఇవాల్టి వరకూ నీళ్లు లేవు. మా ప్రాంతం ఎడారిగా మారిపోతోంది. కాలువలు వచ్చాయి కానీ నీళ్లు లేవు. ఇది అన్యాయం కాదా? ఇంకెన్ని రోజులు ఓపిక పట్టాలి. మా తాత పని అయిపోయింది, మా నాన్న గారి పని అయిపోయింది, ఇవేళ నా పని కూడా అయిపోయింది. నా కొడుకు వచ్చాడు. నా కొడుకు పని కూడా అయిపోతుంది ఆ నీళ్లు వచ్చేసరికి. నాగార్జున సాగర్ కట్టుకున్నాం. మా అన్న జానారెడ్డి గారు ఎంతో శ్రమ పడ్డారు. నీళ్లు వచ్చిన తరువాత కూడా ఈరోజు వరకు కూడా టెయిల్ ఎండ్‌కు వెళితే నీళ్లు లేవు. లిఫ్టులు పెట్టుకున్నాము. మాకో న్యాయం, ఆంధ్ర ప్రాంతానికో న్యాయమా? రైట్ కెనాల్‌లో లిఫ్టులు మొన్నటి వరకూ ప్రభుత్వం భరించింది. కానీ మా ప్రాంతంలో రైతులు ఖర్చు పెట్టుకోవాలా? మోట్లార్లు కాలిపోతే బాగు చేయించుకోలేని పరిస్థితి ఉంది. జానారెడ్డి గారు ప్రయత్నం చేసారు. మా తమ్ముడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు రోజూ నియోజక వర్గానికి వెళుతున్నాడు. రోజూ నియోజక వర్గంలోనే ఉంటాడు. ముఖ్యమంత్రి గారితో కొబ్బరి కాయ కొట్టించాడు, జానారెడ్డి గారితో కొబ్బరి కాయ కొట్టించాడు. అయినా నీళ్లు లేవు. ఏమి చేస్తాం సార్? నాగార్జున సాగర్ ఎప్పుడో పూర్తయింది కానీ ఇప్పటి వరకూ కూడా టెయిల్ ఎండ్‌కు నీళ్లు లేవు. ఇదీ పరిస్థితి.

సార్, కొన్ని ప్రాజెక్టుల గురించి మాత్రమే నేను చెప్పగలుగుతున్నాను. 1963లో మూసీ ప్రాజెక్టు కట్టారు. మాకు నీళ్లు రావు. ఒక సంవత్సరం నీళ్లు వచ్చాయి. కింద సర్క్యూట్ ఉంటుంది. వాటి షట్టర్స్ వంగిపోయాయి. అవి వంగిపోయినా మాకు నిధులివ్వలేదు. నేను నీళ్లు పోతున్నాయని అధికారులతో కొట్లాట పెట్టుకుంటే సిమెంటు వేసి పూడ్చేశారు. అక్కడ ఇసుకంతా పేరుకు పోయింది. రిజర్వాయర్ కెపాసిటీ తగ్గింది.క్రింది పొలాలు ఎండి పోతున్నాయి. మొన్న ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు రూ.45 కోట్లు అవుతుంది ఇవ్వమన్నాను. నేటి వరకూ ఇవ్వలేదు. కానీ ఇస్తారనే నమ్మకముంది.

సార్, గతంలో ఇండస్ట్రీస్ లేవని చెప్పుకుంటూ వచ్చారు. గతంలో ఇండస్ట్రీస్ ఏమున్నాయన్నారు. ఆరోజు మా ప్రభుత్వంలో హైదరాబాద్ స్టేట్‌లో ఇండస్ట్రీస్ లేవా? చాలా ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఆంధ్ర ప్రాంతం కన్నా ముందు హైదరాబాద్ రాష్ట్రానికి కరెంటు వచ్చింది. కానీ ఈరోజు చీకటిమయం. కరెంటు లేదు. రైతులకు ఏడు గంటల కన్నా తక్కువ విద్యుత్ ఉంటోంది. జనరేషన్ అక్కడ ఎక్కువున్నది. డిమాండ్ మనకు ఎక్కువుంది. వాళ్లకు కెనాల్ ఇరిగేషన్ ఉంటే, మనం బోర్లు కొట్టుకోవాలి. బక్కచిక్కిన రైతులను చూస్తే మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్ లాంటి మెట్ట ప్రాంతాలకు వెళితే కళ్ల వెంబడి నీళ్లు వస్తాయి సార్. బోరు వేసుకుంటే 200, 300, 400, 500 అడుగుల దాకా వెళ్లాల్సి వస్తుంది. దీనికేమన్నా ప్రభుత్వం ఇస్తుందా? కెనాల్ ఇరిగేషన్ అయితే ప్రభుత్వం ఖర్చు భరిస్తుంది. ప్రాజెక్టులు కడితే ప్రభుత్వం ఇస్తుంది. మోటార్లు స్వయంగా రైతులు డ్రిల్ చేసుకుంటున్నారు. ఒక్కొక్క బోరుకు ఎంతవుతుంది? బక్కచిక్కిన రైతులు బోర్లు

వేసుకోగలుగుతారా? అయినా కూడా రైతులు కష్టపడి పనిచేసుకుంటున్నారు. సార్, ఒక వైపు నుంచి గోదావరి, మరొక వైపు నుంచి కృష్ణ నీళ్లు వెళుతున్నాయి. కానీ మాకు మంచి నీళ్లు లేవు.

సార్, గౌరవ సభాపతి గారు మా నల్గొండ ప్రాంతానికి వచ్చారు. ఫ్లోరైడ్‌తో కాళ్లు, చేతులు వంకర్లు పోయి 30, 35 సంవత్సరాలకే ముసలి వాళ్లైపోతున్నారు. వెంట్రుకలు తెల్లబడుతున్నాయి. పాపం స్పీకర్ గారు మా ప్రాంతానికి వచ్చి మంచినీటి పథకం కొరకు ప్రణాళిక చేపట్టారు. అమలయిందా, అది అమలు కాదు. మా ఆర్‌డబ్ల్యూఎస్ మంత్రి జానారెడ్డి గారిని ఒక్కో జిల్లాకు రూ.500 కోట్లు, రూ.600 కోట్లు ఇస్తారు. మాకు కనీసం రూ.50 కోట్లైనా ఇవ్వమని అడిగాను.

మ.2.10 BVK/ASV

అది నా చేతుల్లో లేదన్నారు. కానీ చిత్తూరు జిల్లాకు తాగునీటి కోసమని ఇన్‌ఫ్రాక్చర్ కార్పోరేషన్ ద్వారా రూ.5000 కోట్లు మంజూరు చేశారు. అలా ఇచ్చినందుకు మాకు అభ్యంతరం లేదు. చిత్తూరు జిల్లా ప్రజలు కూడా నీరు తాగాలి. మాకు కనీసం రూ.50 కోట్లు అయినా ఇవ్వమని అడిగాను. అలా రాష్ట్ర బడ్జెట్ అంతా చిత్తూరు జిల్లాకు తీసుకుపోతే రాష్ట్రం సమగ్రంగా ఏ విధంగా అభివృద్ధి జరుగుతుందో ఒకసారి ఆలోచించండి.

మిత్రులు రఘువీరా రెడ్డిగారు వ్యవసాయ శాఖ మంత్రిగా 90 శాతం బడ్జెట్‌ను ఆయనే తీసుకెళతారు. హార్టికల్చర్ కూడా ఆయనే తీసుకెళతారు. ఆర్ అండ్ బి మంత్రి గారు కూడా ఆ శాఖ బడ్జెట్‌ను ఆయన జిల్లాకే తీసుకెళతారు. ఆర్థికశాఖ మంత్రి ఎవరినీ కంట్రోల్ చేయడం లేదంటే పరిస్థితి ఏ విధంగా ఉందని అడుగుతున్నాను. ఈ విధంగా చేస్తే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందా? ఎన్ని ఒప్పందాలు చేసుకున్నా ఫలితం లేదు. 25 సంవత్సరాలు మీరే ముఖ్యమంత్రిగా ఉండాలంటున్నారు. 25 సంవత్సరాలు మమ్మల్ని ముఖ్యమంత్రులుగా ఉండనిస్తారా? తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి అయినవారిని 25 నెలలు కూడా ఉంచలేదు. పి.వి.నరసింహారావు గారిని, చెన్నారెడ్డిగారిని, అంజయ్య గారిని ఎన్ని రోజులు ఉంచారు? వారు ఉండనివ్వరు, ఎందుకంటే వారే మెజారిటీగా ఉన్నారు. మైనారిటీలో మనం ఉన్నాం. ఎవరి చేతులో దుడ్డు ఉంటే వారిదే బర్రె అన్నట్లుగా ఉంది. వారి చేతులో దుడ్డు ఉంటే మా బర్రెను కూడా వారే తోలుకుపోతారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే మాకు చాలా బాధ అనిపిస్తుంది.

భారతీయ జనతా పార్టీ సభ్యులు ఏదో చెబుతున్నారు. కాకినాడలో తెలంగాణ రాష్ట్రం ఇస్తామని చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను. కానీ వారి అధినాయకత్వం కావచ్చు, జాతీయ స్థాయిలోని వారి నాయకులు కావచ్చు ఎన్‌డిఏ అధికారంలో ఉన్నప్పుడు మూడు కొత్త రాష్ట్రాలు ఏర్పాటుచేసినపుడు తెలంగాణను కూడా ఇచ్చినట్లయితే మా పిల్లలు చనిపోయేవారు కాదే. 2009 డిసెంబర్ 9వ తేదీ ప్రకటన వచ్చిన తరవాత సీమాంధ్ర ప్రాంత శాసనసభ్యులు రాష్ట్ర శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టినట్లయితే, చర్చించినట్లయితే ఈ విధంగా 1200 మంది చనిపోయేవారు కాదే.

తెలంగాణలో విద్యారంగం అభివృద్ధి చెందిందని మిత్రులు మాట్లాడారు. మేం అన్ని తీసుకొచ్చామని, అన్ని తీసుకొచ్చామని చెబుతున్నారు. విద్యారంగంలో తెలంగాణ ప్రాంతానికి ఏమి చేశారో ఒకసారి ఆలోచించాలి. తెలంగాణ ప్రాంతంలో నేను చదువుకొనేటప్పుడు ఒకటే విశ్వవిద్యాలయం ఉంది. తరవాత రాష్ట్రానికి మూడు ప్రాంతాలలో మూడు విశ్వవిద్యాలయాలు వచ్చాయి. కానీ ఇపుడు మూడు ప్రాంతాలలో ఎన్ని విశ్వవిద్యాలయాలు వచ్చాయో ఒకసారి చూడండి.

అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోకుండా ఒక విషయం మీద్వారా సభ దృష్టికి తీసుకరాదలచుకున్నాను. జె.ఎన్.టి.యు. స్థాపించాలని నిర్ణయించినపుడు వరంగల్లులో పెట్టాలని బిల్లులో సూచించారు. బిల్లు పాసైన తరవాత ఎక్కడ ఉంది? అలాగే సార్వత్రిక విశ్వవిద్యాలయం నాగార్జునసాగర్‌లో స్థాపించాలని బిల్లులో ప్రతిపాదించారు. కానీ హైదరాబాదుకు తీసుకొచ్చారు. గతంలో కొంతకాలం నేను మంత్రిగా ఉండే అదృష్టం కలిగింది. అపుడు నేను ఐ.టి. శాఖ మంత్రిగా ఉన్నాను. తెలంగాణ ప్రాంతంలోని బాసరలో సరస్వతీ మాత ఆలయ సమీపంలో రాజీవ్ గాంధీ పేరు మీద టెక్నాలజీ నాలెడ్జ్ యూనివర్సిటీ పెట్టాలని అనుకున్నాం. తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా బాసరలో, కోస్తా ప్రాంతంలో కృష్ణా జిల్లా నూజివీడు, రాయలసీమలో కడప జిల్లా ఇడుపులపాయలో స్థాపించాలని నిర్ణయించాం. నన్ను బిల్లు తయారుచేయమన్నప్పుడు చాలా సంతోషపడ్డాను. తెలంగాణ ప్రాంతంలో నా శాఖ ద్వారా బాసరలో విశ్వవిద్యాలయం వస్తుందని అనుకొన్నాం. గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను ఇస్తామని అనుకున్నాం. కానీ బిల్లు సభలో ప్రవేశపెట్టిన తరవాత పాసైనది. బిల్లు రూపొందించిన తరవాత ఏమైనది? బాసర చాలా దూరంగా ఉందని, బోధనా సిబ్బంది సరిగా ఉండాలనే ఉద్దేశంతో హైదరాబాద్ తరలిస్తామన్నారు. హైదరాబాద్ అంటే ఫర్వాలేదని అనుకున్నాం. కానీ తీసుకెళ్లి ఇడుపులపాయలో పెట్టారు. ఇది చాలా దురదృష్టకరం. నేను మంత్రిగా ఉండి కూడా ఏమీ చేయలేకపోయాను. మా ప్రాంతంలోనే ఉన్నట్లయితే ఉద్యోగాలు వచ్చేవి కదా? అక్కడ టౌన్‌షిప్ పెరిగేది. ఇడుపులపాయలో ఏమైనా సరస్వతీ ఆలయం ఉందా? సరస్వతీ ఆలయం ఉంది కాబట్టి ఆ ప్రాంతంలో ఐఐఐటి పెట్టాలని విద్యావేత డా.చుక్కా రామయ్య ప్రతిపాదించారు. బిల్లు పాసైన తరవాత అభినందించారు కూడా. తెలంగాణ ప్రాంతంలో రాజీవ్‌గాంధీ టెక్నాలజీ నాలెడ్జ్ యూనివర్సిటీ వస్తుందని సంతోషపడ్డాం. కానీ తీసుకెళ్లి ఇడుపులపాయలో పెట్టారు.

విశ్వవిద్యాలయాల విషయానికొస్తే, ఆరోగ్య విశ్వవిద్యాలయం ఎక్కడుంది? మన దగ్గర లేదు. ఎన్.టి.రామారావు గారు విజయవాడలో పెట్టారు. ఇక్కడ పెడితే బాగుండేది. హార్టికల్చర్ విశ్వవిద్యాలయం ఎక్కడుంది? తీసుకెళ్లి ఎక్కడ పెట్టారు? హైదరాబాద్‌లో ఉన్న ఇన్‌స్టిట్యూషన్స్, విశ్వవిద్యాలయాలలో సీమాంధ్ర విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలంటున్నారు. దానికి మాకేమీ అభ్యంతరం లేదు. కానీ దానికి కాలపరిమితి పెట్టాలి. ఎవరి ప్రాంతం వారు అభివృద్ధి చేసుకొనే అవకాశముంది. హైదారాబాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని. Location is also more important.

సీమాంధ్ర ప్రాంతానికి సముద్రముంది. సముద్ర తీర ప్రాంతముంటే తప్పనిసరిగా అభివృద్ధి చెందుతుంది. ఇక్కడ వాతావరణ పరిస్థితులు, కల్చర్‌తో ఇక్కడ చాలా సంస్థలు వచ్చాయి. ఇక హైదరాబాద్‌లో ఉన్న రక్షణ సంస్థల విషయానికొస్తే ఇక్కడ వాతావరణం బాగుంటుంది కాబట్టే ఇక్కడికి వచ్చాయి. రక్షణ శాఖకు సంబంధించిన సంస్థలు కాబట్టి వాటికి రక్షణ ఉండాలి. అందుకే హైదరాబాద్‌లో వాటిని స్థాపించారు. కానీ వారు మాట్లాడుతూ మేం కూడా రక్షణ సంస్థలు తీసుకొచ్చామని గొప్పలు చెబుతున్నారు. ఇది వాస్తవం కాదా? ఇక విద్యుచ్ఛక్తి విషయానికొస్తే మనకు ప్రకృతి వనరులు చాలా ఉన్నాయి.

మ.2.20 BVR/KMN

జీవనదులు ప్రవహిస్తున్నాయి సార్. మనకు ఐరన్ ఓర్, మినరల్స్, లైమ్‌స్టోన్స్ ఖనిజ నిల్వలున్నాయి. మరి ఇండస్ట్రియల్‌గా తెలంగాణా ప్రాంతం ఏవిధంగా డెవలప్ అయ్యిందో మీకు బాగా తెలుసు. మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లాలో ఇనుప ఖనిజం ఉంది. అక్కడ పెద్ద స్టీలు ఫ్యాక్టరీ పెట్టలేదు. మన దగ్గర బొగ్గు నిల్వలున్నాయి. పవర్ జనరేషన్ తక్కువుంది. అలాంటప్పుడు పవర్ జనరేషన్ ఎక్కువగా చేసుకునేందుకు చాలా అవకాశాలున్నాయి. మన దగ్గర నీరు, భూమి, బొగ్గు నిల్వలున్నాయి. థర్మల్ పవర్ స్టేషన్లు విరివిగా ఏర్పాటు చేసుకునే అవకాశముంది. ఈ రోజు మీ జిల్లాలోని ఇల్లందులో బొగ్గు నిల్వలు ఉన్నాయి. సత్తుపల్లి, రామగుండం, భూపాలపల్లిలో ఎంత ఖనిజం ఉంది! ఆదిలాబాద్ మొదలుకుని కరీంనగర్, వరంగల్, ఖమ్మం గోదావరి బెల్టు మొత్తం కూడా బొగ్గు నిల్వలున్నాయి.

అధ్యక్షా, ఈ మధ్య అదృష్టంకొద్దీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి గారింట్లో ఎన్టీపీసీ ఛైర్మన్ గారిని ఒక సందర్భంలో కలిశాము. వారేం చెప్పారంటే - రామగుండంలో మీరు బొగ్గును కేటాయించినట్లయితే, మీ తెలంగాణాకు సరిపడినంత కరెంటుని ఉత్పత్తి చేసిస్తామని చెప్పారు. రూ.12,000 కోట్ల మేరకు నిధులు వాళ్ల దగ్గరున్నాయి. 90 పవర్ స్టేషన్లు కట్టుకునేంత డబ్బు మా దగ్గరుంది. మీరు బొగ్గు అలాట్ చేస్తే, కరెంటు జనరేట్ చేసి ఇస్తామని వారన్నారు. మనకు ఆ సోర్సెస్ ఉన్నాయి. ఇవాళ ఎన్టీపీసీ ఛైర్మన్ గారే స్వయంగా ఆ విధంగా చెప్పారంటే, మనకు బొగ్గు సోర్సెస్ ఉండబట్టే కదా? బొగ్గు నిల్వలు లేకుండా వారెక్కడ చెబుతారు?

అదేవిధంగా అధ్యక్షా.. కల్చర్ విషయానికి వస్తే, నిజంగా ఒక్కొక్కసారి బాధనిపిస్తుంది. మనల్ని ఎంత అవమానపరిచారు సార్? మన కల్చర్ గురించి మనల్ని అవమానపరుస్తారు. సార్, మీకు బాగా తెలుసు. మీరు సినిమాలు చూస్తారో, లేదో నాకు తెలియదు గానీ, అప్పుడప్పుడు నేను సినిమాలు చూస్తాను. సినిమాల్లో మన పాత్రేమిటి? మన భాషను ఏవిధంగా వాడుతున్నారు? అవమానపరుస్తున్నారు. మనల్ని జోకర్లుగా సృష్టిస్తున్నారు. మనల్ని విలన్లుగా సృష్టిస్తున్నారు. మన భాషను, యాసను ఆ విధంగా వాడటం మంచిది కాదు. ఆ విషయంలో మనల్ని అవమానపరుస్తున్నారు. మన కల్చర్‌కు, వారి కల్చర్‌కు మధ్య చాలా వ్యత్యాసముంది. కేశవ్ గారు

చరిత్రంతా చెప్పారు. అయితే, మన భాష ఒక్కటే అయినా, యాస మాత్రం కలవదు. మన యాస వేరు, వాళ్ల యాస వేరు. మన తిండి వేరు, వాళ్ల తిండి వేరు. ఫుడ్ హ్యాబిట్స్ వేరు....

శ్రీ వి. రామకృష్ణ బాబుః (మైకు లేకుండా) మీ తిండేమిటో చెప్పండి.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డిః మేం బిర్యానీ తింటాము. మీరు పలావ్ తింటారు. మీరు ఇడ్లీ తింటారు. నేను పూరీ తింటాను, చపాతి తింటాను, కిచిడీ తింటాను. నేను పచ్చిపులుసు తింటాను. అది నీకు తెలుసా! మా ఫుడ్ హ్యాబిట్స్ అవి. మీ దేవుళ్లు వేరు, మా దేవుళ్లు వేరు....

MR.DEPUTY SPEAKER: Velagapudi garu…. No running Commentaries Please….

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః అధ్యక్షా, 60 సంవత్సరాలు కలిసున్నామంటున్నారు. మీ కల్చర్ మాకు వచ్చిందా? మా కల్చర్ మీకొచ్చిందా? అది కాని పని. ఈ రోజు ఉద్యమాలు చూస్తే, ఈ రాష్ట్ర పరిస్థితి ఏ విధంగా ఉంది? ఏ విధంగా కలిసుంటారో ఒక్కసారి చెప్పమని సీమాంధ్ర ప్రాంత నాయకుల్ని అడుగుతున్నాను. డాక్టర్లు విడిపోయారు. నిట్టనిలువునా చీలిపోయారు. వకీళ్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆఖరికి మంత్రులు కూడా వర్టికల్‌గా డివైడ్ అయిపోయారు. తెలంగాణా ప్రాంత మంత్రులు ఆంధ్రా ప్రాంతానికి పోయే పరిస్థితి లేదు. ఆంధ్ర ప్రాంత మంత్రులు, తెలంగాణా ప్రాంతంలో తిరిగే పరిస్థితి లేదు. కాబట్టి, ఏ విధంగా కలిసుంటామో ఒక్కసారి ఆలోచించమని అడుగుతున్నాను. అధ్యక్షా, ఒక్క విషయం చెబుతాను....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః కంక్లూడ్ చేస్తాను సార్. ఇట్లా మధ్యలో కంక్లూడ్ చేయమంటే ఎట్లా?

MR.DEPUTY SPEAKER: It is nearing about two hours. Many of the Members would like to speak. Please conclude.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః కంక్లూడ్ చేస్తాను సార్. ఈ సందర్భంగా గౌరవ రాష్ట్రపతి గారిని మరోమారు అభినందిస్తున్నాను. బహుశా నేను అనుకుంటున్నాను. ఈ శాసన సభకు బిల్లుపైన చర్చించేందుకు ఇంత సమయం ఎన్నడూ ఇవ్వలేదు. 42 రోజుల పాటు చర్చ జరిపి, మీ ఒపీనియన్ పంపించండని రాష్ట్రపతి గారు ఈ శాసన సభని కోరారు. మీకు తెలుసో, లేదో నాకైతే తెలియదు గానీ, ఈ శాసన సభలో 42 రోజుల పాటు ఒకే బిల్లుపైన చర్చ జరిపే అవకాశం ఏ బిల్లుకైనా దొరికిందా? సమయాన్ని వృథా చేసిందెవరు? సీమాంధ్ర ప్రాంతం వారు కాదా? చర్చ కొనసాగకుండా చేసింది వారు కాదా సార్? వాళ్లు రేపో, ఎల్లుండో మళ్లీ సమయాన్ని పొడిగించమని అడిగే అవకాశం కూడా ఉంది. ఈ సందర్భంగా మేము ఇది వరకే రాష్ట్రపతి గారిని కూడా కోరాము.

ఇప్పటికే ఆలస్యమైపోయింది. అందువల్ల సమయం ఇవ్వొద్దు అని మేం అప్పీల్ చేశాము. అధ్యక్షా, ఇంత సమయం వృధా చేసిన వాళ్లకు మీరు కూడా సమయమివ్వొద్దు. ఎందుకంటే, మేం సమయాన్ని వృధా చేయలేదు. బిల్లు ప్రవేశపెట్టినప్పటి నుండి ఇప్పటి వరకు కూడా.. ఇక్కడున్న అటెండర్లను అడగండి సార్. పొద్దున 9 గంటలకు వచ్చి కూర్చుని, సమావేశాలు పూర్తయ్యేంత వరకూ ఇక్కడే ఉండి ఎప్పుడు అవకాశం వస్తుందా అని ఎదురు చూస్తూ ఉండే వ్యక్తిని నేను. ఈ రోజు తెలంగాణాలో ఉన్నటువంటి సమస్యలు, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఎందుకు కావాలంటున్నాం అనే దానిపైన మా అభిప్రాయాలు చెప్పేందుకు నేను ఈ అవకాశం తీసుకున్నాను. సమయాన్ని వృధా చేసిన వాళ్లకు మాత్రం మీరు అవకాశమివ్వొద్దు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్..

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి: కంక్లూడ్ చేస్తాను సార్. ఒక్క హాఫ్ ఏన్ అవర్ టైమివ్వండి. ఎక్కువ సమయం తీసుకోను. ఇంకా చాలా విషయాలున్నాయి. ఒక్క హాఫ్ ఏన్ అవర్ ఇవ్వండి..

MR.DEPUTY SPEAKER: We have to give opportunity to all the Members.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి: అధ్యక్షా, నేను ఇప్పుడే చెప్పాను. 42 రోజులు చర్చ జరుపుకునేందుకు అవకాశమిచ్చినా చర్చ చేయకుండా సభా సమయాన్ని వృధా చేసిన వారికి మీరు సమయమివ్వకండి. మేము చర్చ జరగడానికి కోపరేట్ చేస్తున్నాము.

(తె.దే.పా. సభ్యులచే అభ్యంతరాలు)

MR.DEPUTY SPEAKER: Please restrain yourself.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి: అధ్యక్షా, భారతదేశం లాంటి ప్రజాస్వామ్య దేశంలో గాని, రాష్ట్రంలో గాని ప్రధానంగా మంచి పాలన ఉండాలంటే ఏం చేయాలి? పరిపాలన నాలుగు పిల్లర్లపైన నడుస్తుంది. ఒకటి లెజిస్లేచర్, రెండవది ఎగ్జిక్యూటివ్, మూడవది జ్యుడీషియరీ, నాలుగవది మీడియా.

అధ్యక్షా, ఇక్కడ మీకు కొన్ని లెక్కలు చెబుతాను. లెజిస్లేటర్స్ అంటే వాళ్లే (సీమాంధ్ర ప్రాంత సభ్యులు) ఎక్కువ మంది ఉన్నారు. అసెంబ్లీలో గానీ, కౌన్సిల్లో గానీ. పార్లమెంటులో కూడా వాళ్లే మెజారిటీ సభ్యులున్నారు. తెలంగాణా వాళ్లు తక్కువున్నారు, అక్కడివాళ్లు (సీమాంధ్ర) ఎక్కువున్నారు. సంఖ్యాబలం కూడా వాళ్లదే. అంతేకాకుండా, ముఖ్యమంత్రులుగా ఎక్కువ కాలం ఎవరున్నారు సార్? నీలం సంజీవ రెడ్డి గారు, దామోదరం సంజీవయ్య గారు, కాసు బ్రహ్మానంద రెడ్డి గారు, పి.వి. నర్సింహారావు గారు... ప్రెసిడెంట్ రూల్ కొద్ది రోజులే ఉంది. ఆ తరువాత జలగం వెంగళరావు గారు, మర్రి చెన్నా రెడ్డి గారు, టి. అంజయ్య గారు, భవనం వెంకట్రామి రెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నాదెండ్ల భాస్కరరావు గారు కొద్దిరోజులే ముఖ్యమంత్రిగా వున్నారు. ఆ తరువాత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి గారు, ఎన్.

చంద్రబాబు నాయుడు గారు, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు, కె. రోశయ్య గారు సార్. ముఖ్యమంత్రుల పర్సంటేజీ చూస్తే సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు 78.6 శాతం ముఖ్యమంత్రులుగా పని చేశారు.

అదే తెలంగాణాకి సంబంధించి చూస్తే, 11.8 శాతం ముఖ్యమంత్రులుగా ఉన్నారు. జలగం వెంగళావు గారి పరిస్థితి తెలుసు. వారు సీమాంధ్రలో పుట్టి, ఈ ప్రాంతం నుండి ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారిని తెలంగాణా వారిగా పరిగణించరు సార్. ఈ ముఖ్యమంత్రి ఉంటే (సీమాంధ్ర ప్రాంతానికి చెందిన) తెలంగాణా ప్రాంతం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది? మీరంతా తెలంగాణాను ఏ రకంగా అభివృద్ధి చేశారో ఒక్కసారి చెప్పాల్సిన అవసరముంది. అందువల్ల మాకు అన్యాయం జరిగింది. మేం అభివృద్ధికి నోచుకోలేదు.

అధ్యక్షా, అదేవిధంగా ఫైనాన్స్ మినిస్టర్లను చూస్తే.. దేనికైనా ఆర్థిక శాఖ ముఖ్యం. ఆర్థిక శాఖను చూస్తే, ఫైనాన్స్ మినిస్టర్లుగా కళా వెంకట్రావు, బెజవాడ గోపాల్‌రెడ్డి, కె. బ్రహ్మానందరెడ్డి, డా.ఎం.చెన్నారెడ్డి, కె.విజయభాస్కర్ రెడ్డి, పి.వి.నర్సింహారావు, ఏ.భగవత్ రావు, ఎన్. రాంచంద్రా రెడ్డి, పిడతల రంగారెడ్డి, జి. రాజారాం, కోన ప్రభాకర్ రావు, ఎన్. భాస్కర్‌రావు, ఎన్.శ్రీనివాస రెడ్డి, ఎం. మహేంద్రనాద్, కె. రోశయ్య, ఎస్. సంతోష్ రెడ్డి, ఎన్. చంద్రబాబు నాయుడు, పి. అశోక్ గజపతి రాజు, యనమల రామకృష్ణుడు మొదలైన వాళ్లు ఆర్థిక మంత్రులుగా పని చేశారు. ఇప్పుడు మన ఆనం రాంనారాయణ రెడ్డి గారు ఉన్నారు.

మ.2.30 MAR/BVR

అంటే ఎక్కువ కాలం 74.1 శాతం ఫైనాన్స్ మినిస్టర్లుగా వాళ్లే పని చేశారు. కేవలం 25 శాతం మాత్రమే తెలంగాణ వాళ్లు పని చేశారు. ఆర్థిక శాఖ వారి చేతిలో ఉన్నప్పుడు మన ప్రాంతాలకు అసలు నిధులు వస్తాయా? ఇక్కడి నిధులను మళ్లించుకుని వెళ్లే శక్తి వారికి ఉంటుంది. ఇక్కడి నిధులన్నీ తీసుకెళ్లి అక్కడ ఖర్చు పెడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి : జుడీషియరీలో పని చేసిన అడ్వొకేట్ జనరల్స్‌ని చూస్తే, నరసరాజు బి.వి సుబ్రహ్మణ్యం, వి.రామచంద్రారెడ్డి, కె.సుబ్రహ్మణ్యంరెడ్డి, ఇ.మనోహర్, వి.వెంకటరామయ్య, ఆర్.వేణుగోపాల్‌రెడ్డి, వి.ఆర్.రెడ్డి, టి.అనంతబాబు, ఎస్.వెంకటరెడ్డి, ఎస్.రామచంద్రారెడ్డి, వెంకటరామయ్య, టి.అనంతబాబు, బి.సుదర్శన్‌రెడ్డి, సివి మోహన్‌రెడ్డి, బి.వి.సీతారామమూర్తి. ఒక్క సుదర్శన్ రెడ్డి తప్ప ఈ ప్రాంతానికి చెందిన వారు ఎవరూ లేరు. జడ్జీలు ఎక్కువ మంది వాళ్లే ఉన్నారు, రిజిస్ట్రార్స్ వాళ్లే ఉన్నారు, ఈ విధంగా ఉంటే జుడీషియరీ ఏ విధంగా పని చేస్తుంది? జిల్లా

జడ్జీలు, సబ్ జడ్జీలు కూడా వాళ్లే ఎక్కువగా ఉన్నారు. ఈ విధంగా జుడీషియరీలో కూడా మాకు అన్యాయం జరిగింది. మా తెలంగాణా నాయకులు జుడీషియరీకి వెళ్లితే ఎవరు గెలుస్తారు చెప్పండి.

చీఫ్ సెక్రెటరీలుగా పని చేసి వాళ్లు కూడా వాళ్లే ఎక్కువగా ఉన్నారు. కొద్ది మంది మాత్రమే బయటి రాష్ట్రాల వారు ఉన్నారు. అలాగే ఈ రోజు మీడియా ఎవరి చేతుల్లో ఉంది? ఈటివి ఛానెల్స్, ఈనాడు దిన పత్రిక, టివి 9, ఈటివి 2, ఎన్‌టివి, టివి5, సాక్షి, ఐన్యూస్, జీ తెలుగు, స్టూడియోఎన్, మా టివి, హెచ్‌ఎం టివి, సితారా, టివి 1, లోకల్ టివి, రాజ్ టివి, జెమినీ టివి, భక్తి ఛానెన్, ఆరాధన ఛానెల్ ఈ మీడియా మొత్తం వాళ్ల చేతిలో ఉంది గనుక మన సమస్యలను పైకి తీసుకువస్తారా సార్?

(అన్ని ఛానెల్స్ హైదరాబాద్ ప్రాంతంలోనే ఉన్నాయి అని టిడిపి సీమాంధ్ర ప్రాంత సభ్యులు అన్నారు)

మంత్రులు, ముఖ్యమంత్రులు వాళ్లే ఎక్కువ మంది ఉన్నారు, ఫైనాన్స్ మినిస్టర్లుగా వాళ్లే ఎక్కువగా ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏ విధంగా కలిసి ఉండగలం? సమైక్యంగా ఉండాలని మాకు ఉన్నది. 1956వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు మాకు ఉన్నది. మీరు ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయి? మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ఎప్పటికప్పుడు ఆ విధంగా వ్యవహరించడం వలన తెలంగాణా ప్రాంత ప్రజలకు సీమాంధ్ర నాయకుల మీద విశ్వాసం లేదు. నీళ్లు తీసుకున్నారు నిధులు తీసుకున్నారు, దోపిడీ చేశారు. కాబట్టే మేము ప్రత్యేక తెలంగాణ కావాలని కోరుతున్నాము. మా నాలుగున్నర కోట్ల తెలంగాణా ప్రజల పక్షాన మేము మాట్లాడుతున్నాం. నిజంగా ఒక్కసారి ఆలోచించినట్లయితే..

(టిడిపి సీమాంధ్ర ప్రాంత సభ్యుల నుండి అంతరాయం)

అరే, ఇంకా నాలుగు రోజులే కదయ్య మీరు ఉండేది. ఎందుకు మాట్లాడతారు? ... లాభం లేదు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి : హిందూ సాంప్రదాయం ప్రకారం చనిపోయిన వ్యక్తిని పాడె మీద స్మశానానికి మోసుకొనిపోతాము. ఒక పది అడుగుల దూరంలో ఆ పాడెను దించుతారు. దానిని దింపుడుకల్లం ఆశ అంటారు. ఆ దింపుడుకల్లం ఆశ వాళ్లలో ఉంది. బ్రతికి వస్తాడనే ఆశ వారిలో ఉంది.

(టిడిపి సీమాంధ్ర ప్రాంత సభ్యుల నుండి అంతరాయం)

మా అమ్మ సోనియమ్మ ఆమె ఇచ్చిన మాట తప్పదు. ఆమె దేవత. అందుగురించే 57 సంవత్సరాల కల పండబోతోంది.

శ్రీ డి.నరేంద్రకుమార్ ః(మైక్ లేకుండా) సోనియాగాంధీ గారిని కొంత మంది దెయ్యం అనుకొంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి ః ఈ బిల్లు మీద కొన్ని సజెషన్స్‌ని ఇవ్వబోతున్నాను సార్. ఈ శాసనసభకు కేంద్ర పంపించిన బిల్లు మీద ఓటింగ్ పెట్టి సవరణలు చేసే అధికారం మనకు లేదు. ఆర్టికల్-3 ప్రకారం పంపించింది కాబట్టి కొన్ని సజెషన్స్‌ను ఇస్తున్నాను. క్లాజ్-5(1) సార్. The Parliament may make a suitable amendment while passing "The Andhra Pradesh States Reorganisation Bill, 2013" to the effect that "the Hyderabad will be a common capital for not exceeding ten years or is it until completion of a new capital city to the residuary state of Andhra Pradesh or whichever is earlier. సిడబ్ల్యుసిలో మా నాయకురాలు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలనే ఆలోచనతో, 10 సంవత్సరాలు చాలా ఎక్కువే సార్, ఇల్లు కట్టాలంటే ఒక సంవత్సరం సరిపోతుంది. సంవత్సరంలో మనం గృహ ప్రవేశం కూడా చేసుకుంటాము. ఇప్పుడు అడాన్స్డ్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ఎంత పెద్ద కట్టడమైనా రెండు సంవత్సరాల్లో పూర్తి చేసుకోవచ్చు. కానీ మా సోదరులతో 10 సంవత్సరాలు కలిసుండాలనే ఆలోచనతో.. నేను కూడా ఉద్యమం జరిగే సందర్భంలో చెప్పాను, మీకు భద్రతను కల్పిస్తాం, మీ రాజధానిని నిర్మించే విషయంలో పూర్తి సహకారాన్ని అందిస్తాం, కేంద్రాన్ని ఒప్పిస్తామన్నాము. అందుగురించే పది సంవత్సరాల కాలంలో క్రొత్త రాజధానిని నిర్మించుకునేంతవరకు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా ఉంచమని చెప్పిన మాటకు మేము కట్టుబడి ఉన్నాము.

మ.2.40 KV/RSS

MR.DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ ఆర్. దామోదర రెడ్డిః అధ్యక్షా, నిజంగా మీ మీద, సభ మీద నాకు చాలా గౌరవమున్నది. చర్చకు ఇంకా మూడు రోజుల సమయమే ఉన్నది.

MR. DEPUTY SPEAKER: We have to give time to other Members also. Now, please conclude Venkat Reddy Garu.

SRI R. DAMODAR REDDY: I would like to make suggestions to the following clauses.

2. Clause No.8

The Parliament may consider that Clause 8 be deleted, or in the alternative,

be changed to provide that Governor shall, in the discharge of his functions, be guided by the aid and advice of Council of Ministers of the State of Telangana as per regular constitutional scheme.

ఇది మీకు అర్థమై ఉంటుంది. దీనికి కారణాలు చెప్పాలంటే ఇంకా చాలా సమయం పడుతుంది. అందువల్ల మీరు నాకు తక్కువ సమయం ఇచ్చినప్పటికీ ఆ సమయంలోనే పూర్తి చేసే ప్రయత్నం చేస్తాను.

3. Clause No. Part-IV Clauses 30 to 43.

The Parliament may make provision for constituting separate High Courts for the successor States with effect from appointed date and provide for the commencement of their functioning forthwith or in any case not later than three (3) months therefrom.

రాష్ట్రం విడిపోగానే హైకోర్టు కూడా వేరు కావాలి. లేదంటే ఇబ్బంది అవుతుంది. మేం సీమాంధ్ర జడ్జీల దగ్గరికి వెడితే మాకు ఏమైనా అన్యాయం జరుగుతుందేమోనన్న భయం మాలో ఉన్నది. ఆ విధంగా జరగదు కానీ ఎందుకైనా మంచిది.

4. Clause No. 59 R/w VIII Schedule.

The Parliament may modify/change the provisions to ensure that the pension liability of the successor States shall be apportioned between the successor States on the basis of nativity.

పెన్షన్‌కు సంబంధించి చెప్పాలంటే రిక్రూట్‌మెంట్ ఒక చోట జరిగి రిటైర్ అయ్యేటప్పుడు ఒక దగ్గర ఉన్నారు. ఆ విధంగా హైదరాబాదు నగరంలో ఎక్కువ మంది ఉద్యోగులున్నారు. మా రాష్ట్ర బడ్జెట్ మొత్తం పెన్షన్‌లకే సరిపోతుంది. అందువల్ల ఉద్యోగులు ఎక్కడ రిక్రూట్ అయ్యారో అక్కడే పెన్షన్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని నేను అభ్యర్థిస్తున్నాను.

5. Clause No. 68 and 71 R/w IX Schedule

The Parliament may modify/change the bill to make provisions for dissolution of the existing State Corporations and Companies simultaneous with the division of assets and liabilities and enable fresh constitution of separate Corporations/Companies by successor States as was done in the State Reorganization Acts of the Year 2000 pertaining to the States of U.P., M.P. and Bihar.

6. Clause No. Part VIII – Clauses 76 to 83

We propose that the Parliament may consider and make appropriate changes to specify that the provisions concerning the distribution and allocation of employees to the successor States be made on the basis of nativity.

7. Clause No. 92 R/w XII Schedule.

The Parliament may make provisions that not withstanding the existing PPAs, the distribution of power be rationalized and the allocation of power of existing and under construction plants be rearranged by allotting the entire generated power within each successor State, other than the Central Generating Stations, to such successor State. It may also be provided that the shortfall from allocated power under PPAs to any successor State from such arrangement be compensated by supply from central power allotted to the other successor State or the average pooled power from such other successor State in that order.

8. Clause No. 93 R/w XIII Schedule.

It is suggested that the Parliament may include, under the XIII Schedule, establishment of a Veterinary University, AIIMS type super speciality hospital-cum-teaching institution and IIM in the successor State of Telangana and further provide that the proposed NTPC's 4000 MW Power Plant shall be domestic coal based and shall be exclusively dedicated to the successor State of Telangana.

హైదరాబాద్‌లో నిమ్స్ ఆసుపత్రి ఉన్నది కానీ దానికి డబ్బులు ఇవ్వలేదు. అట్లాగే ఒక హెల్త్ యూనివర్సిటీని కూడా ఇచ్చే విధంగా బిల్లులో ఇంక్లూడ్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

9. Clause No.95

The Parliament may consider and pass appropriate modifications/changes to reduce the period provided to five (5) years and enable constitution of a common agency by the two successor Governments for conducting the common admission process.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ఇతర రాష్ట్రాలలోని ఆస్తుల విషయానికొస్తే ఢిల్లీలోని ఏ.పి భవన్ నైజాం ఆస్తి. హైదరాబాదు హౌస్‌ను సెంట్రల్ గవర్నమెంటుకు ఇచ్చిన తరువాత దానికి కొంత మన భూమిని కేటాయించారు కాబట్టి అది హైదరాబాదు రాష్ట్రానికి సంబంధించిన ఆస్తి కిందికే వస్తుంది. ఢిల్లీలోని ఏ.పి భవన్ తెలంగాణ ప్రాంతానికి చెందినది కాబట్టి తెలంగాణ ప్రాంతానికే కేటాయించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రాంతంలో 119 నియోజకవర్గాలున్నాయి. ఒక్క పార్లమెంటు సెగ్మెంట్‌లో తొమ్మిది, పది అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అందువల్ల ఈ బిల్లులో ఆ విధంగా ఇంక్లూడ్ చేయమని మీద్వారా రాష్ట్రపతి గారిని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని తొమ్మిది అసెంబ్లీ సెగ్మెంట్లుగా చేయాలి. ఈ విధంగా చేయడం

మూలంగా 34 అసెంబ్లీ సెగ్మెంట్లు పెరుగుతాయి. తెలంగాణ ప్రాంతంలో మొత్తం 153 సెగ్మెంట్లు ఉండే విధంగా బిల్లులో ఇంక్లూడ్ చేయాలని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డిః అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు వివిధ రకాలుగా ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. వారి ఫోటోలు మీకు పంపిస్తాను. సమైక్యాంధ్ర ఉద్యమంలో విద్యార్థులను ఆత్మబలిదానాలు చేసుకోమని మేం అడగం గానీ మా బాధను అర్థం చేసుకోమని కోరుతున్నాను. విద్యార్థులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడదనే అభిప్రాయంతో ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రాజకీయ పార్టీల మీద, రాజకీయ నాయకుల మీద వారు ఒత్తిడి తీసుకొచ్చేందుకే 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. ఆ సంఘటన మరచిపోలేము. ఈ బిల్లును తెలంగాణ ప్రాంతం అమర వీరులకు అంకితం చేయాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. ఏ విధంగా మా తెలంగాణ విద్యార్థులు పెట్రోల్ పోసుకొని తగులబెట్టుకున్నారో మీరే ఫోటోల ద్వారా చూడండి.

(తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానాలు చేసుకున్న కొంత మంది విద్యార్థుల ఫోటోలను గౌరవ ఉప సభాపతి గారికి పంపించారు)

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః అధ్యక్షా, మా తెలంగాణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఏ విధంగా పెట్రోల్ పోసుకొని తగులబెట్టుకున్నారో చూడండి. మా తెలంగాణ విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్నప్పటికీ ఉద్యమం ఆపకుండా ముందుకెళ్లారు. ఇప్పటికైనా సీమాంధ్ర శాసనసభ్యులను, మంత్రులను మీ ద్వారా కోరుతున్నాను, మీ ద్వారా వారికి చేతులెత్తి నమస్కారం చేస్తున్నాను. ఈ బిల్లుకు అందరు మద్దతు పలికి, ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని కోరుతున్నాను. మీ ప్రాంతాన్ని ఆ భగవంతుడు మంచిగా కాపాడతాడు, మా సహకారం కూడా ఉంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ బిల్లుపైన నాకు మాట్లాడేందుకు ఇంత సమయం ఇచ్చినందుకు నా హృ దయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను. జై తెలంగాణ, జై జై తెలంగాణ.

మ.2.50 MMS/RSS/MM

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Sir, I rise to speak on the Andhra Pradesh Re-Organization Bill, 2013. I would like to take the opportunity to put the issue in its proper perspective. I think it is necessary to go into the history of the issue over the decades. I would also like to recall as to what we had told the successive panels on the issue and finally state our views on the Re-Organization Bill and its clauses. Before I do this, I would like to recall the happenings in the House in the last few days. The debate on the Andhra Pradesh Re-Organization Bill so far has been quite acrimonious with the support

of Telangana State and the protagonists of Samaikyandhra cause giving vent to their emotions. Seemandhra Members including some Ministers have expressed their anger and anguish over the bifurcation issue. Their Telangana counterparts on their part have been bitter over the injustice meted out to Telangana in the existing State of Andhra Pradesh. Both sides have expressed their view points. The Ruling Party is divided. The High Command of the Ruling Party has announced its CWC decision and then the Government of India took a decision for the bifurcation of the State.

Sir, the leaders leading the Telangana cause in the Ruling Party are many and also the leaders wanting the State to be kept united are also one side been led by the Hon'ble Leader of the House. When we see the Opposition, the Opposition also looks divided as the Ruling Party. But the leader expresses and says that he has two eyes and justice should be done to both the regions. Still the people of the State are waiting to know from the leaders of both the sides as to what exactly they mean by one saying that he will stand for the united State of Andhra Pradesh and keep the State united and the other one saying that he has two eyes and he wants that justice should be done to both sides. There is thus a deep divide among the Members in the House hailing from Telangana and Seemandhra. However, we do not have this problem because we fight for the rights of minorities across the entire Andhra Pradesh. The aspiration and concern of muslims and other minorities in Telangana are much dearer to us as those of muslims and Christians and minorities from Seemandhra region. We are equally concerned with the concerns and aspirations of our Seemandhra brothers and sisters who are living in Hyderabad and elsewhere in Telangana as well as our Telangana brothers and sisters residing in Seemandhra. We will continue to fight for the rights of muslims and other minorities in both the States because we don't face any vertical or horizontal split on regional lines. Our Party is committed to the cause of minorities as well as Dalits, Girijans and people belonging to Backward Classes and our brothers in Seemandhra need not have any apprehensions because we would continue to serve them in the same manner as we have been doing in Maratwada and Karnataka States.

Sir, when we look at the current debate, I am reminded of what had happened at the time of merger of Andhra Pradesh and Telangana region of an erstwhile Hyderabad State in 1956. The States Re-Organization Commission Report was debated in the Andhra Assembly and a Resolution was adopted unanimously supporting the merger of Andhra State and Telugu speaking areas of the erstwhile Hyderabad State to form a State of Andhra Pradesh. So, the Andhra Pradesh Assembly passed a Resolution on 25$^{th}$ November, 1955 to provide safeguard to Telangana. The Resolution interalia said that the Andhra Assembly would further like to assure the people of Telangana that the development of areas would be deemed to be special charged and certain priorities and special protection will be given for the improvement of that area such as reservation and service of educational institutions on the basis of population and irrigational development. Sir when we say this, we also would like to understand and realize as to why the demand for a separate State of Telangana came up. Sir, the people of Telangana and the champions of Telangana not once but repeatedly say that injust has been caused to them and their rightful share was denied. Their employment opportunities were snatched away. Their land and waters were taken away and there are many other things

for which the demand of Telangana State came into emergence. Sir, so many safeguards were given at the time of merger. I would not like to go into those details as to whether it is a Presidential Order, Six Point Formula, Girglani Commission or many other things. But in spite of all these, Telangana region suffered a lot. They were denied their rightful right and that is the cause why voice for a separate State of Telangana was raised and it was forced to be heard.

But Sir, I would also like to tell you that when we talk about the Hyderabad State

اگر نا انصافی سب سے بڑی وجہ ہے تلنگانہ کی تشکیل کے لئے یا تلنگانہ کی آواز کو اٹھانے کے لئے، چاہے وہ زراعت ہو، پانی ہو، ملازمت ہو، یا پھر کوئی اور ہو، اگر نا انصافی اور مظالم وجہ ہے ایک ریاست کی تشکیل کے لئے ہتو یہ بھی ایک حقیقت ہے اور اس حقیقت سے کوئی انکار نہیں کر سکتا کہ نظام اسٹیٹ، حیدرآباد اسٹیٹ میں مرٹھواڑہ بھی تھا ہموجودہ کرناٹک کا حصہ بھی تھا، اور اگر نا انصافی ہی وجہ ہے ریاست کی تشکیل کی ہتو میں ضرور کہوں گا کہ چاہے وہ آندھرا ہو یا رایلسیما ہو، یا پھر تلنگانہ ہو، آزاد ہندوستان کی تاریخ میں ان تینوں حصوں میں سب سے زیادہ نا انصافی اگر کسی کے ساتھ ہوئی، تو میں کہوں گا کہ مسلمان کے ساتھ ہوئی، اور یہ بات میں یہاں کھڑے ہوکر صرف اس لئے نہیں کہہ رہا ہوں ،لفاظی کروں، اپنے الفاظ یا اپنے خطاب کے ذریعہ، اپنے جذبات کو آپ کے سامنے رکھوں، بلکہ یہ حقیقت ہے کہ جب حیدرآباد کا merger ہوا اور آندھرا پردیش وجود میں آیا یا حیدرآباد میں اردو زبان تھی اس وقت۔۔۔

There were five languages then, viz., Telugu, Kannada, Marathi, Persian, Hindi. Urdu language was also there. I would also like to quote as to what Jawaharlal Nehru had said then. “If you want to really see a mini India, we can see it in the State of Hyderabad where so many languages are given their due respect and we have to make India like this”.

پولیس ایکشن کے نام پر، یا آپریشن پولو جسکو کہا جاتا ہے، جو ہوا، میں اس میں زیادہ تفصیل میں نہیں جاؤں گا، لیکن یہ ضرور کہوں گا کہ پنڈت سندرلال آئے تھے حیدرآباد کو، جواہر لعل نہرو صاحب نے ان کو بھیجا تھا، آنے کے بعد انہوں نے دیکھا کہ کیا ہوا اس حیدرآباد اسٹیٹ میں ،اور اس حیدرآباد اسٹیٹ میں جو کچھ بھی ہوا، پنڈت سندرلال کی رپورٹ میں ہے۔۔۔

I also have that Report. In that Report, as my learned friend from Communist Party has earlier said that 4,000 – 5,000 people were killed. But as per the Report of Pandit Sunderlal, almost 27,000 – 40,000 people were killed. Not only killed but…

اتنا زیادہ ظلم ہوا، عزتیں لٹیں، عصمتیں لٹیں، آبرولٹی، گاؤں جلے، تباہ ہوئے، برباد ہوئے، اور اس کے بعد حیدرآباد کے تین ٹکڑے کردئے گئے، ایک ٹکڑا بمبئی اسٹیٹ میں چلا گیا، ایک ٹکڑا مائیسور اسٹیٹ میں چلا گیا، اور ایک جو بچا ہوا ٹکڑا تھا تلنگانہ کا جو موجودہ تلنگانہ ہے، اس کو آندھرا پردیش میں ضم کردیا گیا۔ ناانصافیاں تو ہوتی رہی ہیں۔ ناانصافیوں کا سلسلہ اگر میں بیان کروں تو نہ صرف مسلمانوں کی عزتیں، عصمتیں، آبرولٹیں بلکہ Agricultural Land Ceiling Act کے نام پر ہزاروں ایکڑ اراضی حیدرآباد ریاست کے مسلمانوں کی چھین لی گئی، Jagir Abolition Act کے نام پر ہزاروں لاکھوں ایکڑ جائیدادیں، زمینات لے لی گئیں، Inam Abolition Act کے نام پر ہزاروں، لاکھوں ایکڑ زمین لے لی گئی، وہ انعام جو institutional تھا، درگاہوں کا تھا، عاشور خانوں کا تھا یا پھر کسی تعلیم کے لئے تھا، یا کسی فلاحی کام کے لئے تھا، وہ زمینات بھی لے لی گئیں۔ اس کی ایک ہی مثال میں آپ کو دیتا چلوں۔ Jagir Abolition Act میں، بعد میں سپریم کورٹ میں جانے پر اس میں amendment آیا، اور وہ struck down ہوا۔

మ.3.00 KKR/DVL/MM

It was struck down by the Supreme Court. One example I would give is about Manikonda where Microsoft, Hitech City, etc have come up.

تو اس طریقہ سے کافی ناانصافیاں ہوئیں ہیں۔ اردو زبان کو اس کا حق نہیں دیا گیا۔

Why I say that is, Marati people speaking got Maharashtra, Kannada speaking people got Karnataka. Telugu speaking people got Andhra or Hyderabad but, the Urdu speaking people have never demanded for Urdu state. They only wanted that respect to be given for this beautiful language, for the sweet language but justice was not given to this language also.

I would also like to say that I have been hearing many of my learned colleagues speaking on this Reorganisation Bill. I really fail to understand what does the past which is more than 50 years old has got to do with today's bifurcation? What does the past of more than 50 years old has got to do with today's injustice, whether to telangana region or whether to Andhra or Rayalaseema region. I really fail to understand, why one Member is loosing the track when he raises to speak? I would like to ask the ones who are fighting for the cause of united Andhra Pradesh or who wants to keep this State united, by criticizing Nizams, are you going to keep the State united? By criticizing Nizams are you going keep the State united? By saying that Nizam did this, Nizam did that, are you going to keep the State united?

They also come down and say that people who had come from Andhra and Rayalaseem are the ones who are responsible for the development of Hyderabad. They also say that because of them, the development had come to Hyderabad. I would like to tell you and I am forced to bring to the notice of this House that nobody gave development to Hyderabad. Hyderabad was itself a very developed city of India. If we have to see, it is the $5^{th}$ most developed city. I would also like to say that Chennai got electricity, 17 years after Hyderabad city got electricity. It is a fact that nobody can deny. One Member says industrial development has come because of them. No. One Member is screaming and shouting that Hyderabad is ours, the other Member says it is ours, some Member says that Hyderabad is part of telangana. Yes, he is right. Why are you after Hyderabad? I would like to ask the Seemandhra leaders, who had stopped you from developing your Andhra region? Who had stopped you from developing

Rayalaseema region? Nobody stopped you. Why didn't you develop? You should have developed your Rayalaseema and Andhra on the same lines of what Nizam had done. I am sure even if 5% development was done as to what Nizam had done to Hyderabad, Andhra and Rayalaseema had been very prosperous and far ahead. It is very unfortunate. Rather than blaming the people of telangana and rather than blaming anybody, I think you need to look into your own collars.

جیسا کہ حیدرآباد کی زبان میں، اردو میں کہتے ہیں کہ دوسرے میں تنقید کرنے سے پہلے اپنے گریبان میں جھانک کر دیکھو۔ گریبان مطلب یہ---

Look into yourself. I do not dispute with the existing fact that Rayalaseema is underdeveloped, Rayalaseema is far behind, Rayalaseema needs to be developed.

رایلسیما میں پانی نہیں ہے، رایلسیما کی زراعت بہت کم ہے، رایلسیما بہت ہی پچھڑا ہوا علاقہ ہے۔

I do accept and admit this but, at the same time, my question to the Rayalaseema people, the people who hail from Rayalaseema and who wants to be the champions of Rayalaseema, how many years have the Rayalaseema people ruled the State. Do you know this? Sri N. Sanjeeva Reddy, Sri K. Vijaya Bhaskar Reddy, Sri N. Chandrababu Naidu, Dr. Y.S.Rajasekhar Reddy and Sri N. Kiran Kumar Reddy . Altogether these leaders had ruled 27 years and 5 months. Was it not enough for you to develop your region? What were you doing? Just give me 5 years, I will develop. I am successor of Nizam. I will do it. Sri Kasu Brahamananada Reddy, Sri B. Venkat Ramana Reddy………….

(INTERRUPTIONS FROM SRI NARA CHANDRABABU NAIDU)

Sir, you should take your critics in a constructive way. (addressing Sri N. Chandrababu Naidu) I am criticizing you in a constructive way.

SRI NARA CHANDRABABU NAIDU: One minute Sir………………

MR.DY.SPEAKER: Yes, Chandrababu Nadu garu…………..

SRI NARA CHANDRABABU NAIDU(Kuppam): You go through the history. Nizams constructed excellent buildings and palaces. That culture is there. He invited people from all over the world to come and develop Hyderabad and Nizam. At the same time, if you go through the figures, who developed Hyderabad, Hitech City or International Airport? ఇవన్నీ మీ ముందుంచుతాను ఓవైసీ గారు, హైదరాబాదు ఎప్పుడు అభివృద్ధి చెందింది, హైదరాబాదు తలసరి ఆదాయం నిజాం కాలంలో ఎంత ఉంది, 1956వ సంవత్సరంలో ఎంత ఉంది, 1993వ సంవత్సరంలో ఎంత ఉంది, 2004వ సంవత్సరం నాటికి ఎంతకు వచ్చింది ఒక్కసారి ఫిగర్స్‌కు వెళ్లి చూడండి. మీరు చాలా ఉత్సాహంగా అన్నీ పరిశీలిస్తారు కాబట్టి వీటిని గూడా పరిశీలించండి, వీటిపై డిబేట్ పెడదాం. 400 వందల సంవత్సరాలలో నిజాం చేయలేని పనిని 9 సంవత్సరాల పరిపాలనలో తెలుగుదేశం ప్రభుత్వం చేసింది. మర్చిపోవద్దండి మీరు గుర్తుంచుకోండి ఏమి జరిగిందనే దానిపై డిబేట్ పెడదాం. బడ్జెట్‌లు ఉన్నాయి, వార్షిక ప్రణాళికలు ఉన్నాయి, ఏవిధంగా అభివృద్ధి చెందింది అనే దానిపై చర్చిద్దాం. హైదరాబాదులో 400 సంవత్సరాలుగా హైదరాబాదు ఓల్డ్ సిటీ. నిజాంగారు అభివృద్ధి చేసింది సికింద్రాబాద్ సిటీనే, అదే

తెలుగుదేశం పార్టీ 9 సంవత్సరాలులో సైబరాబాద్  సిటీని సింగపూర్-సిటీ తరహాలో డెవలప్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే.

మ.3.10 JNV/KU

తెలుగుదేశం పార్టీ తొమ్మిది సంవత్సరాల పాలనలో సైబరాబాద్ సిటీని సింగపూర్ తరహాలో డెవ్‌లప్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఒకప్పుడు హైదరాబాదు సిటీలో మత కల్లోలాలుండేవి, కర్ఫ్యూలుండేవి, ఒకసారి ఆరు నెలలు కర్ఫ్యూ ఉంటే హైదరాబాదు నుంచి కర్నూలుకు పోయేందుకు దారి లేదు. అలాంటిది ఔటర్ రింగ్‌రోడ్డు గానీ, ఇతర రోడ్లు వేసి, హైదరాబాదు చుట్టుప్రక్కల అన్నీ డెవలప్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది ఓవైసీ గారూ. నిజాం గారు బాగా చేశారు ఓ.కె. ఆయన్ను నేను విమర్శించడం లేదు, కానీ తెలుగుదేశం పార్టీ చేయలేదని మీరే కాదు, ఎవరూ చెప్పలేరు, ఇది యథార్థం, దట్ ఈజ్ ది చరిత్ర.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.)

SRI AKBARUDDIN OWAISI: Sir, This is the problem with the Leader of the Opposition. I spoke about the backwardness of Rayalaseema region and the Leader of the Opposition speaks about the Hyderabad. I would like to say that, whatever he has said has been replied in the form of Ballot. Your development has been answered with a ballot.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ లేచి ప్రజాస్వామ్యంలో గెలుపోటములుంటాయి సార్ అని అభ్యంతరం వ్యక్తం చేశారు.)

It has been Nine years that you are away from power. Now, also because of not A having a clear cut stand, I don't know what will be the fate of Mr Babu Saab and his Party? I also remember the Hon'ble Leader of the Opposition speaking in this House apologizing to the Muslim Community saying that " I apologize that it was a mistake that I supported the NDA. I assure you and give you my word that I will not go again to BJP" . What we see here is that, he is holding the hands of Mr.Modi. It is their policy. This is why, the people of the State do not trust the Leader of the Opposition? If he was such a strong Leader, he should have developed his region first. My Hyderabad was a developed Hyderabad. It was the prosperous, and most beautiful city. That is why, the people from Andhra and Rayalaseema came to Hyderabad, I will give the list of developmental works which have been carried out. Four Hundred years of development has been forgotten and he is saying that he has developed. This Country needs the Secular Leaders. The Leaders can come on record and say that they would not go with the Communal forces and would not go with the forces, who are dividing the Nation. They would not go with the forces, who have burnt the lives of Minorities, they would not go with the forces, who wants to divide this Country.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు పోడియం వద్దకు చేరి గల్లీ పార్టీ అని నినదించారు.)

MR.DEPUTY SPEAKER: Please go back to your seats.

SRI AKBARUDDIN OWAISI: I am not blaming anybody. I would like to say that 27 years and 5 months had been ruled by the Rayalaseema Leaders. At the same time, I would like to say that we have seen the Chief Ministers from Andhra region namely Kasu Brahmananda Reddy, B Venkat Rama Reddy, N.T Rama Rao, N.Bhasker Rao, N.Janardhan Reddy, and Mr. K.Rosaiah.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు పోడియం వద్దకు చేరి we want justice అని నినాదాలు చేయసాగారు.

MR.DEPUTY SPEAKER : Please go back to your seats.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి : అధ్యక్ష్యా, సభ సజావుగా జరగాలన్నా.. సభలో సభ్యులకు వారి యొక్క అభిప్రాయాలను వ్యక్తం చేసుకునే హక్కు ఉంటుంది. గౌరవ సభ్యుల ఓవైసీ గారు ఒక అంశం మీద మాట్లాడుతుంటే గౌరవ ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆ అంశంపై కాకుండా వేరే అంశం మీద మాట్లాడుతూ మేము అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేశామని మాట్లాడడం.... దయచేసి గౌరవనీయులైన చంద్రబాబునాయుడు గారిని, వారు సభ్యులను గాని సభ్యులు తమ యొక్క అభిప్రాయాలను వెలిబుచ్చే విధంగా, సభ సజావుగా జరిగేవింధంగా అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. దయచేసి సహకరించండి.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు మరలా పోడియం వద్దకు చేరి గల్లీ పార్టీ అని, మత కల్లోల పార్టీ అని నినదించారు.)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : దయచేసి రెచ్చగొట్టే విధంగా మాట్లాడొద్దు. Please make an appeal.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్): స్పీకర్ సార్, రాష్ట్రపతి గారు రాష్ట్ర విభజనకు సంబంధించిన బిల్లును పంపించినప్పుడు, బిల్లు మీద తమ పార్టీ అభిప్రాయం చెప్పుకోడానికి అభ్యంతరం లేదు.

MR.DEPUTY SPEAKER : Please make an appeal.

SRI A. REVANTH REDDY : Yes sir. జరిగిన విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత మాకు ఉంది. ఆ తరువాత మాట్లాడిన దానిమీద చెప్పాల్సిన బాధ్యత కూడా మా మీద ఉంది సార్. అయితే ఈ రాష్ట్ర చరిత్రను తీసుకుంటే, వారు చెపుతున్నారు.... గుజరాత్‌లో జరిగిన గోద్రా సంఘటనను ఖండించి ఆ విషయంలో ఆ నాడు నరేంద్ర మోడీ గారు రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడుగారు అధ్యక్షా . అయితే ఈ రోజు అక్బరుద్దీన్ ఓవైసీ గారు దేశంలో అదొక్కటే సంఘటన జరిగింది, ఇంకేమి సంఘటనలు జరగలేదు అన్నటు మాట్లాడుతున్నారు. మత కల్లోలాల్లో చంపిన వారితో వారు జత కట్టనట్లు మాట్లాడుతున్నారు, ఆ రికార్డును కూడా సరి చేయాల్సిన అవసరం ఉంది. చెన్నారెడ్డిగారు